విశాలాంధ్ర

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-70	5-00
3 నెలలకు	14-10	15-00
6 నెలలకు	28-20	30-00
సంవత్సరమునకు	56-40	60-00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 20 పైసలు
చందా వివరాలు

VISALAANDHRA Phone No. 5301
ఉదయం
★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

703769

సంపుటి 21 సంచిక 261 | విజయవాడ 18-12-71 శనివారం | 6 పేజీలు 15 పై.

కుజ్నెట్సోవ్ మాస్కో పయనం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

సోవియట్ విదేశాంగ శాఖ ప్రథమ డిప్యూటీ మంత్రి కుజ్నెట్సోవ్ నేడు మాస్కో బయలుదేరారు. బయలుదేరేముందు ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

భారత్ కాల్పుల విరమణ ప్రతిపాదనకు పాక్ అంగీకారం

యాహ్యాఖాన్ ప్రకటన : రాత్రి 8 గంటల నుండి పోరాట విరమణ

న్యూఢిల్లీ, డిసెంబరు 17

గత రాత్రి భారత ప్రభుత్వం చేసిన యుద్ధ విరమణ ప్రతిపాదనను ఈరోజు పాక్ ప్రభుత్వం అంగీకరించడంతో, పశ్చిమ రంగంలో గత రెండు వారాలుగా కొనసాగుతున్న యుద్ధం భారత కాలమాన ప్రకారం నేటి రాత్రి 8 గంటలకు ముగుస్తుంది.

పాక్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ నేటి సాయంత్రం చీఫ్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ హోదాలో ప్రకటన చేస్తూ, భారత్ యుద్ధవిరమణ ప్రతిపాదనను అంగీకరించారు.

ఏ సమస్యను యుద్ధంద్వారా పరిష్కరించలేమని, 'భారత్-పాక్' వివాదాలను పరిష్కరించడానికి సంప్రతింపులు జరపాలని తామెప్పుడూ చెప్తూనే వచ్చామని యాహ్యాఖాన్ ప్రకటించినట్లు పాక్ రేడియో తెలిపింది.

భారత యుద్ధ విరమణ ప్రతిపాదనను స్విస్ రాయబార కార్యాలయం పాక్ ప్రభుత్వానికి తెలిపింది.

యుద్ధవిరమణ చేయవలసిందిగా భద్రతా సంఘం చేసిన మూడు తీర్మానాలను భారత్ అంగీకరించలేకపోయిందని యాహ్యాఖాన్ అన్నారు.

"తూర్పు పాకిస్తాన్ సమస్యకు శాంతియుత రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలన్న" భద్రతాసంఘం ప్రతిపాదనను యాహ్యాఖాన్ ప్రస్తావించారని పాక్ రేడియో తెలిపింది.

యాహ్యా ప్రకటనలో "తూర్పుపాకిస్తాన్" ప్రస్తావన పూర్తి కాలేదు, స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్ సమస్యను యాహ్యా మళ్ళీ తిరగతోడడానికి ప్రయత్నించవచ్చునని తెలుస్తున్నది

"ఉపఖండంలో శాంతి, భద్రతల ప్రయోజనం దృష్ట్యా, భారత్ యుద్ధ విరమణ ప్రతిపాదనను నేను అంగీకరిస్తున్నాను" అని యాహ్యా తమ ప్రకటనలో పేర్కొన్నారు.

యాహ్యాఖాన్ ప్రకటనను నేటి సాయంత్రం 3.30 గంటలకు పాక్ రేడియో ఉర్దూలో ప్రసారం చేసింది.

అంతర్జాతీయ పరిస్థితిపై చర్చకు లోక్‌సభలో డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 17

బంగ్లాదేశ్ విముక్తి కావటంతో, అంతర్జాతీయ పరిస్థితిపై చర్చ జరగాలని నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు తిరిగి డిమాండ్ చేశారు.

పార్లమెంట్ వ్యవహారాల మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ మాట్లాడుతూ ఐరాస నుండి విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తిరిగి వచ్చేదాకా వేచి వుండవలసిందిగా సభ్యులను విజ్ఞప్తి చేశారు. శ్రీ సింగ్ రెండుమూడు రోజులలో తిరిగి రావచ్చునని భావిస్తున్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై చర్చకు సమయాన్ని కేటాయించేదీ, లేనిదీ తరువాత సభకు తెలియజేయవలసిందిగా స్పీకర్ థిల్లాన్ మంత్రిని కోరారు.

వివిధ సమస్యలకు, ముఖ్యంగా అమెరికా వైఖరిని గురించి చర్చించే నిమిత్తం కనీసం నాలుగు గంటలైనా కేటాయించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. యమ్. బెనర్జీ డిమాండ్ చేశారు.

జనసంఘ్ రెండు నాల్కల ధోరణి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

పశ్చిమరంగంలో ఏకపక్షంగా కాల్పులు విరమిస్తూ ప్రభుత్వం నిన్న చేసిన ప్రకటనతో తమ పార్టీకి కొన్ని మినహాయింపులున్నాయని జనసంఘ్ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ నేడు లోక్‌సభలో అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి సభలో ప్రకటన చేసిన తరువాత శ్రీ వాజ్‌పాయ్ యీ విషయాన్ని ప్రస్తావించగా మిగతా ప్రతిపక్షాల నాయకులు మాట్లాడుతూ నిన్నటి ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రభుత్వ నిర్ణయానికి జనసంఘ్ అభ్యంతరం చెప్పలేదని అన్నారు

నిన్నటి ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రభుత్వ నిర్ణయానికి ఎవరు అభ్యంతరం చెప్పలేదని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా, మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్‌లు అన్నారు.

"కాల్పుల విరమణ జరగాలని మేము కోరలేదు. యుద్ధంపూర్తికావాలనిమాత్రమే మేము కోరాం." అని వాజ్‌పాయ్ అన్నారు. వెంటనే ఇతరపార్టీల నాయకులు లేచి ప్రతిపక్షనాయకుల సమావేశంలో ప్రధాన మంత్రి చేసిన ప్రకటనలోని ప్రతి వాక్యాన్ని అందరు అంగీకరించారని అనడంతో శ్రీ వాజ్‌పాయ్ నోరు మూతపడిపోయింది.

ఇతర ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన తరువాత శ్రీ వాజ్‌పాయ్ మరింక మాట్లాడలేదు.

అప్పుడు స్పీకర్ శ్రీ థిల్లాన్ నవ్వుతూ "మరి అంతా మూతిముడుచుకుని కూర్చోవద్దు కాస్త నవ్వండి" అని అన్నారు.

శాసనసభల ఎన్నికల వాయిదాపై పునరాలోచన

న్యూఢిల్లీ, డిసెంబరు 17

బంగ్లాదేశ్ విముక్తికి జరిగిన పోరాటం విజయవంతంగా ముగిసిన దృష్ట్యా రాష్ట్ర శాసనసభల ఎన్నికలను 1971 వరకు వాయిదావేసే విషయాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం పునరాలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

భారత - పాకిస్తాన్‌ల మధ్య పూర్తిగా కాల్పుల విరమణకు గల అవకాశాలను పరిశీలించిన అనంతరం ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోవచ్చునని తెలుస్తున్నది.

అసెంబ్లీ ఎన్నికల వాయిదాకు సంబంధించి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన బిల్లును పార్లమెంటులో ఇంకా ప్రవేశపెట్టలేదు. నిన్నగాని, యీరోజుగాని ఈ బిల్లును పార్లమెంటులో ప్రతిపాదించవలసివుంది.

1972 మార్చిలోగా అసెంబ్లీ ఎన్నికలు జరపటానికి ప్రస్తుతం వీలున్నదని కాంగ్రెసు అగ్రనాయకులలో కొందరు అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది.

ఇతర రాష్ట్రాలతోపాటు పశ్చిమబెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరిపేందుకు అవకాశాలు లేకపోలేదని వీరు భావిస్తున్నారు.

శాంతి భద్రతలు, పెద్దఎత్తున శరణార్థుల రాకదృష్ట్యా, ఇతర రాష్ట్రాలతో పాటు పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదన గతంలో లేదు అయితే ఇప్పుడు ఎన్నికలు జరిపినట్లయితే, రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడటానికి వీలు కలగవచ్చునని భావిస్తున్నారు.

మూడు పాక్ విమానాలు కూల్చివేత

జోద్‌పూర్, డిసెంబరు 17

రాజస్థాన్ రంగంలో యీ రోజు మూడు పాకిస్తాన్ యఫ్-104 స్టార్ యుద్ధ విమానాలను భారత్ మిగ్-21 విమానాలు కూల్చివేశాయని అధికార వర్గాలు నేడిక్కడ తెలియజేశాయి.

ఈ రోజు ఉదయం బార్మర్ విమానాశ్రయంపై దాడి చేసేందుకు రెండు పాక్ విమానాలు వచ్చినప్పుడు ఒక విమానాన్ని కూల్చివేశారు. మరో విమానం పారిపోయింది

తరువాత మరో రెండు విమానాలు నయాచోర్ వద్ద మన స్థావరంపై దాడి చేసేందుకు వచ్చాయి. అప్పుడు రెండు విమానాలను కూల్చివేయటం జరిగింది.

ప్రధానమంత్రితో కుజ్నెట్సోవ్ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

సోవియట్ ప్రథమ డిప్యూటీ విదేశాంగ మంత్రి కుజ్నెట్సోవ్ యీరోజు ఉదయం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు.

మాస్కో బయలుదేరివెళ్ళే ముందుగా యీ సమావేశం జరిగింది.

గత ఆదివారం ఇక్కడకు వచ్చిన కుజ్నెట్సోవ్ ఉపఖండంలో త్వరితంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా తన ప్రయాణాన్ని వాయిదా వేసుకుని యీ రోజు వరకు ఢిల్లీలో వుండవలసి వచ్చింది.

చర్చల అనంతరం మాస్కో బయలుదేరిన కుజ్నెట్సోవ్‌కు విమానాశ్రయంలో డి.పి. ధార్, శ్రీ హక్సర్‌లు వీడ్కోలు చెప్పారు.

రాజ్యసభ సమావేశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

రాజ్యసభ ప్రస్తుత సమావేశాలు వచ్చే వారాంతంతో ముగుస్తాయి.

పార్లమెంటరీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా వచ్చే వారం సభా కార్యక్రమాన్ని ప్రకటిస్తూ డిసెంబరు 24 రాజ్యసభ సమావేశాలకు చివరిరోజు కావచ్చునని తెలిపారు.



గస్తీ చర్యలు జరుపుతున్న భారత వైమానిక దళానికి చెందిన మారుత్ విమానం

చైనాతో కుమ్మక్కైన సామ్రాజ్యవాదులపై ప్రజాతంత్ర శక్తుల ఘనవిజయం

బంగ్లాదేశ్ విముక్తిపై భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గంవ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

బంగ్లాదేశ్‌లోని పాక్ ఆక్రమణ సైన్యం లొంగిపోవటం, బంగ్లాదేశ్ పూర్తిగా విముక్తి కావటం మావోయిస్టుల చైనాతో కుమ్మక్కైన, దురాక్రమణ పూరితమైన అమెరికా సామ్రాజ్యవాదం, నయావలసవాదం అన్న దుష్టశక్తులపై మన ఉపఖండంలోని ప్రజాతంత్ర, ప్రగతిశీల శక్తులు సాధించిన ఘనవిజయమని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం అభివర్ణించింది.

బంగ్లాదేశ్ విముక్తిపై సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మధుదండవతే వ్యాఖ్యానిస్తూ, ఇది వాషింగ్టన్, పెకింగ్, పిండి ముఠా పరాజయమని పేర్కొన్నారు.

మానవ హక్కులకు విజయం

మానవ హక్కులకు, ప్రజాస్వామ్యానికి, సెక్యులరిజానికి యిది విజయమని పేర్కొంటూ పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గ్యానీజైల్‌సింగ్ ప్రధానికి టెలిగ్రామ్ పంపారు.

జలంధర్‌లో ఈ వార్త విన్న ప్రజలు, ఆనందోత్సాహాలతో "బాంగ్రా" నృత్యాలు చేశారు

చారిత్రాత్మక విజయం

బంగ్లాదేశ్‌లోని ఆక్రమణ సైన్యాలు లొంగిపోవటం, మనం సాధించిన చారిత్రాత్మక విజయమని రాజస్థాన్ గవర్నర్ పేర్కొన్నారు.

విముక్తి యోధుల మహత్తర విజయం

విముక్తియోధులు సాధించిన మహత్తర విజయమని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాశిం అభివర్ణించారు.

ఈ విజయానికి కారణమైన బంగ్లాదేశ్ ప్రజలను, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని, భారత సైన్యాలను ఆయన అభినందించారు.

జమ్మూ, కాశ్మీర్ ప్రజలు సంతోషాతిరేకంతో నృత్యాలు చేశారు.

పి. యస్. పి. నాయకులు శ్రీ సమర్ గుహ, బి. కె. డి. నాయకులు శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రిలు బంగ్లాదేశ్ విముక్తిపట్ల హర్షాన్ని వెల్లడించారు.

మార్క్సిస్టుపార్టీ హర్షం

బంగ్లాదేశ్‌లోని ఆక్రమణ సైన్యాలు లొంగిపోవటంపట్ల తమపార్టీ హర్షిస్తున్నదని మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ జ్యోతిబాసు తెలియజేశారు పాక్ సైన్యాలు కాల్పులను విరమించగానే, ఇతర దేశాలు బంగ్లాదేశ్‌ను త్వరలో గుర్తించగలవని ఆశిస్తున్నామని తెలియజేశారు.

డాంగే హర్షం

బొంబాయి, డిసెంబరు 17

ప్రజాస్వామ్యానికి, ప్రగతికి మొనగాడుగా నిలచిన భారతదేశం తీరు దృష్ట్యాను బంగ్లాదేశ్ సంపూర్ణ విముక్తి అనూహ్య మేమీ కాదు అని భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు యస్. ఎ. డాంగే నిన్న వ్యాఖ్యానించారు.

ఆయన యింకా యిలా అన్నారు :

బంగ్లాదేశ్, భారత ప్రజలమధ్య నెలకొన్న సంపూర్ణ ఐక్యతను అందరూ అభినందించాలి.

సైనిక నియంతలకు మద్దతుగా రంగంలోకి దిగిన అమెరికా సప్తమ నౌకాదళానికి ప్రతిద్వంద్విగా నిలబడిన భారత ప్రభుత్వ చర్య, ప్రజాతంత్ర శక్తుల ఘన విజయానికి తార్కాణం.

భారత - సోవియట్ మైత్రి యీ విజయానికి దోహదం చేసిందని చెప్పారు.

బొంబాయిలో విజయోత్సవాలు

బంగ్లాదేశ్ విముక్తి వార్తవిన్న బొంబాయి ప్రజలు ఆనందోత్సవాలతో నృత్యాలుచేశారు బాణసంచా కాల్చారు. మిఠాయిలను పంచి పెట్టారు. ఫ్లోరా ఫౌంటెన్ వద్ద ప్రజలు పెద్ద ఎత్తున వినోదాలు చేస్తూ ప్రదర్శన జరిపారు.

బి. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వి. యన్. నామ్‌జోషీ, స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధుమెహతాలు బంగ్లాదేశ్ విముక్తిపట్ల హర్షాన్ని వెల్లడించారు.

విజయోత్సవాలను జరపవలసిందిగా

(మిగతా 2 వ పేజీలో)

సామ్రాజ్యవాదులకు చావుదెబ్బ

ఢిల్లీ సభలో అచ్యుతమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత భారత ఉపఖండంలో అమెరికా సామ్రాజ్యవాదం చావుదెబ్బతిన్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ నేడిక్కడ అన్నారు.

బంగ్లా దేశ్ విజయోత్సవాలను జరిపేందుకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన గొప్ప బహిరంగసభలో మాట్లాడుతూ ఆయుధాలు సహాయం చేయుటం ద్వారా భారత్‌పై పాకిస్తాన్ దురాక్రమణను అమెరికా ప్రోత్సహించిందని అన్నారు.

ప్రస్తుత ఘర్షణలో భారత్ దురాక్రమణ చేసిందని ఆరోపించిన చైనా వైఖరి "విచారకరం, సిగ్గుమాలినది" అని అన్నారు. జాతీయ విముక్తి ఉద్యమాన్ని అణిచివేసే విధానాన్ని చైనా అమలుపరచడాన్ని ఖండించారు.

భారత్‌కు అమెరికా ఆర్థిక సహాయం ఉపసంహరణ మంచిదే. ఎందుకంటే మన కాళ్ళమీద మనం నిలబడగలం.

తరువాత లోక్‌సభలోని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా మాటాడుతూ యితర దేశాల భూభాగాలను కాజేయ్యాలని భారత్‌కు లేదన్నారు. అయితే న్యాయమైన హక్కులను సాధించుకునేందుకు పశ్చిమ పాకిస్తాన్ ప్రజలు కూడా తిరుగుబాటు చేస్తారని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

ఏకపక్ష కాల్పుల విరమణ ప్రకటనను బలపరుస్తూ బంగాళాఖాతంలో సప్తమ నౌకాదళం వచ్చినంత మాత్రానే యీ నిర్ణయం తీసుకోవటం జరగలేదని అన్నారు.

ఉచితమైన విధానాన్ని అవలంబించి, భారత్‌కు నిజమైన మిత్రదేశంగా వున్న సోవియట్ యూనియన్‌కు శ్రీ గుప్తా జోహార్లర్పించారు.

బంగ్లాదేశ్ విముక్తికై ప్రాణాలర్పించిన వారికి జోహార్లర్పిస్తూ ఒక నిమిషం మౌనాన్ని పాటించారు.

నిక్సన్ అర్థరహిత సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 18

"ఆక్రమిత తూర్పు పాకిస్తాన్‌నుండి భారత సైన్యాలను పూర్తిగా ఉపసంహరించాలని" అమెరికా అధ్యక్షులు నిక్సన్ కోరారు

ఫ్లోరిడాలోని వైట్‌హౌస్ చేసిన ప్రకటనను ఎ. పి. వార్తాసంస్థ ఉటంకించింది.

జాతీయ ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు డిమాండ్

బంగ్లాదేశ్ నేషనల్ అవామీపార్టీచే

జెస్సోర్, డిసెంబర్ 17

బంగ్లాదేశ్‌లో విస్తృత ప్రాతిపదికగల జాతీయ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బంగ్లాదేశ్ నేషనల్ అవామీ పార్టీ (ముజఫర్ వర్గం) డిమాండ్ చేసింది. విముక్తి పోరాటంలో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలకు శక్తులకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరింది.

టౌన్ హాల్ మైదానంలో నిన్న జరిగిన బహిరంగ సభలో ఆమోదించిన తీర్మానం పైవిధంగా కోరింది. దేశంలో పౌర పరిపాలన క్రమంగా నిర్వహించబడటానికి, ఈ పార్టీల ప్రాతినిధ్యం వహించే జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం అవసరమని తీర్మానంలో డిమాండు చేసింది.

కాల్పుల విరమణ జరిగినా సరిహద్దుల్లో అప్రమత్తత

—ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17

పశ్చిమరంగంలో కాల్పుల విరమణ ప్రతిపాదనను పాకిస్తాన్ అంగీకరించినప్పటికీ సరిహద్దులలో భారతదేశం అప్రమత్తతతో వుండాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ భారత్‌కు సంబంధించి 'పూర్తిశాంతి వుంటుంది" "అయితే పాకిస్తాన్‌కు సంబంధించి మనం అలా చెప్పలేం" అని అన్నారు

రానున్నరోజులలో మరింత కష్టమయినవి, కొత్తవి, క్లిష్టమైనవిసమస్యలు తలెత్తుతాయి.

భవిష్యత్తు ఎలాటిదో ఎవరూ చెప్పలేరు. అయితే ప్రజలు భవిష్యత్తును ధైర్యంతో ఎదుర్కోగలరనే విశ్వాసాన్ని శ్రీమతి గాంధి ప్రకటించారు.

శ్రీమతి గాంధీ, ఆమె సహచరులను అభినందించేందుకు జనరల్‌బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధాన మంత్రి అందజేసిన ప్రోత్సాహకరమైన నాయకత్వం పట్ల సభ్యులు అభినందనలు తెలియజేశారు.

యుద్ధంలో ప్రాణాలర్పించిన వారికి జోహార్లర్పిస్తూ వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు.

తరువాత రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాటాడుతూ బంగ్లాదేశ్‌లో ఆక్రమిత సేనల లొంగుబాటు పెద్ద విజయమయితే ఏకపక్షంగా కాల్పులు విరమించడం మరింత గొప్ప విజయమన్నారు.

మన సాయుధ దళాల విజయం ప్రపంచంలో మన ప్రతిష్ఠను పెంచితే కాల్పుల విరమణ ప్రకటన ప్రధానమంత్రి ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు.

లోక్‌సభలో ప్రకటన

బంగ్లాదేశ్ ప్రజలకు సహాయం చేస్తానని భారతదేశం చేసిన శపథం నెరవేరిందని హర్షధ్వానాలమధ్య ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

భారత దేశం సాధించిన యీ విజయం

(మిగతా 2 వ పేజీలో)

యుద్ధ విరమణకై సైనికులకు ఆదేశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

నేటిరాత్రి 8 గంటల నుంచి పశ్చిమ రంగంలో యుద్ధచర్యలనువిరమించవలసిందిగా త్రివిధదళ సేనాపతులు తమ తమ దళాలకు ఆదేశాలు పంపారు.

అయితే పాక్ సేనలు దాడిచేస్తే, ప్రతిఘటనకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ఆ ఆదేశాలు కోరాయి.

రాత్రి 8 గంటలనుంచి యుద్ధ చర్యలు విరమించవలసిందిగా పాకిస్తాన్ కూడా తమ సైనికులకు ఆదేశాలిచ్చిందని స్విస్ రాయబార కార్యాలయం, అమెరికా రాయబార కార్యాలయం భారత్‌కు తెలిపాయి.

యుద్ధరంగంలో మరణించిన భారత్ యోధుల సంఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 17

రెండు వారాలుగా జరిగిన యుద్ధంలో, పశ్చిమ, తూర్పు రంగాలలో 2307 మంది భారత్ సైనికులు మరణించారని నేడిక్కడ అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

6,163 మంది భారత సైనికులు గాయపడ్డారు.

2163 మంది భారత్ సైనికులు కనబడటంలేదు.

మరణించిన వారి, గాయపడిన వారి, కనబడనివారి సంఖ్యపశ్చిమ, తూర్పు రంగా

(మిగతా 2 వ పేజీలో)

ముఖ్య ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లోని చలనచిత్ర పరిశ్రమలోని నిర్మాతలకు, పంపిణీదారులకు, ప్రదర్శకులకు విజ్ఞప్తి

ప్రస్తుత అత్యవసర పరిస్థితిదృష్ట్యా జాతీయ రక్షణనిధికి, అన్ని రంగాలతోపాటు మన ఫిలింపరిశ్రమకూడా ఉడుతాభక్తిగా విరాళాలు అందజేసి, వీరజవానులకు తోడ్పడుటకుగాను, 19 వ తేదీ (19-12-71) మొదటిఆట (అనగా సాయంత్రం 6 గం. లకు) వచ్చు కలక్షన్ మొత్తమును రక్షణనిధికి సమర్పించుటకు ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిశ్చయించారు. ఆ ప్రకారంగానే విరాళాలు సమర్పించుటకు సౌత్ ఇండియన్ ఫిలింఛాంబర్‌కూడా నిర్ణయించినారు. కనుక మన ఆంధ్రప్రదేశ్‌లోని చలనచిత్రపరిశ్రమలోని నిర్మాతలు, పంపిణీదారులు, ప్రదర్శకులు యీ విజ్ఞప్తిని పురస్కరించుకొని 19-12-71 వ తేదీ సాయంత్రం 6 గం.లకు వచ్చు కలక్షన్ మొత్తమును జాతీయ రక్షణనిధికి సమర్పించవలసినదిగా, వ్యవధి తక్కువైనందున, ఈ పత్రికా ప్రకటనద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము. పై విధముగా వచ్చిన కలక్షన్ మొత్తమును ఎకౌంట్ పేయీ చెక్‌ద్వారా నేషనల్ డిఫెన్స్‌ఫండ్ పేర తీసుకొని మీ మీ స్థానిక కమర్షియల్ డిపార్టుమెంటువారికి అందజేయగోరుచున్నాము ఆ ప్రకారం అందజేస్తూ వ్రాసిన ఉత్తరం కాపీలను (1) ఆంధ్రాఫిలింఛాంబర్‌వారికి అనగా మాకు, (2)మీరుప్రదర్శించు చిత్రం డిస్ట్రిబ్యూటర్‌కు (3) ఆ చిత్రనిర్మాతలకు పంపవలసినదిగా కోరుచున్నాము అంతేగాక యీ విజ్ఞప్తిచూచినవెంటనే కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటువారిని కలుసుకొని టాక్స్ ఎగ్జంప్షన్‌కూడా పొందగలరు. ఈ విషయమై మేముకూడా ఎంటర్‌టైన్‌మెంటు టాక్స్ డిపార్టుమెంటువారికి వ్రాయుచున్నాము.

విజయవాడ,
17-12-71

ఇట్లు,
ఆంధ్రా ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి
ప్రచురణలు

బంగ్లాదేశ్ —రు. 1-50
వియత్‌నాం వర్కర్సుపార్టీ
సంక్షిప్త చరిత్ర —రు. 1-50

* * వెలువడ్డాయి * *

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, ఏలూరురోడ్, విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాదు.

వ్యవసాయ మంత్రిత్వ శాఖ

ప్రకటన నెం. 15/2/70 సిపియస్: వందదార, డబ్బాలలో నిల్వచేసిన మాంసము డబ్బాలలో నిల్వ ఉంచిన పందిమాంసము డబ్బాలలో ఉంచిన సాసేజ్‌లాంటి మాంస ఉత్పత్తులు మరియు డబ్బాలలో ఉంచిన కోడి మాంసము, డైరీ ప్రొడక్ట్సు (టిన్నులలో ఉంచిన వెన్న, వెన్న తీసిన పాలు, మిల్క్ పౌడరు, యస్. యం. పౌడరు, టిన్నులలో ఉంచిన జున్ను) మిల్క్-టాఫీ బాయిల్డ్ స్వీట్స్, చాక్లెట్, కాఫీ-గింజ, కాఫీ పొడి, జల్, కోకా పౌడర్ మరియు త్రాగే చాక్లెట్ సరఫరా చేయుటకు రిజిస్ట్రేషన్ కొరకు అభిలాషగల పార్టీల నుండి దరఖాస్తులు చీఫ్ డైరెక్టర్ ఆఫ్ పర్చేజ్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్, డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ (ఆర్మీ పర్చేజ్ ఆర్గనైజేషన్) న్యూఢిల్లీ వారిచే కోరబడుచున్నవి.

ఈ అంశములు ఉత్పత్తిదారుల నుండే కొనాలి. మధ్య దళారీలు/ఏజెంట్ల వద్ద కొనరాదు.

అభిలాషగల పార్టీలు వారు సరఫరా చేయుటకు అభిలాష కల్గిన అంశము (లు) తెలుపుతూ రిజిస్ట్రేషన్‌కొరకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్, డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ (ఆర్మీ పర్చేజ్ ఆర్గనైజేషన్) కృషిభవన్, రాజేంద్రప్రసాద్ రోడ్, న్యూఢిల్లీవారికి దరఖాస్తు చేయాలి.

Davp—537 (109) 71

ఆంధ్రప్రదేశ్ పశు సంవర్థక శాఖ

వేలం నోటీసు

తూర్పుగోదావరిజిల్లా మండపేట గ్రామంలోని స్కూల్ ఆఫ్ యానిమల్ రీ ప్రొడక్షన్‌లోగల కొబ్బరి, ఇతర ఫల వృక్షముల ఫలసాయము 1972-73వ సంవత్సరములో అనుభవించుటకు 24-1-1972వ తేదీ మధ్యాహ్నము 3.00 గంటలకు స్కూలు ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును.

పూర్తి వివరములు ప్రిన్సిపాల్‌గారి కార్యాలయమునుండి అన్ని పని దినములలోను, పని గంటల మధ్య తెలుసుకొనవచ్చును.

(సం.) కె. కోటయ్య,
ప్రిన్సిపాల్
స్కూల్ ఆఫ్ యానిమల్ రీ ప్రొడక్షన్
మండపేట

మున్సిపల్ ఆఫీసు రాజమండ్రి
ROC. NO. F 1-15225/71
తేది 11.12 71

టెండరు నోటీసు

100 నైట్ వాయిల్ డ్రమ్ములు సప్లయి చేయుటకు క్రింది సంతకందారునిచే సీలు వేసిన టెండర్లు 3.1.1972 సాయంత్రము 4 గంటలవరకు స్వీకరించబడును. టెండరు తిరిగి అదేరోజు సాయంత్రము 4 30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, షెడ్యూళ్ళకొరకు ఫారము ఒకటికి రు. 5/లు చెల్లించి మున్సిపల్ హెల్త్ ఆఫీసువారి నుండి 31 12.71 న గాని అలోపుగాని పొందవచ్చును.

(సం) డి హెచ్. పురుషోత్తమరావు,
కమిషనరు.

పురపాలక సంఘం, మండపేట
Rc. No. 2144/71-A1

ప్రకటన

ది 10-11-71 తేదిన జరిగిన వేలం పాటలో పాట జరుగక మిగిలిపోయిన శ్రీ వేగుళ్ళ వీర్రాజు మార్కెట్టు షాపులు నెం. 8 నుండి 14 వరకు, శ్రీ వేగుళ్ళ వీర్రాజు షాపు - గోదాములు నెం. 15 మరియు 17లు మరల ది. 27-12-71వ తేదీ మధ్యాహ్నం గం. 2.30 లకు కమీషనరు గారిచే గాని, వారి అధికారం పొందిన అధికారిచే గాని మునిసిపల్ ఆఫీసువద్ద బహిరంగంగా వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనదలచినవారు ది 13-9-71వ తేదీగల కౌన్సిలువారి తీర్మానం నెం. 117 లో ఆమోదించిన అన్ని షరతులకు లోబడి పాట పాడుకొనవలెను.

పూర్తి వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు వేళలయందు స్వయంగా గాని, వ్రాతపూర్వకంగా గాని తెలుసుకొనవచ్చును.

(సం.) బి. గురుస్వామినాయుడు,
కమీషనరు,
14-12-71.

పశ్చిమరంగంలో పోరాటం కొనసాగింపు

అమృతసర్ విమానస్థావరంపై పాక్ దాడి :

న్యూఢిల్లీ, డిసెంబరు 17

పశ్చిమ సరిహద్దుల్లో వివిధ రంగాలలో గతరాత్రి, యీ రోజు ఉదయం భారత-పాక్ దళాలమధ్య యుద్ధం కొనసాగుతున్నదని తాజావార్తలు తెలుపుతున్నాయి

అఖ్నూర్ ప్రాంతంలో వసంతనది తీరాన బార్మర్ రంగంలో నయాచోర్ కొరకు పెద్ద ఎత్తున పోరాటం జరుగుతున్నది.

పసికందులు మృతి

చండీఘర్, డిసెంబరు 17

భటిండాపై పాక్ విమానాలు గత రాత్రి బాంబుదాడి చేయగా ముగ్గురు పసికందులు మృతిచెందారు. 31 గురు గాయపడ్డారు.

గత రాత్రి పాక్ విమానాలు భటిండాపై నాలుగుసార్లు బాంబుదాడి చేశాయి. బాంబు దాడుల ఫలితంగా రైలుమార్గం కొంతవరకు దెబ్బతిన్నది

ముగ్గురు పసికందుల మృతితో పంజాబ్‌లో బాంబుదాడులవలన మృతిచెందినవారి సంఖ్య 123 కు పెరిగింది. 142 మంది గాయపడ్డారు. 82 గృహాలు దెబ్బతిన్నాయి.

బాంబుదాడి

అమృతసర్, డిసెంబరు 17

అమృతసర్ విమానాశ్రయంపై యీరోజు తెల్లవారుజామున పాక్ విమానాలు బాంబుదాడి చేశాయి.

ఎలాంటి నష్టం జరిగినట్లు వార్త అందలేదు.

విమానదాడి హెచ్చరికలు

అహ్మదాబాద్, డిసెంబరు 17

అహ్మదాబాద్, బరోడాలలో యీ రోజు ఉదయం పది గంటల ఐదు నిమిషాలకు విమానదాడి హెచ్చరిక చేయబడింది.

50 నిమిషాల అనంతరం విమానదాడి ప్రమాదం తొలగిపోయినట్లు సైరను కూశాయి.

జలంధర్‌లో

జలంధర్‌లో యీ రోజు మధ్యాహ్నం 12 గంటల ఐదు నిముషాలకు విమానదాడి హెచ్చరిక చేయబడింది

నిక్సన్‌కు ప్రధాని లేఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 18

గతంలో తూర్పుపాకిస్తాన్‌గా వ్యవహరించబడిన ప్రస్తుత బంగ్లాదేశ్‌లోని భూభాగం గురించి భారత్‌కు ఎటి దురాశలూ లేవని అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌కు ప్రధాని శ్రీమతి గాంధి ఒక లేఖలో స్పష్టీకరించారు.

పశ్చిమ పాక్ భూభాగాలను కూడా తాము కోరడంలేదనీ పైగా పాకిస్తాన్‌తో శాశ్వత శాంతిని కోరుతున్నామనీ ఆమె తెలిపారు.

"అయితే గత 24 సంవత్సరాలు అర్థరహితంగా నిరంతరాయంగా కాశ్మీర్ కోసం పాకిస్తాన్ చేస్తున్న ఆందోళన వదులుకుంటుందా? భారత్‌పట్ల విద్వేష ప్రచారాన్ని విద్రోహ వైఖరినీ వదులుకొనేదాని పాలకులు సిద్ధంగా ఉన్నారా" అని శ్రీమతి గాంధి ప్రశ్నించారు.

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధికై గత 24 సంవత్సరాలుగా తాను, తనతండ్రీ కృషి చేశామని ఆమె చెప్పారు. "ఆ విజ్ఞప్తి చేసిన ప్రతిసారీ పాకిస్తాన్ నిర్లక్ష్యంగా తిరస్కరించిందని [illegible]"

బంగ్లా ఘటనల మూలకారణాలను ఆమె వివరించారు.

పశ్చిమ దేశాల పర్యటన సందర్భంగా తాను ప్రతిచోటా రాజకీయ పరిష్కారం ఆవశ్యకత గురించి నొక్కి చెప్పానన్నారు.

దాని కోసం భారత దేశం 9 నెలలు వేచి చూసింది. 1971 ఆగస్టులో హెన్రీకిసింగర్ ఢిల్లీ వచ్చినపుడు కూడా తక్షణ రాజకీయ పరిష్కారావశ్యకత గురించి చెప్పాము.

"మనం ఊహించే విధంగా కాకుండా వాస్తవాలను వాస్తవాలుగానే ఎరిగణించే పరిష్కారం ధ్యేయం ఆనాటికి కూడా మాకు అందలేదు" అని ఆమె వ్రాశారు.

అమెరికా తలబిరుసు

"మీ ప్రతినిధులు మాతో అంతకుముందైన భాషలో మాట్లాడడానికి మేము చేసిన ఆరాటమేమిటో కనీసం ఇప్పుడైనా చెప్తారా? మహత్తర అమెరికా ప్రజానీకం ఆదర్శాలూ, భావాలను ప్రతిబింబిస్తూ" అధ్యక్షులు నిక్సన్ ఈ విషయం చెప్తారా అని శ్రీమతి గాంధి ప్రశ్నించారు.

రెండు దేశాల సంబంధాలు ఇంత విచారకరంగా మారిన పరిస్థితులలో ఎంతో ఆందోళనతో ఈ లేఖ వ్రాస్తున్నాననివదాని చెప్పారు.

భారత్‌పై పాకిస్తాన్ దాడికి ముందు 9 నెలల కాలంలోనూ, బంగ్లాదేశ్‌లోవిప్లవం ఎందుకొచ్చిందో, పరిస్థితిలో వాస్తవమేమిటో పరిశీలించి తద్బుద్ధితో కూడిన రాజీకి అగ్రనాయకులు ప్రయత్నించి ఉంటే ఈ విషాదకరమయిన యుద్ధం నివారించబడేదని అన్నారు.

షేక్ ముజిబుర్ రహ్మాన్ విడుదలకుఅన్ని దేశాలూ ముఖ్యంగా అమెరికాతనపలుకుబడిని అధికారాన్ని వినియోగించిఉంటే యుద్ధం నివారించబడేది.

రాజకీయ పరిష్కారం గురించిఅందరూ పైకి మాత్రం చెప్పారుగానీ దానిని సాధించేందుకు ఒక్కచర్యగూడా తీసుకోలేదు.

దీనికి బదులు ఖాళీ అయినట్లు ప్రకటించిన స్థానాలు నింపడానికి పశ్చిమపాక్ పాలకులు ఎన్నికలు జరుపుతున్నారని ఆమె వ్రాశారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ఢాకాలోని బ్రి. రా. స. సిబ్బంది మొత్తం సురక్షితంగా వున్నట్లు బ్రి. రా. స. నుండి నేడిక్కడ అందిన సమాచారం తెలుపుతూంది.

దేశరక్షణ నిధికి విరాళం

హైదరాబాదు, డిసెంబరు 17

పమీర్‌నగర్ జిల్లా పరిషత్ హైస్కూలు జవాను శ్రీ మొహమ్మదు కాశిం, దేశరక్షణ నిధికి తన రెండు రోజుల వేతనాన్ని విరాళంగా నేడు ప్రకటించారు

ఎగ్జిబిషన్ సొసైటీచే లక్ష రూపాయల విరాళం

దేశరక్షణ నిధికి లక్ష రూపాయలు విరాళాన్ని యివ్వాలని ఎగ్జిబిషన్ సొసైటీ నిర్ణయించింది. రాష్ట్ర పరిశ్రమల మంత్రి, సొసైటీ అధ్యక్షులు శ్రీ జె చొక్కారావు అధ్యక్షతన సొసైటీ నిన్న సమావేశమై పై మేరకు నిర్ణయాన్ని తీసుకుంది.

బంగ్లాదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దేనిమిత్తం బంగ్లా బంధు ముజిబుర్ రహ్మాన్‌ను విడుదల చేయాలని సొసైటీ ప్రకటించింది.

ఆర్. టి. సి. ఉద్యోగుల సహకార సంఘం విరాళం

ఏ. పి. యస్. ఆర్. టి. సి. ఉద్యోగుల సహకార పరపతిసంఘ యాజమాన్యకమిటీ మొన్న అత్యవసరంగా సమావేశమై దేశ రక్షణ నిధికి రు. 501 ల విరాళం ఇవ్వాలని నిర్ణయించింది

ఉపాధ్యక్షుడు, యువవు నామినేటెడ్ సభ్యులు కలిసి రు. 35 ల విరాళాన్ని ప్రకటించారు.

సొసైటీ సిబ్బంది యూనియన్ ఉద్యోగులు, ఒక రోజు మూల వేతనాన్ని దేశ రక్షణ నిధికి యిచ్చారు.

ఈ మొత్తం రు. 802 లు అయింది. సొసైటీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. యస్. కామేశ్వరరావు, కార్యదర్శి పి. వి. సుబ్బారావులు ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి అందజేశారు

అమలాపురం మునిసిపల్ సిబ్బంది విరాళం

అమలాపురం మునిసిపాలిటీ సిబ్బంది ఒకరోజు వేతనాన్ని దేశ రక్షణ నిధికి విరాళంగా యివ్వాలని నిర్ణయించారు, సెలవు రోజులలో కూడా పని చేయాలని నిర్ణయించారు.

రోటరీ క్లబ్ విరాళం

అమలాపురం రోటరీ క్లబ్ రు. 282 లను చెక్కు మూలంగా దేశరక్షణ నిధికి విరాళంగా ముఖ్యమంత్రికిపంపింది.

మేడునూరు ఉపాధ్యాయుల విరాళం

అమలాపురం తాలూకా మేడునూరులోని పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, ఒకరోజు వేతనాన్ని దేశరక్షణ నిధికి యివ్వాలని నిర్ణయించారు.

ముమ్మిడివరం పంచాయతీ సమితి విరాళం

ముమ్మిడివరం పంచాయతీ సమితి దేశ రక్షణ నిధికి రు. 2050 లను విరాళంగా యిచ్చింది.

లయోలావిద్యార్థులచే నిక్సన్ దిష్టిబొమ్మ దగ్ధం

విజయవాడ, డిసెంబరు 17

బంగ్లా విముక్తిపట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ స్థానిక లయోలాకళాశాల విద్యార్థులు నేడు పట్టణంలో పెద్ద ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన అనంతరం బెసెంట్‌రోడ్డు సెంటరులో నిక్సన్, యాహ్యాఖాన్‌దిష్టి బొమ్మలను దగ్ధంచేశారు. "నిక్సన్ డౌన్ డౌన్", మావో డౌన్ డౌన్ అన్న నినాదాలతో సాగిన విద్యార్థుల ప్రదర్శన ప్రజలను ఆకర్షించింది.

స్వతంత్రుడై లొంగిన నియాజీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని అధ్యక్షుడు యాహ్యాఖాన్ పరోక్షంగా అంగీకరించినట్లైనదని న్యూఢిల్లీలో అధికార ప్రతినిధి చెప్పారు.

లొంగిపోవాలా? వద్దా? అనే సమస్యపై నిర్ణయాన్ని నియాజీకి వదిలివేయడంలో యాహ్యా వైఖరి స్పష్టమయింది.

మూడవ పక్షంద్వారా యుద్ధ విరమణ ప్రతిపాదన చేయబడిందా? అని విలేకరులు ప్రశ్నించగా మంచి సైనికుడు అవటంవల్ల నియాజీ మూడవ దేశాన్ని యిందులో యిరికించలేదని అధికార ప్రతినిధి అన్నారు.

లొంగిపోవాలని నిర్ణయం తీసుకోవడం కూడా యాహ్యాఖాన్‌ను ఇరికించకుండా నియాజీ తెలివిగా ప్రవర్తించారు.

"మొదట తాను స్వతంత్రుడై, అనంతరం లొంగిపోయాడు" అని ఆయన అన్నారు

మేజర్ జనరల్ రావ్‌ఫర్మాన్‌అలీ పక్షంలో నియాజీ పంపిన సందేశం ఆఖరి వాక్యం ఇలా ఉంది

"తూర్పుపాకిస్తాన్‌లో జోన్-బి మార్షల్‌లా నిర్వాహకునిగా, ఆ ప్రాంతంలోని పాకిస్తాన్ సైనిక, అర్ధసైనిక బలగాలన్నిటిపై తుది అధికారంగల తూర్పురంగం అధిపతి నాకున్న పూర్తిఅధికారాలతో ఈ ప్రతిపాదన చేస్తున్నాను."

యాహ్యా చెప్పిన తొలి సత్యం

ముజిబ్‌నగర్, డిసెంబరు 16

"ప్రస్తుత యుద్ధం భారత్‌తో చివరి యుద్ధం అని యాహ్యాఖాన్ అన్న మాటలు ఆయన తన జీవితంలో మొదటిసారిగా చెప్పిన సత్యవచనాలని బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి తాజుద్దీన్ అహ్మద్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

ఇది యాహ్యాఖాన్ జరుపుతున్న చివరి యుద్ధమేకాదు, భారత్‌ను వ్యతిరేకంగా పాక్ సైనిక ముఠాను సమర్థిస్తున్న వారందరి చివరి యుద్ధమని ఆయనన్నారు.

ఐ. రా. స. లో భుట్టో ప్రవర్తనను గురించి ప్రస్తావించగా, ఇది ఆశ్చర్యకరమైన దేమీకాదనీ, భుట్టో తన సాంప్రదాయాన్ని నిలబెట్టుకున్నారనీ అన్నారు.

బంగ్లాదేశ్‌లో లొంగుబాటు సైనికుల సంఖ్య

కలకత్తా, డిసెంబరు 17

భారత్ సైన్యాలకు లొంగిపోయిన పశ్చిమ పాక్ లెఫ్టినెంట్ జనరల్ నియాజీ అధికారం క్రింద, రజాకార్లు మినహాయించి మొత్తం 93 వేల మంది సైనికులున్నారని లెఫ్టినెంట్ జనరల్ జగ్‌జిత్ సింగ్ అరోరా నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

బంగ్లాదేశ్‌లోని పాక్ సేనలు బేషరతుగా లొంగిపోయిన తర్వాత ఆయన పత్రికాసమావేశంలో మాట్లాడడం ఇదే మొదలు.

యుద్ధ ఖైదీలను జెనీవా ఒప్పందం సూత్రాలమేరకు గౌరవంగా చూడడం జరుగుతున్నదన్న హామీని శ్రీ అరోరా పునరుద్ఘాటించారు.

బంగ్లాదేశ్‌లో వారికి రక్షణ కల్పించడం కష్టంకాబట్టి వారిని భారత్‌కు రప్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఖుల్నా, సిల్హెట్, మైమన్‌సింగ్ తదితర ప్రాంతాల్లో ఉన్న ఆక్రమిత సైనికులందరు కూడా మన సైనికులకు లొంగిపోయినట్లు నేటి ఉదయం తనకు వార్తలు చేరాయని శ్రీ అరోరా తెలిపారు.

లొంగిపోయిన సైనికులను సాధ్యమైనంత త్వరలో భారత్‌కు రప్పించడం జరుగుతుందని తెలుపుతూ, ప్రస్తుతానికి వారిని నిరాయుధులుగా చేయదల్చుకోలేదు, వారిరక్షణదృష్ట్యా లొంగిపోయిన సైనికులు ఆయుధాలు కలిగి వుండటాన్ని అనుమతించడం కొత్త సంఘటనేమీకాదని, ఉదాహరణకు రెండవ ప్రపంచ యుద్ధ సందర్భంలో మలేషియాలో ఓడిపోయిన జపాన్ సైనికులకు ఆయుధాలు అనుమతించారని శ్రీ అరోరా తెలిపారు

"పాక్ సైనికుల రక్షణ బాధ్యత నాది. వారిప్పుడు నా అధీనంలో ఉన్నారు. నాకమాండర్ల వద్ద నుంచి వారిపుడు ఉత్తరువులు పుచ్చుకుంటారు" అని శ్రీ అరోరా అన్నారు.

పాక్ సైనికులపట్ల, కమాండర్లపట్ల బంగ్లాదేశ్ ప్రజలు మండిపడుతున్నారు. లొంగుబాటు అయిన తర్వాత జనరల్ నియాజీకి ప్రత్యేక రక్షణదళం ఏర్పాటు చేయవలసి వచ్చిందని ఆయన తెలిపారు.

కొంతమంది పాక్ సైనికులు ముక్తివాహినికి కూడా లొంగిపోయారని, వారిని ముక్తివాహిని, భారత సైన్యాలకు అప్పగించిందని శ్రీ అరోరా అన్నారు.

తరలింపు సమస్య

పశ్చిమ పాక్ సైనికులను, (రెగ్యులర్, ఇర్రెగ్యులర్) పశ్చిమ పాక్ పౌరులను, వారిష్టపడితే వారి దేశానికి తిప్పిపంపడం జరుగుతుందని తెలిపారు.

పోతే, దేశద్రోహుల సమస్య బంగ్లాదేశ్ ప్రభుత్వానికి సంబంధించినదని, ఆ విషయమై ఆ ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని శ్రీ అరోరా వివరించారు.

లొంగిపోయిన సైనికులవద్దవున్న ఆయుధాలను, మందుగుండు సామగ్రిని భారత ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటుంది.

సైన్యాల ఉపసంహరణ

బంగ్లాదేశ్‌లోని భారత సైనికుల ఉపసంహరణ బంగ్లాదేశ్ ప్రభుత్వ అవసరాలపై ఆధారపడి వుంటుంది. ప్రస్తుతం అక్కడ అంతరంగిక భద్రత, రోడ్లు రవాణా, ఇతర కమ్యూనికేషన్ల పునరుద్ధరణ, లక్షలాది శరణార్థుల తరలింపు వగైరా సవాలక్ష సమస్యలున్నాయని, ఆ సమస్యలను ఎదుర్కొనేందుకు పౌర సిబ్బందితో పాటు భారత సైనికులు కూడా కృషి చేస్తారని శ్రీ అరోరా తెలిపారు.

కమ్యూనికేషన్ల పునరుద్ధరణకు అధిక ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుంది.

గెరిల్లా దళాలకు ప్రశంసలు

బంగ్లాదేశ్‌లోని పాక్ సేనలను ప్రతిఘటించడంలో గెరిల్లా దళాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలను ప్రశంసిస్తూ, పాక్ సైనికులు ఉపసంహరించుకుంటూ పౌరులను హత్య చేసిన దుష్కృత్యాలు కూడా ఉన్నట్లు తమకు తెలియవచ్చిందని అన్నిటికంటె ఘోరమైనది పాక్ సైనికులు తమ బంకర్లలో స్త్రీలను కట్టి పడేశారని ఆయన చెప్పారు. పాక్ జవాన్లు అలా చేయడం అనూహ్యంగా వున్నదని ఆయన అన్నాడు

(ప్రస్తుతం ఢాకాలోవున్న జనరల్ నియాజీ మేజర్ జనరల్ ఫర్మాన్ అలీని త్వరలో భారత్‌కు రప్పించడం జరుగుతుంది.

ఘన విజయం

(1వ పేజీ తరువాయి)

మహారాష్ట్ర జనసంఘం తన యూనిట్లన్నింటికి ఆదేశాలు యిచ్చింది.

రజత తులాభారం

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని వెండితో తూకం వేసి, ఆ మొత్తం వెండిని, లక్ష 60 వేల రూపాయలను దేశరక్షణ నిధికి విరాళంగా యివ్వాలని మధ్యప్రదేశ్ ప్రజలు నిర్ణయించారు.

రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ కిషన్‌పాల్ సింగ్ నేడిక్కడ జరిగిన బహిరంగసభలో పై విషయాన్ని ప్రకటించారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ హర్షం

బంగ్లాదేశ్ విముక్తి పట్ల మధ్యప్రదేశ్ గవర్నర్, శ్రీ యస్. యస్. సిన్హా, ముఖ్యమంత్రి శ్రీ యస్. సి శుక్లాలు హర్షాన్ని ప్రకటించారు.

వారిరువురు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని అభినందించారు.

కలకత్తా ప్రజల ఆనందోత్సవాలు

బంగ్లాదేశ్‌లోని ఆక్రమణ సైన్యాలు బేషరతుగా లొంగిపోయాయన్న వార్త రేడియోద్వారా విన్న కలకత్తా ప్రజలు ఆనందోత్సవాలతో గంతులు వేశారు.

వందలాది మంది ప్రజలు పత్రికా కార్యాలయాల ఎదుట గుమికూడి వివరాలకై ఎదురుచూచారు.

శరణార్థుల శిబిరాలవద్ద యువకులు నృత్యాలు చేశారు, ఇందిరాగాంధీ జిందాబాద్, ముజిబుర్ రహమాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

బ్లాకౌట్ అమలులో వున్నప్పటికీ ప్రజలు బాణసంచాను కాల్చి మిఠాయిలను పంచిపెట్టారు.

భారత వాణిజ్యమండలి అధ్యక్షుని హామీ

పశ్చిమ పాక్ సైనిక ముఠాచే ఛిన్నాభిన్నం చేయబడిన బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడంలో భారతవాణిజ్యవర్గాలుసంపూర్తి సహకారాన్ని అందజేయగలవని భారతవాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ యస్. యస్. కోఠారియా బంగ్లాదేశ్ ప్రభుత్వానికి హామీ యిచ్చారు.

మద్రాసులో

ఆక్రమణ సైన్యాల లొంగుబాటు వార్త విన్న మద్రాసు పట్టణ ప్రజలు సంతోషాతిశయంతో బాణసంచా కాల్చారు. అనేక ప్రాంతాల్లో శ్రీమతి ఇందిరాగాంధీ, ముజిబుర్ రహ్మాన్ చిత్రపటాలనుంచి, వాటికి పూలమాలలు వేశారు. రేడియోవార్తలు వింటున్న వందలాదిమంది ప్రజలు పాక్‌సైన్యాలలొంగుబాటు వార్త వినగానే, ఇందిరాగాంధీ జిందాబాద్, ముజిబుర్ రహ్మాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు

ఇందిరా, ముజిబ్‌ల పేర్లు

బంగ్లాదేశ్ విముక్తి వార్త విన్న ఒక తండ్రి, అప్పుడే జన్మించిన తనకుమారునికి "ముజిబ్" అని పేరు పెట్టారు.

ప్రసూతి కేంద్రాలలోని అనేక మంది మాతృ మూర్తులు తమ కూతుళ్ళకు "ఇందిరా గాంధీ" పేరు పెట్టుకున్నారని ఆస్పత్రుల అధికారులు తెలిపారు.

దేశమంతటా ప్రజల సంతోషాతిశయం

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ఢాకాలోని పశ్చిమ పాకిస్తాన్ ఆక్రమణ సైన్యాలు లొంగిపోవటం, బంగ్లాదేశ్‌ను పూర్తిగా విముక్తి చేయబడ్డట్లు దేశ ప్రజ అంతా హర్షాతిరేకాన్ని ప్రకటించారు.

అత్యంత సంతోషకరమైన ఈవార్తలను అధికారయుతంగా ప్రకటించక ముందే, ఈ విషయాలను తెలుసుకొనేందుకు ప్రజలు వార్తాపత్రికల కార్యాలయాల ముందు చేరారు.

బంగ్లాదేశ్ జాతీయుల నృత్యాలు

తమ మాతృభూమి విముక్తి చేయబడిన వార్త విన్న బంగ్లాదేశ్ జాతీయులు సంతోషాతిశయంతో నృత్యం చేశారు

న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయ అధిపతి హెచ్. ఆర్. చౌదరిని, సమాచారశాఖ కార్యదర్శి అమ్‌జాదుల్‌హక్‌ను కార్యాలయంముందు గుమిగూడిన ప్రజలు భుజాలపై ఎత్తుకొని గంతులువేశారు.

అభినందనలు తెలిపేందుకు బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికొచ్చిన ప్రజలకు, ముజిబుర్ రహమాన్ ప్రసంగాల టేప్ రికార్డులద్వారా వినిపించారు.

ఆనందోత్సాహాలను టెలివిజన్‌ద్వారా ప్రసారం చేసేందుకు అనేకమంది విదేశీ పాత్రికేయులు కూడా బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి వచ్చారు.

విముక్తి ఉద్యమాల చరిత్రలో మైలురాయి

ముజిబ్‌నగర్, డిసెంబరు 16

ఢాకాలోని పాకిస్తాన్ సైన్యాలు లొంగిపోవటం విముక్తి ఉద్యమాల చరిత్రలో మైలురాయి అని బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ అహ్మద్ నేడిక్కడ అన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలను ముజిబ్‌నగర్ నుండి త్వరలో ఢాకాకు మార్చనున్నట్లు ఆయన తెలిపారు.

నేడుజరిగిన సంఘటనముందుగా వూహించిన పరిణామమే. నేటి సంఘటనతో పాకిస్తాన్ దాని మిత్రులు తగిన గుణపాఠం నేర్చుకుంటారని మేము ఆశిస్తున్నామనితాజుద్దీన్ అన్నారు.

న్యాయ యంత్రాంగం

పాకిస్తాన్ సైనిక ముఠాతో చేతులుకలిపిన వారిపై విచారణ జరిపేందుకుగాను, న్యాయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రజలకు హామీ యిచ్చింది.

వ్యక్తిగత ప్రతీకార చర్యలు తీసుకోవటాన్నికూడా నివారిస్తామని బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో ఈ క్రింది విధంగా పేర్కొంది.

చట్టప్రకారం విచారణ జరుపకుండా ఎవరినీ శిక్షించబోమని హామీ యిస్తున్నాం.

దేశభక్తులుకాని అధికారులను ఏరివేసేందుకు త్వరలో కమిటీలు ఏర్పాటు చేయబడతాయి. శత్రువుతో చేతులుకలిపిన వారిని తక్షణమే అరెస్టు చేయవలసిందిగా స్థానిక అధికారులకు ఆదేశాలివ్వబడ్డాయి.

ఉద్యోగుల నియామకం సమయంలో తనిఖీ

బంగ్లాదేశ్‌లో ఉద్యోగుల, పోలీసు అధికారులను నియమించే సందర్భంలో తనిఖీ చేయాలని ప్రభుత్వం తలపెట్టినట్లు బంగ్లాదేశ్ హోంమంత్రి కామరుజ్జమాన్ తెలిపారు.

పశ్చిమరంగంలో కాల్పుల విరమణ

—భారత ప్రభుత్వ ఏకపక్ష ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16

పశ్చిమరంగంలోని అన్నిప్రాంతాలలో రేపు సాయంత్రం ఎనిమిదిగంటలనుండి కాల్పుల విరమణ పాటిస్తామని భారత ప్రభుత్వం నేటి రాత్రి ఏకపక్షంగా ప్రకటించింది.

ఈ మేరకు మన సాయుధదళాలను ఆదేశించాలని మంత్రివర్గ సమావేశం అనంతరం ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వ నిర్ణయాన్ని తెలిపేందుకు ప్రతిపక్ష నాయకుల సమావేశాన్ని ప్రధాని ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రభుత్వ ప్రతినిధి వివరిస్తూ, భారత ప్రభుత్వానికి ఇతర దేశాల ప్రాంతాలను ఆక్రమించాలనే ఉద్దేశంలేదని పదేపదే ప్రకటించామనీ, బంగ్లాదేశ్‌లో పాక్ సేనలు లొంగిపోయాయనీ, బంగ్లాదేశ్ స్వతంత్రమైందనీ, అందువల్ల ప్రస్తుత సంఘర్షణ కొనసాగించడం అర్థరహితమని అన్నారు.

అనవసర ప్రాణనష్టం, రక్తపాతం జరుగకుండా పశ్చిమ రంగంలోని అన్ని ప్రాంతాలలో కాల్పుల విరమణ పాటించాలని ఇది రేపు అనగా శుక్రవారం సాయంత్రం ఎనిమిది గంటల నుండి అమలు పెట్టాలని మన సాయుధదళాలను ఆదేశించామని మన ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

పాక్ ప్రభుత్వం కూడా ఇదే విధమైన ఆదేశాలివ్వగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఐ. రా. సలో ప్రకటించడానికి న్యూయార్క్‌లోగల మన విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌కు వెంటనే తెలియజేయబడింది.

ప్రతిపక్ష నాయకులతో ప్రధాని సంప్రదించిన అనంతరం వారి ఆమోదం పొంది భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 7-45 గంటలకు స్వరణ్‌సింగ్‌కు ఈ విషయం తెలియజేశారు.

యాహ్యాఖాన్ బీరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సేనల లొంగుబాటువల్ల యుద్ధం అంతం కాలేదని అధ్యక్షుడు యాహ్యాఖాన్ నేడిక్కడ ప్రకటించారు.

"ఈరోజు నా సందేశమిదే: యుద్ధం యింకా సాగుతోంది. మనం పోరాటాన్ని కొనసాగిస్తాం" అన్నారు.

పశ్చిమపాక్ ప్రజల నుద్దేశించి భారత ప్రభుత్వం కాల్పులవిరమణ ప్రకటించక ముందు నేటి సాయంత్రం ఆయన రేడియో ప్రసంగించారు.

తూర్పుపాకిస్తాన్‌లోవున్న పశ్చిమ పాక్ సేనలకు మన సానుభూతి ఉంది. వారికి మన సందేశం ఇదే: "సహనం వహించండి. యుద్ధం కొనసాగుతోంది. మేంపోరాడుతాం" అన్నారు.

ఇలాంటి పెద్ద యుద్ధంలో ఒక రంగంలో ఉపసంహరించుకున్నంతమాత్రాన ఓటమిగా పరిగణించరాదు అన్నారు.

తూర్పువిభాగంలోని పాకిస్తాన్ దళాలపై శత్రువు పెద్ద సంఖ్యలో వచ్చి పడ్డాడని, సరఫరా మార్గాలన్నీ బందు అయ్యాయని యాహ్యా చెప్పారు.

శత్రువుకు ఒక పెద్ద శక్తి మద్దతు కూడా ఉందని అన్నారు.

"ఒంటరిగా లేము"

"ఈ యుద్ధంలో మనం ఒంటరిగాలేము" "చైనా, అమెరికాలు ఇచ్చిన మద్దతుకు మనం ఎంతో కృతజ్ఞులం."

"ఇస్లామీదేశాలలోని మన సోదరులు, ఆఫ్రో-ఆసియాలలోని మిత్రులు మనతోనే ఉన్నారు. మనలక్ష్యానికి వారి తోడ్పాటువల్ల మనమెంతో ప్రోత్సాహం పొందుతున్నాం."

"మనభూభాగం నుండి శత్రువు పారద్రోలే వరకూ యుద్ధం కొనసాగుతుంది." అన్ని రంగాలలోనూ మనం శత్రువును ఎదుర్కొంటాం. ఆక్రమిత ప్రాంతాలు తిరిగి తీసుకునేవరకూ పోరాడుతాం అన్నారు.

ఒప్పందం పూర్తి వివరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

పాకిస్తాన్‌సేన లెఫ్టినెంట్ జనరల్ నియాజీ, భారతసేన లెఫ్టినెంట్ జనరల్ జగజిత్‌సింగ్ అరోరాల మధ్య నేడు ఢాకాలో జరిగిన ఒప్పందం యిలా ఉంది:

"బంగ్లాదేశ్‌లోని మొత్తం పాకిస్తానీ సాయుధదళాలను తూర్పురంగ భారత, బంగ్లాదేశ్ సేనల కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ జగజిత్‌సింగ్ అరోరాకు లొంగుబాటు చేయడానికి తూర్పురంగ పాకిస్తానీ సేన అంగీకరిస్తున్నది".

"మొత్తం పాకిస్తానీ పదాతి, వైమానిక నౌకాదళాలూ, అలాగే అన్ని అర్థ సైనిక, పౌరసాయుధ దళాలు లొంగిపోతాయి"

"ఈ దళాలు ప్రస్తుతం ఎక్కడివక్కడ ఆయుధాలు వదిలి, దగ్గరలో అరోరా నాయకత్వాన ఉన్న సేనలకు లొంగిపోతాయి"

"ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన వెంటనే తూర్పురంగపాకిస్తాన్ దళాలు లెఫ్టినెంట్ జనరల్ అరోరా ఆధిపత్యం క్రిందికి వస్తాయి."

"ఈ ఉత్తర్వులను ధిక్కరిస్తే లొంగుబాటు షరతుల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. యుద్ధ నియమ, నిబంధనల క్రింద చర్యలు తీసుకోబడతాయి, లొంగుబాటు షరతుల అర్థం, వ్యాఖ్యానాలగురించి సందేహాలు తలెత్తిన పక్షంలో లెఫ్టినెంట్ జనరల్ అరోరాదే తుది నిర్ణయమవుతుంది"

"లొంగిపోయిన సిబ్బందిని జెనీవా మహాసభ తీర్మానాల మేరకు సైనికులకు ఇవ్వవలసిన గౌరవ మర్యాదలతో చూస్తామనీ, లొంగిపోయిన మొత్తం పాకిస్తానీ సైనిక, అర్థసైనిక దళాలకు పూర్తి భద్రత కల్పిస్తామనీ అరోరా హామీ ఇస్తున్నారు."

"విదేశీయులు, మైనారిటీలు, పశ్చిమ పాకిస్తానీలకు అరోరా నాయకత్వాన ఉన్నసేనలు రక్షణ కల్పిస్తాయి."

ప్రధానమంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఆయుధాల ద్వారా సాధించిన విజయం మాత్రమేకాక, ఆదర్శాలద్వారా సాధించిన విజయం కూడా నని ఆమె అన్నారు.

గత 24 సంవత్సరాలుగా పాకిస్తాన్‌నాయకులు చేస్తూ వచ్చిన దురాక్రమణ పూరిత ప్రసంగాలను పాక్ ప్రజల వాస్తవ వాణిగా మనం విశ్వసించలేం. పాకిస్తాన్ ప్రజలపట్ల మనకు శత్రుత్వం లేదని వారికి హామీ ఇస్తున్నాం

భారత దేశంతో పాటుగా పాకిస్తాన్ కూడా కాల్పుల విరమణను నేటి నుండి అమలు జరుపుతుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆవిధంగా కాల్పుల విరమణను అమలుజరపడంలో పాక్ పాలకులువిఫలమైతే దానివల్ల సంభవించే ఫలితాలకు వారే పూర్తి బాధ్యతవహించవలసి వుంటుంది.

వచ్చే మాసాల్లో కొన్ని కొత్త క్లిష్ట సమస్యలు ఎదురౌతాయనీ, అయితే మనం సంతృప్తితో వ్యవహరించరాదని, మన దేశ సమగ్రతను సంరక్షించుకోవడంలో మనం మెలకువ కలిగి వుండాలనీ, తద్వారా మనమౌలికసిద్ధాంతాలను మనం కాపాడుకోగలుగుతామనీ అన్నారు.

ఈ కష్టకాలంలోను, ప్రత్యేకించి పశ్చిమ రంగంలో కాల్పుల విరమణ విషయంలో ప్రదర్శించిన చొరవను బలపరచినందున అన్ని రాజకీయ పార్టీలకు అభినందనలు తెలిపారు.

పరస్పర మైత్రి, అవగాహన ప్రాతిపదికపై పాకిస్తాన్ ప్రజలతో భారత్ సంబంధాలు నెలకొల్పుకుంటుంది అని అన్నారు. ఈ వాంఛతోనే, నేటి సాయంత్రం 8గంటల నుండి పశ్చిమ రంగంలో భారతదేశం ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని ఆమె అన్నారు.

మరో ప్రహసనం

పాకిస్తాన్‌లోని "రెండు విభాగాలకూ వర్తించే" రాజ్యాంగం అమలును డిసెంబరు 30 వరకు వాయిదా వేసినట్లు యాహ్యాఖాన్ ప్రకటించారు.

అమెరికా సామ్రాజ్యవాదుల దుష్టచర్యలు

శ్రీ వై. వి. కృష్ణారావు

హైదరాబాదు, డిసెంబరు 17

భారత ఉపఖండంలోఅమెరికా సామ్రాజ్యవాదుల దుష్ట చర్యలను తిప్పికొట్టవలసిందిగా మెదక్ జిల్లా సంగారెడ్డిలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన నిన్న జరిగిన బహిరంగ సభలో లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు, ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

శ్రీ బసవమానయ్య సభకు అధ్యక్షత వహించారు.

మొదటి నుండీ అమెరికా సామ్రాజ్యవాదులు పాకిస్తాన్‌కు ఆయుధాలు యిచ్చి, మన దేశానికి వ్యతిరేకంగా యుద్ధానికి పురికొలుపుతూ వచ్చారని అన్నారు.

బంగ్లాదేశ్‌లో యాహ్యాఖాన్ సైనిక ముఠా మారణ హోమం కొనసాగిస్తుండగాను, భారతదేశంపై సైనిక దాడి జరుపుతుండగా నిరోధించేందుకు పూనుకోనిదేశాలు ఇప్పుడు మన దేశాన్ని 'దురాక్రమణ' దారుగా పేర్కొనడం సిగ్గుచేటని విమర్శించారు.

సాహసోపేతంగా పోరాడిన భారత సైనికులకు ప్రశంసలు తెలిపారు.

ఈ కష్టకాలంలో భారత్ - సోవియట్ ఒప్పందం పరీక్షకు నిలిచింది. భారత్ - పాక్ యుద్ధాన్ని యింకా విస్తరింపచేసేందుకు అమెరికా సామ్రాజ్యవాదులు, చైనాలోని మావో నాయకత్వం చేసిన కుట్రలను ఎదిరించడంలో నిజమైన మిత్రుడుగా సోవియట్ యూనియన్ నిలబడింది.

దేశ రక్షణ కృషిని బలపరచవలసిందిగాను, బ్లాక్ మార్కెట్‌ను ప్రతిఘటించవలసిందిగాను ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గాయపడిన సైనికులకు ప్రజలు రక్తదానం చెయ్యవలసిందిగాను, తాను రక్తదానం చెయ్యనున్నట్లు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ చెప్పారు.

స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యకర్త ఎన్నిక

కాలేజీ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా

హైదరాబాద్, డిసెంబర్ 17

హైదరాబాద్ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యకర్త శ్రీ డి. రాములు మలక్‌పేట గవర్నమెంటు జూనియర్ కాలేజి స్టూడెంట్సు యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షునిగా వి. రమేష్, ఉపాధ్యక్షునిగా దేవేందర్; సహాయ కార్యదర్శిగా డి. బాలనాథ్; కల్చరల్ కార్యదర్శిగా యం. బుచ్చిరెడ్డి; కోశాధికారిగా పి. అశోక్ కుమార్‌లు ఎన్నికయ్యారు.

ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ రాజమల్లు

హైదరాబాద్, డిసెంబరు 17

తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్ష పదవికి కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా శ్రీ కె. రాజమల్లును నామినేట్ చేశారు.

ఈ మేరకు సీఎల్‌పి శ్రీ కె. రామిరెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని శాసనసభ్యులు శ్రీ పి. నరసారెడ్డి బలపరిచారు.

మృతులు

(1వ పేజీ తరువాయి)

లలో ఈ క్రింది విధంగా ఉంది:

మరణించినవారు (భారత్)	
తూర్పురంగంలో	1021మంది.
పశ్చిమరంగంలో	1286మంది.
మొత్తం	2307మంది.
గాయపడినవారు (భారత్)	
తూర్పు రంగంలో	2915మంది
పశ్చిమ రంగంలో	3248మంది
మొత్తం	6,163మంది
కనబడనివారు (భారత్)	
తూర్పు రంగంలో	39
పశ్చిమ రంగంలో	2074
మొత్తం	2,613

22 రోజులు జరిగిన 1965 భారత్ పాక్ యుద్ధంలో మొత్తం (భారత్‌కు సంబంధించి) మరణించినవారి, గాయపడినవారి, కనబడని వారి సంఖ్య 12వేలు.

యుద్ధరంగంలో

14 రోజుల యుద్ధంలో సంభవించిన నష్టాల వివరాలు :

16-12-71	పాక్	భారత్
విమానాలు	86	42
టాంకులు	226	81
నౌకలు, గన్‌బోట్లు	32	1
సబ్ మెరైన్‌లు	2	నష్టం లేదు

దేశరక్షణ కృషికి రాష్ట్ర ప్రజల ముందంజ

పలుచోట్ల సభలు - ప్రదర్శనలు

విరాళాలు సేకరణ

విజయవాడ, డిసెంబరు 16

బంగ్లాదేశ్ విముక్తి ఒకవైపున పూర్తి అవుతుండగా సమధికోత్సాహంతో రాష్ట్రంలోని ప్రజలు దేశరక్షణ కృషికి అహర్నిశలు పాటుపడుతున్నారు. పాక్ దురాక్రమణకు వ్యతిరేకంగా ప్రదర్శనలు-సభలు నిర్వహిస్తున్నారు. విరాళాలు సేకరిస్తున్నారు. రక్తదానం చేసేందుకు ముందుకువస్తున్నారు.

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశమై దేశరక్షణ కృషికి తమ పూర్తి సహకారం కలదని తెలిపారు.

ఒక నెల ప్రయాణ భత్యం రక్షణ నిధికి యివ్వడానికి నిర్ణయించుకున్నారు.

ఈపూరు

తెనాలి తాలూకా ఈపూరు పాల సంఘం వారు దేశరక్షణ నిధికి రు. 123 లు ప్రధానికి మని యార్డరు చేశారు.

ప్రదేశ్ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘ విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయతీలలో పనిచేసే యావన్మంది సిబ్బంది దేశరక్షణ నిధికి ఒకరోజు వేతనం విరాళంగా యివ్వవలసిందిగా ప్రదేశ్ గ్రామ పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ జి. చలపతిరావు విజ్ఞప్తి చేశారు.

అంజామన్ ఇస్లామియా అధ్యక్షులు శ్రీ హాజీ సులేమాన్‌ఖాన్ రు. 5,100, శ్రీ షామా జాన్ కంపెనీవారు రు. 110 ఇచ్చుటకు వాగ్దానం చేశారు.

తిక్కిరెడ్డిపాలెం అప్పర్ ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు రు 51 తెనాలి వి. టి. జి. విద్యార్థి శ్రీ గుర్రం రత్నకుమార్ తన స్కాలర్‌షిప్ నుండి రు. 25, ఆర్. టి. సి. డ్రైవర్ శ్రీ నాయుడు వెంకటేశ్వరరావు రు. 24. శ్రీ కృష్ణమూర్తి (నల్లపాడు) రు. 25, జుజ్జూరు కుమారస్వామి రు. 58, యూనియన్ బైండింగు కె. ఎ. ఆర్. బ్రదర్స్ రు. 7, శ్రీ మల్లూరి సీతారాములు రు. 21 ఇచ్చుటకు ముందుకు వచ్చారు. శ్రీ వెల్లెక్క వెంకట సుబ్బారావు రక్తదానం చేస్తానని వాగ్దానం చేశారు.

లైన్స్‌క్లబ్ అధ్యక్షుని వింత వైఖరి

ఈ నెల 9 న విశాఖజిల్లా నర్సీపట్నంలో లైన్స్‌క్లబ్ ఆధ్వర్యాన దేశరక్షణ ప్రచారానికి సంబంధించి ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపులో పట్టణ యువజన సమాఖ్య తదితర సంస్థలు పాల్గొన్నాయి.

ఊరేగింపు అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించడానికి అన్ని సంస్థల వారికి అనుమతి లభించింది. కాని యువజన సమాఖ్య వక్తకు లైన్స్‌క్లబ్ అధ్యక్షులు అనుమతియ్యలేదు. అధ్యక్షుని ఈ వైఖరికి పట్టణ యువజన సమాఖ్య నిరసన తెలియజేసింది.

రిజిస్ట్రార్ ఆఫీసులోని ఉద్యోగుల విరాళం

హైదరాబాదు, డిసెంబరు 17

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివు సొసైటీల రిజిస్ట్రారు ఆఫీసులోని గెజిటెడ్ ఉద్యోగులు రెండు రోజుల వేతనం, నాన్‌గెజిటెడ్ సిబ్బంది ఒక రోజు వేతనం దేశరక్షణనిధికి విరాళం యివ్వాలని నిర్ణయించుకున్నారు.

వీరవాసరం

రాష్ట్రంలోని గ్రుడ్ల ఉత్పత్తి - ఎగుమతి దార్లంతా దేశరక్షణ నిధికి విరాళాలు వసూలు చేసి తమ పూర్తి సహకారం అందించేయవలసిందిగా ఆంధ్ర రాష్ట్ర గ్రుడ్ల ఉత్పత్తి - ఎగుమతి దార్ల సంఘాధ్యక్షుడు శ్రీ ఐదిరెడ్డి అప్పారావు విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రి

రాజమండ్రిలోని మున్సిపల్ ఉద్యోగుల సమావేశమై భారత ప్రభుత్వ రక్షణ కృషికి తమ పూర్తి తోడ్పాటు కలదని తీర్మానించారు.

రాజమండ్రిలోని హోటల్ యజమానులు ప్రతి నెలా రు. 1500 దేశరక్షణ నిధికి యివ్వాలని తీర్మానించారు.

సెంట్రల్ గోల్డెన్ క్లబ్బు రు. 58/-లు యిచ్చుటకు తీర్మానించింది.

నర్సరావుపేట

భారత ప్రభుత్వ దేశరక్షణ కృషికి బలపరుస్తూ గుంటూరుజిల్లా నరసరావుపేటలో సోమవారం రోజున యూత్ కాంగ్రెసు ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది.

సభలో దేశరక్షణ నిధికి విరాళాలకై విజ్ఞప్తి చేయగానే శ్రీయుతులు కొప్పురావూరి నాగభూషణం రు. 50/-లు యుద్ధం ముగిసేవరకు ప్రతి నెల రు 10/-లు, యిస్తాననీ, వై. కనకయ్యగుప్తా రు. 116, పరిపేటి లక్ష్మయ్య రు. 58/-లు వాగ్దానాలు చేశారు.

గోదావరిఖని

గోదావరి ఖని జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు దేశరక్షణ కృషికి తమ తోడ్పాటు తెలియజేశారు.

మున్నలూరు

కృష్ణాజిల్లా మున్నలూరు పరిషత్తు హైస్కూలు సిబ్బంది, ఉపాధ్యాయులు ఒకరోజు వేతనం రు. 201/-లు దేశరక్షణ నిధికి విరాళం యివ్వడానికి నిర్ణయించుకున్నారు.

జమ్మలమడుగు

కడపజిల్లా జమ్మలమడుగులో యీ నెల 10 వ తేదీన పట్టణ యువజన సంఘం ఆధ్వర్యాన దేశరక్షణ కృషికి తోడ్పాటు తెలుపుతూ బహిరంగసభ జరిగింది.

శ్రీయుతులు కుందా రామయ్య ఎం. ఎల్. ఏ., జిల్లా రైతుసంఘ కార్యదర్శి వి. మల్లారెడ్డి, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు గజ్జెల మల్లారెడ్డి బంగ్లాదేశ్, భారత్‌లపై పాకిస్తాన్ దాడిని గురించి భారత్-సోవియట్ శాంతి ఒప్పందం ప్రాధాన్యతను గురించి వివరించారు.

యాదవ సంఘ అధ్యక్షుని ప్రకటన

రాష్ట్రంలోని 55 లక్షల మంది యాదవులు, భారత రక్షణ కృషికి తమ పూర్తి తోడ్పాటు అందజేస్తారని కొయ్యంగూడెం నుండి రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షుడు డాక్టరు తాతినేని వెంకటరత్నంయాదవ్ ప్రకటించారు.

బిట్రగుంట

బిట్రగుంటలో హైస్కూలు విద్యార్థులు, యితర స్కూళ్ళ విద్యార్థులు గ్రామ ప్రజలు సుమారు 1500 మంది భారత ప్రభుత్వానికి తమ మద్దతు తెలుపుతూ ఊరేగింపు సాయంత్రం బహిరంగసభ జరిపారు.

అఖిలభారత గార్డ్స్ కౌన్సిల్ బిట్రగుంట బ్రాంచి తరఫున సైనికులకు రైల్వే ప్లాట్ ఫారంమీద ఉచిత టీ స్టాల్ నిర్వహించుటకు నిర్ణయించుకున్నారు.

తాడేపల్లి

భారత ప్రభుత్వ రక్షణ కృషికి గుంటూరు జిల్లా తాడేపల్లి పంచాయతీ తన మద్దతు తెలియజేసింది.

ఏలూరు

భారత ప్రభుత్వ రక్షణ కృషికి పశ్చిమ గోదావరిజిల్లా తంతి-తపాలా ఉద్యోగుల సంయుక్త సర్వసభ్య సమావేశం తోడ్పాటు తెలిపింది.

రు: 6 వేలు విరాళం

ఏలూరులోని సి. ఆర్. రెడ్డి కళాశాల విద్యార్థులు రు. 4 వేలు, సిబ్బంది రు. 2 వేలు దేశరక్షణనిధికి ముఖ్యమంత్రిద్వారా విరాళం అందజేశారు.

మంగళగిరి

మంగళగిరిలో ఎండోయమెంట్ సమితి తరఫున మంత్రి భగవంతరావు రాకను పురస్కరించుకుని సభ జరిగింది.

దేశ రక్షణ నిధికి శ్రీ అన్నె సంజీవయ్య రు. 116/-లు యిచ్చి, ప్రతి నెలా యుద్ధం ముగిసే వరకు రు. 116/-లు యిస్తానని వాగ్దానం చేశారు. కంతేరు కొండూరు మహిళా మండలి తరఫున రు. 116/-లు, పెదవడ్లపూడి మహిళా మండలి తరఫున రు. 100. లు రక్షణ నిధికి విరాళాలు యిచ్చారు.

సమితి సిబ్బంది నెలలో ఒక రోజు వేతనం, సమితి అధ్యక్షుడు తనకు వచ్చే గౌరవ వేతనం రు. 200/-లు యుద్ధం పూర్తి అయేవరకు ప్రతి నెలా యిస్తానని తెలిపారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ నాళ్ళ రామకృష్ణయ్య వందన సమర్పణ చేశారు. సభలో మంత్రికి పలువురు సన్మాన పత్రాలు సమర్పించారు.

పోడూరు

పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు పంచాయతీ సమితి సభ్యులు రు. 1,000 లు దేశరక్షణ నిధికి విరాళం యిచ్చారు. సమితి సిబ్బంది ఒకరోజు జీతం విరాళంగా యివ్వాలని నిర్ణయించుకున్నారు. సమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు రు. 200 లు విరాళం యిచ్చారు.

మార్కాపురం

ఒంగోలు జిల్లా మార్కాపురంలో ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది రు. 429.50 లు దేశరక్షణకి విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. హెడ్ మాస్టరు శ్రీ వి. సుబ్బారాయుడు ప్రతి నెలా రు. 10 లు. శ్రీ జి. వెంకటేశ్వర్లు రు. 5 లు యిస్తామని తెలిపారు.

రమణక్కపేట

కృష్ణాజిల్లా రమణక్కపేట గ్రామస్థులు దేశరక్షణ నిధికి రు. 200 లు విరాళం ప్రధానికి పంపారు.

గుంటూరు సంస్కృత కళాశాల

గుంటూరు పట్టణంలోని సంస్కృత కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు రక్షణ నిధికి రు. 800/-లు ప్రధానికి మనియార్డరు చేశారు. కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు 14 మంది రక్తదానం చెయ్యడానికి ముందుకు వచ్చారు. 25 మంది విద్యార్థులు హోంగార్డులుగా చేరేందుకు సిద్ధంగా ఉన్నారు.

గుంటూరుజిల్లా రజక ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం భారత రక్షణ కృషికి తమ తోడ్పాటు తెలిపింది.

మునగోడు

మునగోడులో నిడిజిల్లాపరిషత్తు హైస్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది ఒక రోజు వేతనం దేశరక్షణనిధికి యివ్వాలని నిర్ణయించారు.

మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా ఆఫీసు సిబ్బంది, మెడికల్ ఆఫీసు దేశరక్షణ నిధికి ఒక రోజు జీతం విరాళంగా యివ్వాలని నిర్ణయించుకున్నారు.

కరమగడ్డ

కరీంనగర్‌జిల్లా కరమగడ్డ హైస్కూలు ఉపాధ్యాయులు ఒకరోజు జీతం దేశరక్షణ నిధికి యివ్వడానికి నిర్ణయించుకున్నారు.

సంగారెడ్డి

సంగారెడ్డిలోని అసిస్టెంటు రేడియో ఇంజనీరు ఆఫీసు సిబ్బంది ఒకరోజు వేతనం దేశ రక్షణకు ఇవ్వాలని నిర్ణయించారు.

వరంగల్

వరంగల్ ట్రెయిన్సు అసోసియేషన్ దేశరక్షణ నిధికి రు 101 లు విరాళం పంపారు.

విశాఖపట్నం

విశాఖపట్నంలోని సహి మెర్కంటైల్ షిప్‌యార్డు జనరల్ కౌన్సిల్ హార్బర్ యూనియన్, హిందుస్తాన్ షిప్‌యార్డు మెనేజింగ్ కమిటీ, స్టాఫ్ అసోసియేషన్ ఒక రోజు వేతనం రు. 55 వేలు జాతీయ రక్షణ నిధికి యివ్వడానికి నిర్ణయించారు.

బందరు

కృష్ణాజిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల నిర్ణయం మేరకు బందరులోని యువజన విద్యార్థి నాయకులు శ్రీయుతులు యు. నాగేశ్వరరావు, డి. భూపాల్‌రెడ్డి, ఎస్. వాసుదేవరావు, ముసలి నాయకత్వాన విద్యార్థి దళాల ద్వారా ఇళ్లలో రక్షణ నిధి వసూలు చేస్తున్నారు.

రాబర్ట్సన్‌పేట సెంటరులో యీ నెల 13 న బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ ఏ. రామారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డాక్టరు కుప్పా వెంకట్రామశాస్త్రి డాక్టరు ఏ. పద్మనాభరావు, కృష్ణా జిల్లా విద్యార్థి ఫెడరేషన్ నాయకులు కొల్లూరు వెంకటనారాయణ, ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి సామర్తి సుబ్బారావు, జిల్లా యువజన నాయకులు యస్. నాగేశ్వరరావు ప్రసంగించారు. సభానంతరం సోవియట్ సినిమా ప్రదర్శింపబడింది.

పట్టణ యువజన సమాఖ్య నిధికి డాక్టరు పద్మనాభరావు రు. 15/-లు, కొండపల్లి పాపయ్యశాస్త్రి రు. 10/-లు, శ్రీ ఎన్. ఎ. రాఘవయ్య రు. 2/-లు విరాళం ఇచ్చారు.

విజయవాడలో

విజయవాడ పట్టణంలోని లక్ష్మీ ఫిలింస్, లక్ష్మీ కంబైన్సు, అన్నపూర్ణ ఫిలింస్, పద్మనాభ ప్రింటింగ్ వర్క్సు, లక్ష్మీ ఎన్క్లేర్ కైతర్సు, శ్రీ విజయా టాకీసు వినోదా పిక్చర్సు పాలెస్‌లలో పనిచేయు సిబ్బంది, ఉద్యోగులు దేశ రక్షణ నిధికి ఒకరోజు వేతనం విరాళంగా యిచ్చారు.

అధికాహారోత్పత్తికి ఆటంకం కలిగించవద్దు

బంజరు సాగు విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ కార్మికసంఘనాయకుని విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 17

యుద్ధ రంగానికి వెనుక వున్న గ్రామీణ ప్రాంతాలలో ఆహారోత్పత్తి అధికం చేయాల్సి వుంది కాన సాగుకు లాయక్కైన బంజరు భూములను వ్యవసాయ కార్మికులు పేద రైతులు సాగుకు పూనుకుంటే ప్రభుత్వం అన్ని విధాలా సాయం యివ్వాలని ఎట్టి ఆటంకం కలిగించవద్దని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ భూపతి వెంకట నరసయ్య ఒక ప్రకటనలో కోరారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది.

యుద్ధరంగానికి వెనుక వున్న గ్రామీణ ప్రాంతాలలో ఆహారోత్పత్తి అధికం చేయాల్సివుంది. నేడు అత్యంత దేశభక్తియుతమైన కర్తవ్యమిది.

అందువల్ల వ్యవసాయ కార్మికులు పేద రైతులు సాగుకులాయక్కైన అన్ని రకాల ప్రభుత్వ భూములను సాగుకు తేవాల్సి వుంది. యిందుకు ప్రభుత్వం వారికి అన్ని విధాలా ఋణ సౌకర్యం కలిగించాలి. ప్రోత్సహించాలి.

ప్రభుత్వ భూములను సాగు చేయు సందర్భంలో అనాగా భూస్వాములు పాతబడిపోయిన నిబంధనలు అడుపెట్టి సాగుదార్లను ఆటంక పర్చడం జరుగుతూ వుంది. ప్రభుత్వం యీ విధానాన్ని మార్చుకోవాలి.

తూర్పుగోదావరిజిల్లా కలిదిండి (?)లో 20 ఎకరాల బంజరు భూమిని వ్యవసాయ కార్మికులు ఆక్రమించారు. వెంటనే ప్రభుత్వం పోలీసులను రంగంలోనికి ప్రవేశ పెట్టి పేదలను భయ పెట్టి సాగుకు ఆటంకం కలిగించింది.

నిబంధనల ప్రకారం సాగుకు అనుమతి పొందితే తప్ప సాగుచేయుటానికి వీలులేదన్నారు. బిడారుకొన్ని ప్రకారం తతంగం పూర్తి కావాలంటే పుణ్యకాలం కాస్తా పోతుంది.

అందువల్ల ప్రభుత్వం యీ పాత నిబంధనలు వదలిపెట్టి అహారోత్పత్తికి ఆటంకం లేకుండా సాగుకు వున్న భూములను సాగు లోనికి వచ్చేటట్లు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అత్యవసర ప్రాతిపదికపై ఈ సమస్యను పరిష్కరించాలి.

సామర్లకోటలో హత్య

పెద్దాపురం డిసెంబరు 17

తూర్పు గోదావరిజిల్లా సామర్లకోట శ్రీ వజ్జరపు పోతురాజు అను వ్యక్తి తనకు కూలి డబ్బులు యివ్వలేదనే కోపంతో ఈనెల 6 వ తేదీ శ్రీ గుడాల బాపనయ్యను కర్రతో కొట్టినందున అతను చనిపోయాడు. ఉభయులూ హరిజనులే.

పెద్దాపురం పోలీసులు పంచాయతీ చేసి శవాన్ని పోస్టుమార్టమ్ చేసి పంపారు. శ్రీ వజ్జరపు పోతురాజును అరెస్టుచేశారు. కేసు దర్యాప్తు సాగుతూవుంది.

బళ్ళారిలో ఇస్కస్ స్థాపన

బళ్ళారి, డిసెంబరు 16

బళ్ళారిలో ఇస్కస్ ప్రారంభ సమావేశం ఈనెల 10 వ తేదీ జరిగింది. సమావేశానికి శ్రీ అరవింద్‌ మశే బెహ్నార్ అధ్యక్షత వహించారు.

ఇస్కస్ ఆశయాలనుగూర్చి శ్రీ తిప్పణ్ణ శ్రీ మహంతస్వామి శ్రీమతి శారదాబాయి బెహ్నార్ ప్రసంగించారు.

భారత - సోవియట్ మైత్రి ఒప్పందం ప్రాముఖ్యతను గూర్చి శ్రీ అరవింద్ బెహ్నార్ వివరించారు.

శ్రీ ఎన్. తిప్పణ్ణ అధ్యక్షులుగా, శ్రీ వి ఎస్. గంగోజీ శ్రీ శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ సార్ ఉపాధ్యక్షులుగా, శ్రీమతి శారదాబాయి బెహ్నార్ ప్రధాన కార్యదర్శిగా, శ్రీ హనుమంత స్వామి కోశాధికారిగా శ్రీ షకీల్ అహమ్మద్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మరి కొందరు సభ్యులతో కార్యవర్గం ఎన్నికైనది.

ఆత్మకూరు తాలూకా టీచర్ల గిల్డు సమావేశం

ఆత్మకూరు, డిసెంబరు 16

కర్నూలుజిల్లా ఆత్మకూరు తాలూకా టీచర్ల గిల్డు సమావేశం ఈ నెల 6 వ తేదీ జరిగింది.

ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీ ఎన్. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. భీమాచారి, కార్యదర్శిగా శ్రీ బి వెంకటపతి జాయింట్ కార్యదర్శిగా శ్రీ జి వెంకటస్వామి రెడ్డి ఎన్నికైనారు.

విజయవాడలో హకానా ఇంద్రజాల ప్రదర్శనలు

విజయవాడ, డిసెంబరు 16

స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ ఆడిటోరియంలో అంతర్జాతీయ ప్రఖ్యాతి గడించిన హకానా ఇంద్రజాల బృందం వారు నిన్న సాయంత్రం నుండి ఇంద్రజాల ప్రదర్శనలు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలు డిసెంబరు 20 వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటలకు, 9.30 గంటలకు జరుగుతాయి.

హకానా అంటుపేరు హాసీముల్ షే. వీరు సుప్రసిద్ధ ఇంద్రజాలికులు ప్రొఫెసరు కుమార్ వద్ద యీ విద్యను నేర్చుకుని 1967 వ సంవత్సరం నుండి యింతవరకు సుమారు 500 ప్రదర్శనలు యిచ్చారు.

లోగడ ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రదర్శనలు యిచ్చి ఆంధ్ర ప్రజల మన్ననలు పొందిన సుప్రసిద్ధ ఇంద్రజాలికుడు కె. శే. సర్కార్ కోవలోనివారే హకానా.

వీరు సుమారు 30 ప్రదేశాలు పర్యటించారు. వీరు లోగడ బెంగాల్, గుజరాత్, మహారాష్ట్ర తమిళనాడు, మైసూరు రాష్ట్రాలలోను, కలకత్తా నగరంలోను ప్రదర్శనలిచ్చారు.

ఆ రాష్ట్రాలలో పత్రికలు, వినోద ప్రదర్శనలతోబాటు ఇంద్రజాల ప్రదర్శనలపై ఎన్నో మెప్పు పొందారని, ఆంధ్రలో కూడా జ్ఞానాన్ని వినోద ప్రదర్శనలపై ఎన్నో మెప్పుపొందినా, ఇంద్రజాల ప్రదర్శనలను అందులో చేర్చనందున, తమకు బాధగా వుందనీ, అందువల్ల ఆంధ్రలో కూడా ఇంద్రజాల ప్రదర్శనలను వినోద ప్రదర్శనలలో చేర్చి ఎన్నో మినహాయింపులిచ్చి తమను ప్రోత్సహించాలనీ విజ్ఞప్తి చేశారు.

వీరు త్వరలో మధ్య ప్రాచ్యం వెళ్ళి అక్కడ ప్రదర్శనలు యివ్వనున్నారు.

వీరు చేసిన ప్రదర్శనలలో మనిషిని మధ్యకు రెండు ముక్కలుగాకోసి తిరిగి అతికించడం, హ్యాండ్ బాక్సులో ఒక స్త్రీని పెట్టి తాళాలువేసి పీక కోసినా వుండగా, ఆ పెట్టె తానే కదలడం, తదితర పనులు అద్భుతంగా వున్నాయి.

కలరా నిరోధక కృషికి సహకారం

విజయవాడ మున్సిపల్ ఛైర్మన్ విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 16

విజయవాడలోని అరండల్‌పేట, గవర్నరుపేట, బావాజీపాలెం వగైరా ప్రాంతాలలో కలరా వచ్చినట్లు చెప్పబడుతున్న ప్రదేశాలను, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ మార్కెట్టును యీనెల 13 వ తేదీన విజయవాడ మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ హెల్తు ఆఫీసరు, కృష్ణాజిల్లా హెల్తు ఆఫీసరు సందర్శించారు.

కలరా రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం వున్న మూడు ఐసొలేషన్ షెడ్డు కాక, మరొక షెడ్డు నిర్మించారు. కలరా రోగులకు చికిత్స చేయడానికి మున్సిపల్ డాక్టర్లు, జిల్లా ఆరోగ్యశాఖ అధికారిచే ఎంపిక చేయబడిన మెడికల్ ఆఫీసర్లు 24 గంటలూ పని చేస్తున్నారు.

1971 నవంబరు 1 వ తేదీ నుండి డిసెంబరు 12 వ తేదీ వరకు 149 మంది అతిసార రోగులు ఆసుపత్రిలో చేర్చుకోబడ్డారు. వీరిలో 21 మందిని కలరా రోగులని రుజువైంది. ఇంత వరకు 60 వేల మందికి కలరా ఇంజెక్షన్లు ఇవ్వబడ్డాయి. కలరా వ్యాధి వచ్చిన ప్రాంతాలలో 1678 మందికి కలరా నిరోధక చికిత్స చేయబడింది. ఇంత వరకు 418 మంది వద్ద నుండి అపరిశుభ్రంగా వున్న తినుబండారాలు స్వాధీనం చేసుకోవడం, 52 మందిని శిక్షించడం జరిగింది. ఆరు హోటళ్ళు మూసివేయబడ్డాయి. మంచినీటిలో క్లోరిన్ కలుపబడుతోంది. కలరా అదుపులోకి తీసుకు రావడానికి అన్ని చర్యలు తీసుకోబడుతున్నాయి. కలరా వ్యాధి నిరోధక చర్యలు అమలు జరిపేందుకు జిల్లా ఆరోగ్యశాఖ అధికారి 54 మంది హెల్తు ఇన్‌స్పెక్టరును పంపారు.

ఆరోగ్యశాఖ సిబ్బందితో ప్రజలు సహకరించి, కలరా ఇంజక్షన్లు చేయించుకోవలసిందిగాను, యితర వ్యాధి నిరోధక చర్యలు తీసుకోవలసిందిగాను మున్సిపల్ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు.

గుంటూరుకు మరో 20 సిటీ బస్సులు

మున్సిపల్ కౌన్సిల్‌చే మంత్రికి విజ్ఞప్తి

గుంటూరు డిసెంబరు 16

గుంటూరు పట్టణంలో తిరుగుటకు 20 సిటీ బస్సులను అనుమతించాల్సిందిగా యీ నెల 11న గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ వారు ఏర్పాటు చేసిన పౌర సన్మానసభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణాశాఖ మంత్రి శ్రీ కె. గోపాల్‌నాయుడును కోరారు.

మంత్రి గుంటూరు వచ్చిన సందర్భంగా ఆయనకు మున్సిపల్ కౌన్సిల్ వారు పౌర సన్మానం చేశారు.

మున్సిపల్ ఛైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య సన్మానపత్రాన్ని చదివారు.

మంత్రి సమాధానమిస్తూ ఈకోర్కె చాలా చిన్నదని, ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేసిందో తనకు తెలియటం లేదని అన్నారు. ఒక్క గుంటూరులోనేగాక యితర పట్టణాలలో కూడా సర్వే జరిపించి ప్రజలకు రాకపోకల సౌకర్యాలు కలిగిస్తామని హామీ యిచ్చారు.

దేశ రక్షణ నిధికి విరాళం

ఈ సందర్భంగానే స్థానిక వాణిజ్యమండలి కార్యాలయంలో జిల్లా ప్రైవేటు బస్సు ఓనర్ల, లారీ యజమానుల టూరిస్టు ట్యాక్సీ యజమానుల సమావేశమై దేశరక్షణ నిధికి రు. 1116 లు విరాళం మంత్రి శ్రీ గోపాల్‌నాయుడుకు అందచేశారు. సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మంత్రికి గుంటూరుజిల్లా ప్రైవేటు బస్సు ఓనర్ల తరఫున టూరిస్టు బస్సు ఓనర్ల అసోసియేషన్ తరఫున మెమోరాండాలు సమర్పించారు.

30 మైళ్ళలోపు రూట్లకు ప్రైవేట్ ఆపరేటర్లకు యివ్వాలని, పర్మిట్ 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాలకు పొడిగించాలని తదితర అంశాలను ఆ మెమోరాండంలో పేర్కొన్నారు.

ప్రైవేటు బస్సు లారీ, టూరిస్టు బస్సు యజమానుల యిబ్బందులు వివరిస్తూ శ్రీయుతులు వరిమాని వెంకటరెడ్డి, పుండరీకాక్షుడు తదితరులు మాట్లాడారు.

ఇంకా ఆర్. టి. ఎ. బోర్డు సభ్యులు శ్రీ కాసాని నరసింహారావు ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడారు. తర్వాత మంత్రి సమాధాన మిచ్చారు.

అమెరికా కుటిలు

4 వ పేజీ తరువాయి)

పెట్టుబడి రు 111 కోట్లు ఈ మూడింటిలో రెండు కంపెనీలు అమెరికావే

1958-70 కాలంలో ఈ కంపెనీలు నూనె శుద్ధి చేయటం ద్వారా, అమ్మకాల ద్వారా గడించిన లాభాలనుదాదాపు రు 226 కోట్లను తమ దేశాలకు తరలించాయి. అంటే పెటిన పెట్టుబడికి రెండు సంవత్సరాలలోనే రెండింతల లాభాలను ఆర్జించటం, స్వదేశాలకు తరలించటం జరిగింది. ఇక అంతకు ముందు ఎంతో లాభాన్ని గడించాయో వేరే విషయం.

ఇది చాలదన్నట్టు ఇంకా ముడిచూనె ధర పెంచాలని గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నాయి. పైగా 1960 లో భారత - సోవియట్ సంఘర్షణ సమయంలో సోవియట్ యూనియన్ నుండి భారతదేశం దిగుమతి చేసుకున్న ముడి నూనెను శుద్ధి చేయటానికి నిరాకరించాయి. భారతదేశంలో వ్యాపారం చేసుకుంటూ భారతదేశాన్నే వెన్నుపోటు పొడవటం ఈ సామ్రాజ్యవాదుల నైజమే.

అదే విధంగా మందుల పరిశ్రమ, తదితర పరిశ్రమలలో కూడా అమెరికా సంస్థలు అపార లాభాలను గడిస్తున్నాయి.

"ఆర్థిక సహాయం" అని పేరేగాని అపార లాభాలతో చెల్లించడం తప్పట లేదు. పైగా ఇది మనకిచ్చిన 'సహాయం', దానివల్ల మనం చౌకగా అంతర్జాతీయ మార్కెట్టులో సరుకులు కొనుగోలు చేయలేక పోతున్నాం. దేశ ప్రయోజనాల ఏ పరిశ్రమలు ముందు అవసరమో నిర్ణయించుకునే హక్కును కోల్పోతున్నాం. విదేశ మారక ద్రవ్యంలో ఎక్కువభాగం వడ్డీ చెల్లింపుల కింద ఎక్కువవుతున్నది. మన సరుకులు తక్కువ ధరకు విక్రయించుకోవలసి వస్తున్నది. అప్పులకైతే అధిక వడ్డీలను చెల్లించవలసి వస్తున్నది. పైగా సహాయం అనేది సామ్రాజ్యవాదుల సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకై ఆధారపడినదే అనేది నగ్న సత్యం

పి. ఎల్. 480 ఒప్పందాల కారణంగానే మనదేశంలో సమగ్ర వ్యవసాయ సంస్కరణలను చేయలేక పోయాం. ఆహార ధాన్యాల సేకరణ జరగకుండా దిగుమతులపై ఆధారపడవలసిన దుర్గతి ఏర్పడింది.

"ఆర్థిక సహాయం పేరుతో అమెరికా సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న నయావలస విధానాన్ని తిప్పికొట్టటం ద్వారా భారతదేశం తన కాళ్ళమీద తాను నిలబడగలదు. స్వావలంబనమే అర్థికంగా అభివృద్ధి పథాన్ని వ్యక్తం చేస్తుంది. దేశీయ వనరుల సమీకరణ ద్వారా, సోషలిస్టు దేశాలతో మరింత ఆర్థిక, వాణిజ్య సంబంధాలను పెంచుకోవటం ద్వారానే భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించగలదు.

విదేశ మారక ద్రవ్యంలో చెల్లించవలసిన రుణాల చెల్లింపుపై మారటోరియం ప్రకటించటం, పి. ఎల్. 480 నిధులను స్వాధీనపరచుకోవటం, లాభాల తరలింపుపై నిషేధం విధించటం, నూనె కంపెనీల జాతీయకరణ తక్షణమే జరగాలి.

నేటి క్లిష్ట పరిస్థితులలో, ఈ చర్యలను తక్షణం గైకొనటంద్వారా దేశ ప్రయోజనాలను కాపాడగలుగుతాం.

(సమాప్తం)

పెద్దాపురం అర్బన్ బ్యాంకు అధ్యక్షునికి సన్మానం

పెద్దాపురం, డిసెంబరు 16

పెద్దాపురం అర్బన్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ముంగమూరి సూర్యనారాయణరావు గారికి పెద్దాపురం మున్సిపల్ టీచర్సు యూనియన్ వారు ఈ నెల 11 వ తేదీన సన్మానం చేశారు.

సన్మాన సభకు మున్సిపల్ కమిషనరు శ్రీ యర్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో సమర్పించిన సన్మాన పత్రంలో బ్యాంకులో సభ్యులైన టీచర్లకు రు 500 అప్పు మంజూరు చేసి 20 వాయిదాల పద్ధతిపై ప్రతినెలా జీతాలనుండి జమ చేయుకోవాలని కోరారు.

సభలో యింకా పలువురు ప్రసంగించారు. శ్రీ సూర్యనారాయణరావు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ టీచర్లు కోరిన విధంగా అప్పులు ఇచ్చుటకు ప్రయత్నిస్తానని చెప్పారు.

చినగంజాంలో అమోనియా ధర పెరుగుదల

చినగంజాం, డిసెంబరు 17

ఒంగోలుజిల్లా చినగంజాంలో నిన్నటి వరకు కంపెనీవారి అమ్మోనియం 100 కిలోలు రు. 88 అమ్ముతూ వుండి ఈ రోజు రు. 68 అమ్మేవారు. యుద్ధం ప్రారంభం కాగానే ధర పెంచేశారు.

ఈ విధంగా ధర పెరిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పైగా ధర రోజురోజుకూ పెరుగుతూ వుంది.

మోహనన్ లిటరరీ అసోసియేషన్ 4 వ వార్షికోత్సవం

రాజమండ్రి, డిసెంబరు 17

రాజమండ్రి మోహనన్ లిటరరీ అసోసియేషన్ 4 వ వార్షికోత్సవం డిసెంబరు 14 వ తేదీ ఇచ్చట జరిగింది. శ్రీ క్రొవ్విడి లింగరాజు అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ వారు వెలువరించిన సావనీర్ను శ్రీ ఎం. వి. నేయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొవ్వూరు గీర్వాణ కళాశాల అధ్యాపకులు శ్రీ వారణాసి వెంకటేశ్వర్లుకు సన్మానం జరిగింది.

కేంద్ర గిడ్డంగి కార్మిక సంఘం స్థాపన

రాజమండ్రిలో

రాజమండ్రి, డిసెంబరు 16

రాజమండ్రి సెంట్రల్ వేర్‌హౌస్ కార్మికులు ఈనెల 12 వ తేదీన స్థానిక జట్లకూలీల యూనియన్ కార్యాలయంలో శ్రీ చెల్లాని రాములు అధ్యక్షతన సమావేశమై యూనియన్ను స్థాపించుకున్నారు.

శ్రీ వరదా బ్రహ్మానందం ప్రసంగిస్తూ కార్మికులకు యజమానులకు మధ్య వున్న ఏకాభిప్రాయాలను తొలగించాల్సిన అవసరాన్ని, ప్రదేశ్ వ్యాపితంగా వున్న గోడౌన్ల కార్మికులు సంఘటితం కావలసిన ఆవశ్యకతను వివరించారు.

తర్వాత శ్రీ గుండాల సూర్యారావు అధ్యక్షులుగా, శ్రీ వరదా బ్రహ్మానందం కార్యదర్శిగా, శ్రీ దూడ రాములు కోశాధికారిగా, మరో ఏడుగురు సభ్యులతో కమిటీ ఎన్నుకోబడింది.

ఈనెల 19, 20 తేదీలలో జరుగనున్న ప్రదేశ్ మహాసభలకు శ్రీయుతులు వరదా బ్రహ్మానందం, గుండాల సూర్యారావు ఎం. సంకెటి అప్పారావులను ప్రతినిధులుగా ఎన్నుకున్నారు. (వి. వి.)

ప్రదేశ్ హిందీ ప్రచార మహాసభలు

ఏలూరు, డిసెంబరు 16

క్రమక్రమాభివృద్ధితో సంబంధమూ, అనుభవమూ లేని తనకు మార్కెటింగ్ మంత్రిగా నియమించారని, అలాగే హిందీ భాష రానట్టి తెలిసి తనను హిందీ మహాసభలను ప్రారంభించమని హిందీ ప్రచార సభల ఆహ్వానం, వారు కోరారని, అయినా హిందీభాష తెలియని వాళ్ళే ఎక్కువ ఆసక్తితో దాని వ్యాప్తికి తోడ్పడాలని ప్రదేశ్ హిందీ ప్రచార మహాసభలను ప్రారంభిస్తూ మార్కెటింగ్ మంత్రి శ్రీ మూర్తిరాజు అన్నారు.

ప్రదేశ్ హిందీ ప్రచార మహాసభలు ఏలూరులో యిటీవల జరిగాయి. అఖిలభారత హిందీ సంస్థా సంఘ్ అధ్యక్షులు శ్రీ బాబూరావ్ గారు శరణ్ సిన్హా అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కీర్తి బ్రహ్మయ్య ప్రతినిధులకు, ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

భారతీయ సంస్కృతి, దేశ నాయకుల ప్రాశస్త్యాన్ని భాషా తత్వాన్ని గూర్చి శ్రీ గంగాశరణ్ సిన్హా ప్రసంగించారు.

మంత్రి శ్రీ మూర్తిరాజు మాట్లాడుతూ పలు రాష్ట్రాలు, భాషలు వున్నచోట అందరికీ తెలిసిన సామాన్య భాష అంటూ ఒకటి వుండాలని, అందుకు మన దేశంలో హిందీయే తగిన భాషయని, దాని వ్యాప్తికి కృషి చేస్తానని అన్నారు.

తెలుగుభాష అక్కరలేదంటూ విద్యార్థులు సమ్మె చేయటం అనుచితమన్నారు.

కవి సమ్మేళనం

తర్వాత జరిగిన కవి సమ్మేళనానికి డా॥ సి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ దాశరథి కవి సమ్మేళనాన్ని ప్రారంభించారు. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత కవులు సమ్మేళనంలో పాల్గొని తమ రచనలు చదివి వినిపించారు.

హిందీ వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థి, విద్యార్థినులను ఆహ్వాన సంఘం సన్మానించింది.

పోరంకిలో ఆటల పోటీలు

సంక్రాంతి సందర్భంగా

విజయవాడ, డిసెంబరు 16

విజయవాడ తాలూకా పోరంకి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువజన సంఘం ఆధ్వర్యాన ఆటల పోటీలు నిర్వహింపబడ్డాయి.

పోటీలు కృష్ణా, గుంటూరు జిల్లాలకు పరిమితమౌతాయి. ఈ సందర్భంలో బాల్ బాడ్మింటన్, చెడుగుడు జాతీయాలు, ఏడు యున్నాయి. పోటీల నిర్వహించబడే ఇవరాలకు కార్యదర్శి యువజన సంఘం, పోరంకి, విజయవాడ తాలూకాకు రాసి తెలుసుకోవచ్చును.

కొత్తగూడెం యువజన సంఘ కార్యవర్గం ఎన్నిక

కొత్తగూడెం, డిసెంబరు 16

కొత్తగూడెం పట్టణ యువజన సమాఖ్య సర్వసభ్య సమావేశం యీనెల 14 వ తేదీన శ్రీ షేక్ ఇమాం ప్రజల సమ్మాన్నిస్తున్న సమితి కోశాధికారి అధ్యక్షతన జరిగింది.

ప్రదేశ్ యువజన సమాఖ్య మహాసభ నిర్ణయాలను షేక్ యిమాం వివరించి యువజన సంఘాన్ని పటిష్ఠపరచం చేయడానికి కృషిచెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పట్టణ యువజన సమాఖ్య దళ్ యుకార్యదర్శి శ్రీ మల్లేశ్ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు.

శ్రీయుతులు షేక్ ఇమాం కార్యదర్శిగా, ఎన్. నారాయణ సహాయ కార్యదర్శిగా, సరికే రోషం అర్జన్ జింగ్ కార్యదర్శిగా, అయిలయ్య కోశాధికారిగా, మరో 8 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మహాసభ దేశరక్షణ కృషికి తమ అండదండలను తెలియ చేస్తూ తీర్మానించింది.

విజయవాడ మున్సిపల్ కమిషనర్‌తో చర్చలు

తాత్కాలిక టీచర్ల సమస్యపై

విజయవాడ, డిసెంబరు 16

తాత్కాలిక ఉపాధ్యాయుల సమస్యపై ఈ నెల 14 న విజయవాడ మున్సిపల్ కమిషనర్‌తో ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) ప్రధాన కార్యదర్శి శ్రీ విజయరామరాజు సంభాషణలు జరిపారు.

విజయవాడ మున్సిపాలిటీలో ఇదివరకు పని చేసిన ఉపాధ్యాయులు నిరాహార దీక్ష చేస్తుండగా, సీనియారిటీ జాబితాను తయారు చేసే అపాయింట్‌మెంటు కమిటీ ముందుపెట్టి నియామకాలు జరుపగలమని కమిషనర్ స్పష్టమైన వాగ్దానం చేసిన అనంతరం దీక్షను విరమించారు.

కాని యిటీవల జరిగిన అపాయింట్‌మెంటు కమిటీలో యీ సమస్యను ఎజెండాలో చేర్చలేదు.

నెల జరిగిన యీ సమస్య ఎజెండాకు రాలేదని శ్రీ విజయరామరాజు కమిషనర్‌కు చెప్పారు. ఉపాధ్యాయులేకాక, 1965 ఏప్రిల్ 1 తర్వాత పనిచేసిన ఇతర ఉద్యోగుల జాబితా కూడా కమిటీముందు పెట్టాల్సి వుందని, ఆ జాబితా యింకా తయారు కాలేదని, పైగా రిజర్వ్ పోస్టులు భర్తీచేయవద్దని ఉత్తర్వు యిచ్చినట్లు తెలియరాలేదని కమిషనర్ అన్నారు.

పోస్టులులేకపోయినా జాబితాను కమిటీలో పెట్టి, రెగ్యులరైజ్ చేసే కార్యక్రమాన్ని త్వరితం చేయమని శ్రీ విజయరామరాజు డిమాండ్ చేశారు.

అలాగే చేయగలనని కమిషనర్ అన్నారు. ఈ సమస్యపై ఒక లేఖ కూడా శ్రీ రాజు ఫెడరేషన్ పక్షాన కమిషనర్‌కు పంపారు.

మెట్రిక్ తప్పినవారికి పరీక్షలు

తిరుపతి, డిసెంబరు 17

ఎస్. ఎస్. ఎల్. సి. స్థాయిలో మెట్రిక్ తప్పిన విద్యార్థుల సౌకర్యార్థం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారు 1972 మార్చి-ఏప్రిల్, 1972 సెప్టెంబరు, అక్టోబరులో పరీక్షలు నిర్వహిస్తారు.

1969 సంవత్సరం సిలబస్, పుస్తకాలపైనే యీ పరీక్షలు జరుగుతాయి.

రేడియో

ఆదివారం డిసెంబరు 19

శక 1893 అగ్రహాయన 28

విజయవాడ

ఉదయం: 5.55 వందేమాతరం, తిరుప్పావై పఠనం, ప్రసార విశేషాలు: 6.02 ఆం. వా: 6.04 భక్తిరంజని - అధ్యాత్మ రామాయణ కీర్తనలు: 6.40 సూక్తి ముక్తావళి. 6.45 పొలం పనులు: 6.55 క్లారినెట్: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమవిశేషాలు: 7.05 తె. వా. 7.15 సంగీత శిక్షణ - వీణ యుగళం: 7.30 అమరవాణి: 7.45 హిందీ పాఠము: 8.00 హిం. వా: 8.10 ఆం. వా: 8.20 బొమ్మరిల్లు. 9.00 హిం వా. 9.02 ఆం. వా: 9.04 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్ర తరంగిణి: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 పనిడి పండుటు; 1.20 చిత్ర తరంగిణి: 1.30 రంగవల్లి: 1.50 వాతావరణమూలన: 2.00 ఆం. వా: 2.10 ఎస్. రంగనాయకమ్మ: 3.10 నాటిక - హై. రిలే: 4.10 ప్రసార సమాప్తి

సాయంత్రం: 5.30 హైదరాబాద్ రిలే: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వెంకన్నకాపురం- బుర్రకథ: 6.25 వ్యవసాయదారులకు: 6.30 వెంకన్న కాపురం- బుర్రకథ: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమ విశేషాలు: 7.05 తె. వా: 7.15 ఎంపిక సంగీతం: 7.45 యువవాణి: 8.30 సరదా పనోటిని - సమస్యాపూరణం: 8.45 హిం వా: 9.00 ఆం. వా: 9.15 లలితసంగీతం: 9.30 సంగీతోత్సవం: 11.00 జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

ఉదయం: 6.00 వందేమాతరం, 6.02 ఆం. వా: 6.05 మంగళధ్వని, కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 సూక్తి ముక్తావళి: 6.45 శారదా శ్రీనివాసన్ గానం: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 అమరవాణి: 7.45 లలిత సంగీతం: 8.00 హిం. వా: 8.10 ఆం. వా: 8.20 స్తుతిమాల: 8.30 వీణ, పేణువు వయొలిన్: 9.30 చిత్రమాలిక: 10.00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 వాద్యగోష్ఠి: 1.30 రంగవల్లి: 1.50 వాతావరణ సూచన: 2.00 ఆం. వా: 2.10 బాలానందం: 3.02 ఆం. వా: 3.04 వివిధ సంగీతం: 3.10 గడ్డిపూలు: అఖిల భారత నాటిక: 4.10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 శారదా శ్రీనివాసన్: 5.55 ప్రసార విశేషాలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా: 6.25 వ్యవసాయ దారులకు: 6.30 గ్రామసీమలు: 7.00 అనగ అనగా - కథానిక: 7.05 తె. వా: 7.15 ఇల్లూ వాకిలి: 7.30 చిత్రసీమ: 8.00 పుస్తక పరిచయం: 8.10 నేమాసపాట: 8.14 చిత్రసీమ: 8.30 సమస్యాపూరణం: 8.45 లలిత సంగీతం: 8.45 హిం. వా (కదన సమాచారం): 9.00 ఆం. వా: 9.15 చిత్రసీమ: 9.30 సంగీతోత్సవం: 11.00 జన గణ మన, ప్రసార సమాప్తి.

విశాలాంధ్ర

1971 డిసెంబరు 18 శనివారం

ప్రజా యుద్ధ విజయం

బంగ్లాదేశ్ సంపూర్ణంగా విముక్తమైంది. పాక్ సేనాని నియాజీ బేషరతుగా లొంగిపోయాడు. భారత దళాలు ముక్తి సేన ఢాకా నగరాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి.

13 రోజులలో ఈ అద్భుత విజయాన్ని సాధించిన భారత సేనకు జేజేలు.

శత్రు సైన్యాలను చికాకుపరుస్తూ, గెరిల్లా దాడులు చేస్తూ ఈ విజయాన్ని సుకరం చేసిన ముక్తివాహినికి అభినందనలు.

పాకిస్తాన్‌పై భారతసేన ఆధిక్యత ఈ యుద్ధంలో స్పష్టంగా నిరూపితమైంది. మొదటి రెండు రోజులలోనే బంగ్లాదేశ్‌లోని పాక్ విమాన బలగం అంతా ధ్వంసమైంది. భారత నౌకాదళం విజృంభించి చిట్టగాంగ్‌తో సహా, బంగ్లాదేశ్‌లోని రేవులన్నిటినీ ధ్వంసం చేసింది. పాక్ నౌకలను, పడవలను, గన్ బోట్లను వందల సంఖ్యలో ముంచివేసింది. పశ్చిమ పాకిస్తాన్-బంగ్లాదేశ్‌ల మధ్య రాకపోకలన్నీ ధ్వంసమైనాయి. పారిపోవటానికి గల మార్గాలన్నీ బందైనాయి. లొంగిపోవటం మినహా గత్యంతరం లేదని పాక్ సేన గుర్తించక తప్పలేదు.

భారత్ సేన బంగ్లాదేశ్‌లో విముక్తి సేన. తొమ్మిది నెలలగా యాహ్యా నిరంకుశత్వంలో నానాబాధలు పడుతూ, ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని రోజులు గడుపుతున్న బంగ్లాదేశ్ ప్రజలు భారత సేనకు హర్షాతిరేకంతో ప్రతిచోట స్వాగత మిచ్చారు. విముక్తి పోరాటానికి అండదండగా తాము పోరాడుతున్నామనే చైతన్యంతో భారత సేన ముందుకు సాగింది

పశ్చిమ రంగంలో పాక్ టాంకు బలగం గణనీయంగా ధ్వంసమైంది. తాజాగా జరిగిన షకర్‌గర్ పోరాటంలో 45 పాటన్ టాంకులు నాశనమయ్యాయి. కరాచీ రేవుపై పదే పదే మన నౌకాదళం దాడిచేసి దగ్ధపటలం చేసింది. మనపై నిరంతరం కాలు దువ్వే పాక్ సైనిక యంత్రాంగ పాటవం ధ్వంసమైంది.

బంగ్లాదేశ్ విముక్తి, పాక్ యుద్ధ యంత్రాంగ విధ్వంసం రెండూ పూర్తి కావటంతో మన రెండు లక్ష్యాలు నెరవేరాయి. ఇక జన నష్టం అనవసరం కనుకనే పశ్చిమ రంగంలో సైతం ఏకపక్షంగా కాల్పుల విరమణకు భారత్ నిర్ణయించింది,

వీలైనంత తక్కువ ప్రాణ నష్టంతో యుద్ధాన్ని ముగించాలని మన లక్ష్యం. కనుకనే లొంగిపోవలసిందిగా శత్రుసేనలకు పదే పదే హెచ్చరిక చేయటం, వారికి వ్యవధి నివ్వటం, సైనిక దళాలతో ముఖాముఖి ఘర్షణ కాక, చక్రబంధంలో వారిని యిరికించటం మొదలైన చర్యలన్నీ భారత సైన్యం చేపట్టింది.

ఈ వైఖరిని తమ ప్రయోజనాలకు వాడుకోవాలని పాక్ సేనలు, అమెరికా ఐ. రా. స. అధికారులు యత్నించినమాట నిజం. ఐ. రా. స. సిబ్బంది చేరవేత అని, విదేశీయుల తరలింపు అని, ఏవో సాకులతో, మన సేనల పురోగమనాన్ని మందగింపచేయటానికి, విమాన దాడులను ఆపటానికి ప్రయత్నించారు. వారి కుయుక్తులు తెలిసి కూడా భారత సేన ఇందుకు అంగీకరించింది. ఇందువలన రెండు మూడు రోజులు ఢాకా పతనం ఆలస్యం అయినప్పటికీ శత్రువులపట్ల భారత సేన దాక్షిణ్యభావం బోధపడ్డది. మన నైతిక ప్రతిష్ట పెరిగింది.

పాక్ సైనిక పతనాన్ని నిరోధించటానికి అమెరికా చేయగలిగిందంతా చేసింది. భద్రతాసంఘం పేరుతో ఆదేశక తీర్మానాన్ని చేయించాలని ప్రయత్నించింది. ఈ కుట్ర సోవియట్ వీటో ఫలితంగా వమ్మైంది.

ఆ పిమ్మట హడావడిగా సప్తమ నౌకాదళాన్ని అమెరికా బంగాళాఖాతానికి తరలించింది. దాంతో భారత ప్రజలు, ప్రభుత్వం భయభ్రాంతులౌతారని అమెరికా పాపం ఆశపడ్డది. అమెరికా నౌకాదళ కదలికతోపాటు, ఉత్తరాన హిమాలయాల అవతల చైనా పదాతిసేనలు, అటూ ఇటూ కదలుతూ మేమూ ఉన్నామని అనిపించాయి.

అమెరికా, చైనాల కుట్రలు, బెదిరింపులూ ఏవీ పని చేయలేదు. అనుకున్న పథకం ప్రకారం భారత్ సేన విజయం సాధించింది.

భారతసేన సాధించిన విజయం కేవలం పాక్ సేనలపైన మాత్రమే విజయం కాదు. అమెరికా కుట్రలకిది ఘోరపరాజయం చైనా ఎత్తుగడలకిది ఓటమి

అమెరికా, చైనాల ఆర్భాటాలకన్నిటికీ, ఎప్పటికప్పటికీ అడ్డువేస్తూ సోవియట్ యూనియన్ నిరంతరం బంగ్లాదేశ్ పోరాటాన్ని కంటికి పాపలా కాపాడింది.

భద్రతాసంఘంలో వీటో ప్రయోగాలు, విదేశాలేవీ జోక్యం చేసుకోరాదనుమా అని కొసిగిన్, బ్రెజ్నెవ్, పొద్గోర్నీల హెచ్చరికలు, అమెరికా సప్తమ నౌకాదళ కదలికకు ప్రతిగా సోవియట్ యుద్ధనౌకల సంచలనం - ఇవన్నీ కూడా బంగ్లాదేశ్ విముక్తికి, భారతసేనల విజయానికి ఎనలేని సహాయం చేశాయి.

తొమ్మిది నెలలుగా బంగ్లాదేశ్‌లో సాగిన హత్యాకాండ ముగిసింది. భారతదేశానికి పారిపోయి వచ్చిన కోటిమంది శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. యాహ్యా కసాయి కత్తికి బలిఐన పదిలక్షలమంది బంగ్లా పౌరుల రక్తతర్పణతో పునీతమైన నవబంగ్లాదేశ్ అవతరించింది. బంగ బంధు ముజిబుర్ రహిమాన్ కలలు ఫలించాయి.

ముజిబుర్ విడుదల, బంగ్లాదేశ్ ప్రభుత్వం ఢాకాకు తరలింపు-ఇవే తరువాయి.

భారత్‌కు అమెరికా "ఆర్థిక సహాయం": నయా వలసవాద కుట్రలో భాగం (2)

భారత దేశానికి అమెరికా చేస్తున్న "ఆర్థిక సహాయం" మొత్తంలో 35 శాతం వరకు పి. యల్. 480 ఒప్పందాలకు చెందినది. దీని నిధులు భారత్‌లో రు. 2,240 కోట్లవరకు ఉన్నవి. 1970 నాటి వరకు పి. యల్. 480 కార్యక్రమం క్రింద అమెరికా ప్రభుత్వంతో భారతదేశం 16 ఒప్పందాలు చేసుకుంది.

అమెరికాలో గుట్టలుగా పేరుకపోతున్న మిగులు వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలను విడుదల చేసేందుకు పి. యల్. 480, మరియు 635 అనే చట్టాలను అమెరికా చేసింది ఈ చట్టం పరిధిలో ఈ అదనపు వ్యవసాయ ఉత్పత్తులను ఎలాగైనా విడుదల అయ్యేలా చూడాలని, దానిపై వచ్చే నిధులతో ఆయా దేశాలలో కీలక ముడిసరుకు కొనుగోలు చేయటం, అమెరికా సిబ్బంది ఖర్చులకు ఇతర దేశాలలో అమెరికా ఆర్థిక విస్తరణను ఉపయోగించుకోవచ్చునని స్పష్టంగా ఉంది. కనుక, ఇది 'సహాయం' అనే దానికంటే లాభసాటి వాణిజ్య బేరం నయావలస విధానాలకు సోపానం అంటే సరిపోతుంది.

"ఈ నిధులద్వారా రెండు డజన్ల దేశాలపై అమెరికా ప్రభుత్వం కంట్రోలు చేసే అధికారం నాకు స్పష్టంగా కనబడుతున్నది" అని పి. యల్ 480 మొదటి ముసాయిదా పేర్కొన్నారు.

ఈ అదనపు వ్యవసాయోత్పత్తుల నిల్వల అమ్మకంపై వచ్చే మొత్తంలో 80 శాతం నిధిని రూపాయల రూపంలో ఋణంగా భారత ప్రభుత్వానికి అమెరికా ఇస్తున్నది, ఆ విధంగా భారతదేశ వనరులను "శాంతి కొరకు ఆహారం" అనే కార్యక్రమం క్రింద కొల్లగొట్టుకున్నది. ఆ విధంగా అమెరికాలో గిట్టుబాటు ధర లేని చెల్లని నిల్వలను ఈ దేశాలలో విడుదలచేసి లాభం గడించటం దీని లక్ష్యం.

పి.ఎల్. 480 నిధులు

ఈ ఒప్పందం క్రింద 50 శాతం వరకు అమెరికా నౌకల ద్వారా దిగుమతి కావాలి, దీనికి అయ్యే ఖర్చును డాలర్లలో భారత ప్రభుత్వం చెల్లించాలి, ఆ విధంగా అమెరికా రవాణా వ్యాపారానికి అపార లాభాలు సమకూరుతున్నాయి.

పి. ఎల్. నిధుల ఋణాలు, గ్రాంట్లు పోను మిగిలిన మొత్తం రు 180 కోట్లు, రూపాయి నిధుల జాబితా మరో రు 600 కోట్లు (అసలు, వడ్డీలు చెల్లించిన నిధి) అమెరికా అధీనంలో ఉన్నది. ఇదంతా లాభమే ఇవి రోజురోజుకీ పెరిగిపోతున్నవి.

దీనితోపాటు అమెరికా చేపట్టే వడ్డీవ్యాపారస్తుని పద్ధతి పరిశీలించదగింది ఉదాహరణకు పి.ఎల్ 480నిధుల క్రింద జపానులో ఎరువుల ఆ దేశపు నాణెంలో కొని తిరిగి వాటిని భారతదేశంలో రూపాయలలో అమ్మటం. చేస్తున్నది. ఈ విధంగా త్రిముఖ వాణిజ్యంలో కూడా అమెరికా పెద్ద మొత్తాలలో లాభాలను గడిస్తున్నది.

భారత దేశంలోని పి. ఎల్. 480 నిధులను బర్మా, నేపాల్‌లాంటి దేశాలకు ఋణాలు అమెరికా యివ్వటం ద్వారా ఒక విష వలయాన్ని సృష్టిస్తున్నది. యీ రూపాయి నిధుల ద్వారా, భారత్, నేపాల్, బర్మా, పాకిస్తాన్, సింహళం దేశాలను తన చెప్పుచేతుల్లో ఉంచుకునేందుకు అమెరికా సామ్రాజ్యవాదం ప్రయత్నిస్తున్న విషయం బహిరంగ రహస్యం.

పి. ఎల్. 480 ఒప్పందం క్రింద 18 శాతం నిధిని అమెరికా రాయబార కార్యాలయం ఇష్టానుసారంగా ఖర్చు చేయవచ్చు. నేటికి ఈ మొత్తం దాదాపు రు. 400 కోట్ల వరకు ఉంది. భారతదేశంలో అమెరికా గూఢచారిశాఖ తన కార్యకలాపాలకు యీ నిధులను వినియోగిస్తున్నది. భారతదేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులకు, పార్టీలకు యీ నిధి నుండి పెద్ద మొత్తాలలో సహాయం చేస్తున్నారు. ఆ విధంగా విచ్ఛిన్న కార్యక్రమాలను సాగిస్తున్నది.

పి.ఎల్. 480ని కూలీ అనే సవరణ క్రింద రూపాయి నిధులలోని 25 శాతం ఈ దేశంలోని అమెరికా సంస్థలకు కంపెనీలకు, లేదా వాటికి అనుబంధంగా ఉన్న దేశీయ సంస్థలకు కేటాయించారు.

ఈ నిధులు అమెరికా ఎగుమతి, దిగుమతి బ్యాంకు అధీనంలో ఉంటాయి. ఈ మొత్తం రు. 150 కోట్లు భారతదేశంలోని గుత్తాధిపతులకు ఈ నిధిని 6 శాతం వడ్డీకో ఋణంగా ఇస్తున్నారు.

ఇక ప్రచార యంత్రాంగానికి ఈ నిధులలో ఎంత ఖర్చుపెట్టుతున్నారో వేరే చెప్పనవసరంలేదు.

శ్రీ ఈడ్పుగంటి నాగేశ్వరరావు

అవిధంగా పి. ఎల్. 480 నిధులతో భారతదేశంలో ఒక పోటీ ద్రవ్యనిధానాన్ని అమెరికా సృష్టించింది.

ఎగుమతి దిగుమతి బ్యాంకు ద్వారా దోపిడీ

"అభివృద్ధి ఋణనిధి" "ఎగుమతిదిగుమతి బ్యాంకు" సంస్థలు ఇచ్చే ఆర్థిక సహాయంతో అమెరికాలో ఉత్పత్తయిన సరకు మాత్రమే భారతదేశం కొనుగోలు చేయాలి. అంటే షరతులతో కూడినదన్న మాట.

సుప్రసిద్ధ భారతీయ ఆర్థికవేత్త మాథ్యూకురియన్ అంచనా ప్రకారం 1955-58 సంవత్సరంలో అమెరికా [illegible] యంత్రపరికరాలు ధర, ముడిసరకు ధర మిగిలిన దేశాలకంటే 25 నుండి 50 శాతంవరకు ఎక్కువ ఉంది

అంతర్జాతీయ మార్కెటుధర అమెరికా సరకుల ధర మధ్య వ్యత్యాసం ఇంత ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ "సహాయం" ఒప్పందం క్రింద ఆ సరకునే మనం కొనుగోలు చేయాలి, అంటే తక్కువ రేటుకు సరకు కొనుగోలుచేసే అవకాశాన్ని మనం కోల్పోతాం. అమెరికా తన అదనపు సరకును, అధిక లాభాలకు ఈ విధంగానే 'సహాయం' పేరిట విక్రయిస్తున్నది.

భారతదేశానికి సహాయం చేసే అమెరికా సంస్థలన్నీ అధికవడ్డీని గుంజుతున్నాయి. వడ్డీరేటు 6 శాతం నుండి 10 శాతం వరకు ఉంది. సోషలిస్టుదేశాల వడ్డీ 2½ శాతం అనేది గమనించాలి. కనుక "సహాయ కార్యక్రమ"మనేది పరోక్షంగా అమెరికా గుత్తాధిపతులకు మాత్రమే తోడ్పడుతుందనేది విస్పష్టం. ఈ అధిక వడ్డీలు దేశ జీవనాడులను క్రుంగదీస్తున్నవి.

సాంకేతిక సహకార కార్యక్రమం భారతదేశం సాంకేతిక విజ్ఞానానికి ఎంత అవరోధంగా ఉందో అనేక సందర్భాలలో బహిర్గతమయింది. ఒక ఉదాహరణనే చూదాం.

"రూర్కెలా, నామ్‌రూప్, గోరక్‌పూర్, దుర్గాపూర్ పరిశ్రమల నిర్మాణంలో సాంకేతిక అనుభవం గడించిన భారత ఫెర్టిలైజర్ కార్పొరేషన్ తాను ట్రాంబే కార్పొరేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి, డిజైన్‌కు బాధ్యత తీసుకోగలనని ప్రతిపాదించింది. యీ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం చేస్తున్న అమెరికా బృందం యీ ప్రతిపాదనతో ఏకీభవించక, తమకు యీబాధ్యత అప్పగించాలని పట్టు పట్టింది "

(నేషనల్ హెరాల్డు 1963 జూన్ 28 టి ఎన్. సింగ్ వ్యాసం)

డిజైనులోను, నిర్మాణంలోను తమ పాత్ర ఉండాలనేదే అమెరికా పథకం. మనదేశ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరగటానికి, ఇది అవరోధం. పైగా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడ మనం కొంత కోల్పోవలసి వస్తుంది బొకారో విషయంలో కూడ అమెరికా ఈ విషయంపైనే పట్టుబట్టిన విషయం మనకు తెలుసు

ఋణాలు చెల్లింపు

1970 - 71 లో జరిగిన సహాయ ఒప్పందాల క్రింద మనం భవిష్యత్తులో చెల్లించవలసిన విదేశ మారక ద్రవ్యం రు. 437 కోట్లు. ఇదే కాలంలో గతంలో చేసుకున్న సహాయక ఒప్పందాలకు చెల్లించవలసినది విదేశ మారక ద్రవ్యం రు. 435 కోట్లు.

ఇక సహాయం ద్వారా మిగిలేందేమిటి?

అంటే పుచ్చుకుంటున్న 'సహాయం' ఇచ్చుకుంటున్న ఋణాలకు సరిపోయింది. 1971 ఏప్రిల్ నాటికి అమెరికాకు భారతదేశం విదేశమారకంలో చెల్లించవలసిన ఋణం రు. 2,238 కోట్లు. ఇదికాక ప్రపంచ బ్యాంకుకు మరికొంత విదేశ ద్రవ్య మొత్తం చెల్లించాలి. సోషలిస్టుదేశాలు ఇస్తున్న ఋణాలను మనం రూపాయలలోనే చెల్లిస్తున్నాం. సోషలిస్టు దేశాలతో వాణిజ్యం కూడా రూపాయలలోను అంటే వస్తు మార్పిడి ద్వారా జరుగుతున్నదనేది మనం గమనించాలి.

అమెరికాతో మనం చేస్తున్న వాణిజ్య లోటు సంవత్సరానికి రు. 400 కోట్లవరకు ఉంది. ఇప్పుడు దిగుమతులపై 10 శాతం సర్‌ఛార్జి విధించటంతో పరిస్థితి మరింత విషమించింది. సామ్రాజ్యవాదుల మీద ఆధారపడిన ఫలితం ఇది.

ఇకపోతే చెస్టర్ బౌల్స్ పేర్కొన్న అమెరికా శాంతి దళం కార్యక్రమం, కేర్ వగైరా సంస్థల కార్యకలాపాలు వీటన్నింటికోసం సి. ఐ. ఏ. ద్వారా ఉన్న దన్ను విషయం, దానిపై చెలరేగిన ఆందోళన అందరికీ తెలిసిన విషయమే. అమెరికా పాఠ్య గ్రంథాల కుంభకోణం సరేసరి, అదొక గాథ.

విదేశీ పెట్టుబడుల ద్వారా దోపిడీ

భారతదేశంలో అమెరికా విదేశీ పెట్టుబడుల దోపిడీ ఎంత దారుణంగా ఉందో నూనె కంపెనీల వ్యవహారాలను పరిశీలిస్తే తేలిగ్గా స్పష్టమవుతుంది.

బర్మాషెల్, కాల్‌టెక్స్ ఎస్సో కంపెనీలు పెట్టిన

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్ర పేపరు మిల్లు కార్మికుల విజయం

వర్కర్స్ యూనియన్‌కు, మేనేజిమెంటుకు మధ్య ఒప్పందం ఫలితంగా కార్మికుల వేతనాలు పెరుగుదల

రాజమండ్రి, డిసెంబరు 16

రాజమండ్రిలో ఈ నెల 8, 9 తేదీలలో జిల్లా లేబరు ఆఫీసులో ఏర్పాటు చేయబడిన జాయింట్ సమావేశంలో ఆంధ్ర పేపరుమిల్లు వర్కర్స్ యూనియన్‌కు, మేనేజిమెంటుకు మధ్య ఒప్పందం కుదిరిన ఫలితంగా 1200 మంది కార్మికులు తమ వేతనాలు పెంచుకోగలిగారు.

ఆంధ్ర పేపరు మిల్లు వర్కర్స్ యూనియన్ కాంట్రాక్టు కార్మికుల కోర్కెలపై కాంట్రాక్టర్లకు, మిల్లు మేనేజిమెంటుకు అక్టోబరు 29 న సమ్మె నోటీసు యిస్తూ వారి కోర్కెలు నవంబరు 7 వ తేదీ లోగా పరిష్కరించకపోతే 8 వ తేదీన గాని, ఆ తర్వాత గాని సమ్మె చేయవలసి వుంటుందని తెలియజేయడం జరిగింది.

వారి కోర్కెలపై మొదట జిల్లా లేబరు ఆఫీసరు, విశాఖపట్నం రీజనల్ అసిస్టెంటు లేబరు కమిషనరు జరిపిన జాయింట్ సమావేశాలు విఫలమయ్యాయి. నవంబరు 29వ తేదీన జాయింటు సమావేశాన్ని లేబరు కమిషనరు హైదరాబాద్‌లో ఏర్పాటు చేయటం జరిగింది. డిసెంబరు 1 వ తేదీవరకు చర్చలు జరిగాయి. సమావేశం వాయిదా పడింది. తిరిగి సమావేశం 8 వ తేదీ రాజమండ్రిలో జరిగింది. 8, 9 తేదీలలో చర్చలు జరిగిన అనంతరం పై అంగీకారం కుదిరింది, అంగీకారంపై యిరుపక్షాలవారు సంతకాలు చేశారు

ప్రస్తుతం ఆడవారికి రు. 1.75 నుండి రు. 2.50 వరకు మగవారికి రు. 2 నుండి రు. 3.50 వరకు రోజు వేతనం యిస్తున్నారు. ఈ ఒప్పందంప్రకారం డిసెంబరు 1 నుండి స్త్రీలకు రు. 3.50 పైసలు, మగవారికి రు. 4 లు యిస్తారు.

పీసు రేటుమీద పనిచేసేవారికి, వారు 8 గంటలలో ఎంత పనిచేయగలరు? ఎంత గిట్టుబాటు అవుతుంది? పరిశీలించిన తర్వాత రేటు నిర్ణయిస్తారు, పరిశీలనలో తక్కువ వస్తుందని తేలితే వారికి రు. 3.50 పైసలు, రు. 4 లు వేతనంగా నిర్ణయిస్తారు.

వీరి కూలిరేటు కూడ డిసెంబరు 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది. ఈ పరిశీలన చేసే కమిటీలో ఒక మేనేజిమెంటు ప్రతినిధి, ఒక యూనియన్ ప్రతినిధి ఒక ఇంజనీరు, జిల్లా లేబరుఆఫీసరు వుంటారు.

కంట్రాక్టు లేబరు చట్టం అమలు జరిగే లోపల ప్రస్తుతంవున్న పనివారల సర్వీసులలో వారికి నష్టంకలిగే విధంగా ఏ విధమైన మార్పులు చేయకూడదు.

పనివారిని కంట్రాక్టరు ప్రస్తుత సంఖ్యగాకుండా క్రొత్తవారినికూడా నియమించవచ్చును. పని తగ్గితే సీనియారిటీని దృష్టిలో పెట్టుకొని సర్దుబాటు చేసుకోవచ్చును.

1972 జనవరి 1 వ తేదీనుండి పనివారికి సర్వీసు కార్డులను యివ్వాలని, కార్మిక చట్టాలను అమలు జరపాలని నిర్ణయించారు.

ఈ ఒప్పందం 1972 డిసెంబరు 1 వ తేదీ వరకు అమలులో వుంటుంది, అయితే ఈ ఒప్పందం ప్రకారం పర్మినెంటు కార్మికులతోపాటుగానే వీరి సమస్యలు కూడా పరిశీలించబడ్తాయి.

ఈ జాయింటు సమావేశంలో జరిగిన చర్చలలో యూనియన్ తరపున అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు ప్రభాకర చౌదరి, ఎ. వి. రమణయ్య పాల్గొన్నారు.

బాలాజీదాసుకు పరాభవం

కాంట్రాక్టు కార్మిక సమస్యలపై ఆందోళన జరుగుతూవున్నసమయంలో మార్క్సిస్టు పార్టీనాయకుడు శ్రీ బాలాజీదాసు ఐక్య కార్యాచరణ కమిటీ కావాలని కార్మికులను రెచ్చగొట్టి, చర్చల అనంతరంఒప్పందంపై సంతకాలు చేయటంతో తానుకూడ భాగస్వామియై పేపరు మిలు కార్మికులలో తన ఉనికిని నిలబెట్టుకోటానికి ప్రయత్నించాడు. కార్మికులు దాన్ని త్రిప్పి కొట్టటంతో వర్కర్సు యూనియన్‌పైన, నాయకత్వంపైన అనేక నిందలు వేశాడు. కార్మికులు తాము నిర్ణయించుకొన్న కోర్కెలను సాధించుకోవటంతో మార్క్సిస్టుపార్టీ నాయకుడు బాలాజీదాస్‌కు ఆయన అనుచరులకు పరాభవం తప్ప మరేమీ మిగల లేదు.

సోషలిస్టు శక్తులు అజేయమైనవి

శ్రీ దాసరి నాగభూషణరావు ఉద్ఘాటన

రాజమండ్రి, డిసెంబరు 16

"సోషలిస్టు కూటమినుండి చైనా చీలిపోయినా, సోషలిస్టు శక్తులు వియత్నాంను అజేయంగాచేశాయి" అని యిటీవల జరిగిన పట్టణ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు పేర్కొన్నారు.

డిసెంబరు 12 వ తేదీన జరిగిన యీ సమావేశానికి శ్రీ తానపల్లి వీరాస్వామి అధ్యక్షత వహించారు, పట్టణ సమితికార్యదర్శి శ్రీ ఎ. వి. రమణయ్య స్వాగతం చెప్పారు.

ఈ దశాబ్దంలో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు వచ్చినా - ఇది బలహీనపడలేదు. అయితే సామ్రాజ్యవాదులలో తీవ్ర సంక్షోభం, వైరుధ్యాలు పెరిగాయి. అంతేకాక అమెరికా ఆర్థిక వ్యవస్థలో సంక్షోభం ఏర్పడటం జరిగిందని శ్రీ దాసరి వివరించారు.

జాతీయ, అంతర్జాతీయ రంగంలో వచ్చిన మార్పులను మన విధానానికి ప్రాతిపదికగా రూపొందించుకోవాలని ఆయన వివరించారు. ఇందుకు భిన్నంగా మార్క్సిస్టు పార్టీ అంచనాలు కట్టడంతోనే దాని వైఫల్యం గోచరిస్తున్నదని చెప్పారు.

శ్రీ దాసరి దాదాపు మూడుగంటలపాటు జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపై నివేదిక యిచ్చారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ మృతికి సమావేశం సంతాపం వెలిబుచ్చింది పాక్ దురాక్రమణను త్రిప్పికొట్టి రెండు రంగాలలో పోరాడుతున్న భారత సైనికులకు సమావేశంఅభినందనలు తెలిపింది

నెల్లూరులో విద్యార్థి ఫెడరేషన్ సమావేశం

నెల్లూరు, డిసెంబరు 16

నెల్లూరు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం ఇటీవల నెల్లూరులో జరిగింది.

ఈ సమావేశంలో పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ బి. వి. చలం పాక్ దురాక్రమణ వెనుక గల ఉద్దేశాలను, బంగ్లాదేశ్ ప్రజల వీరోచిత పోరాటం మొదలగు విషయాలను గురించి వివరించారు

శ్రీ కోటమరాజు మృతి

చల్లపల్లి, డిసెంబరు 16

కృష్ణాజిల్లా దివితాలూకా మంగళాపురంలో శ్రీ బాలగోపాల కోటమరాజు గత నెల 24వ తేదీన మృతిచెందారు.

1942 నుండి వీరు కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా వున్నారు. టీచర్‌గా పని చేస్తూ ఉద్యోగానికి రాజీనామాచేసి 1943-49 మధ్య పార్టీ హోల్‌టైమర్‌గా పనిచేశారు. ఆర్థిక బాధలవలన తిరిగి ఉద్యోగంలో చేరారు.

పార్టీ యెడల ఎప్పుడూ అచంచల విశ్వాసంతో వుండేవారు. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు. వీరి వయస్సు 70 సంవత్సరాలు.

వీరి మృతికి గ్రామ కమ్యూనిస్టు పార్టీ సంతాపం ప్రకటించింది.

కూచిపూడి గ్రామంలో పేదల పాకలు పీకివేత

(గ్రామపెత్తందార్లదుర్మార్గం; పోలీసులమద్దతు)

(విశాలాంధ్ర విలేకరి)

చల్లపల్లి, డిసెంబరు 16

దివి తాలూకా, కూచిపూడి గ్రామంలో శ్రీ గోపిశెట్టి పాండురంగారావు, మరో నలుగురు పేదలు ప్రభుత్వ గ్రామ కంఠం పోరంబోకులో యిళ్ళు వేసుకొని కొన్నాళ్ళుగా కాపురముంటున్నారు. అది గిట్టని గ్రామ పెత్తందార్లు ఈ నెల 7 న ఆ పేదలయిళ్ళు పీకించి ఆ కలపను అక్కడి నుండి తీసుకపోయారు.

ఈ పేదలు ఇళ్ల వేసుకొని కాపురముంటూ తాలూకా తహశీల్దారుకు తాము యిళ్ళు వేసుకొన్న స్థలాలకు పట్టా లివ్వండని అర్జీలు పెట్టుకున్నారు.

గ్రామ పెత్తందార్లు తహసీల్దారును, కూచిపూడి పోలీసుస్టేషన్ సబ్ యిన్‌స్పెక్టరును కలుసుకొని పాకలు పీకవేయించమని ఫిర్యాదు చేశారు.

తహశీల్దారు సర్వేయరును పంపి కొలిపించారు. స్వయంగా వచ్చి స్థలంలో వేసుకున్న పాకలు చూశారు. ప్రభుత్వ స్థలం ఆక్రమించుకున్నందుకు గ్రామ కరణం 'బి' మెమో బుక్ చేశారు. పేదల ఆక్రమణలో వున్న పాకలు పీకించి వేయుటకు యీ పెత్తందార్లు కాలు కాలిన పిల్లిలాగా తిరుగుతూ దండిగా చందాలు వేసుకొని ఎలాగయినా పాకలు పీకి వేయించేందుకు అనేక కుట్రలు సాగిస్తూ పోలీసుస్టేషన్ చుట్టూ తిరిగారు.

ఈ నెల 7 వ తేదీన గ్రామ సర్పంచ్ ఎలేశ్వరపు కనకదుర్గా ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ వేదాంతం సుబ్రహ్మణ్య శాస్త్రి, దేవాలయ ధర్మకర్త వేదాంతం పర్వతాలాయన శర్మ, బసవపూడి గ్రామ కరణం కొప్పూరి మాధవశర్మ, మరి కొందరిని కిరాయికి తీసుకొచ్చి దౌర్జన్యంగా పాకలు పీకి వేసి, ఆ కలపను అక్కడి నుండి తీసుకుపోయారు.

గ్రామ కంఠం పోరంబోకులో పాకలు వేసుకున్న పేదల అర్జీ తహశీల్దారు వద్ద విచారణలో వుండగా, ఆక్రమణ క్రింద ప్రభుత్వ రికార్డులో 'బి' మెమో బుక్ చేయబడి వుండగా, దానిపై గ్రామంలో ఎలాంటి అశాంతి పరిస్థితులు లేనప్పటికీ పోలీసువారు జోక్యంచేసుకొని పెత్తందార్ల దౌర్జన్యానికి మద్దతుగా దగ్గరుండి పాకలు పీకివేయించటం పట్ల, స్థానిక ప్రజలు అసహ్యించుకొంటున్నారు.

ఈ పెత్తందార్ల దౌర్జన్యం నుండి పేదలకు న్యాయం కలుగజేయాల్సిందిగా స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీ ఏరియా, శాఖా సమావేశాలు

కరీంనగర్, డిసెంబరు 14

కరీంనగర్ తాలూకాలోని చెంజర్ల ప్రాంత కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం ఈనెల 4 న శ్రీ బి. వైకుంఠం అధ్యక్షతన జరిగింది. 100 మంది సభ్యులు హాజరయ్యారు.

జిల్లా పార్టీ నాయకులు శ్రీ టి. అనంతరావు రాజకీయ రిపోర్టును యిచ్చారు. ఆ తర్వాత ఆయన కొచ్చిన్ మహాసభ నిర్ణయాలను వివరించారు.

జిల్లాసమితి కార్యదర్శి శ్రీ దేశిని మల్లయ్య నిర్మాణ రిపోర్టును యిచ్చారు.

తాలూకా వ్యవసాయసంఘ కార్యదర్శి శ్రీ రంగు రాజయ్య వ్యవసాయ కార్మిక సంఘానికి 4 వేల సభ్యత్వం చేర్పించాలని పిలుపు యిచ్చారు.

గిన్నెధారీ సర్కిల్ సర్వసభ్య సమావేశం

బెల్లంపల్లి, డిసెంబరు 11

ఆసిఫాబాదు తాలూకా గిన్నెధారీ గ్రామంలో గిన్నెధారీ సర్కిల్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సర్వసభ్య సమావేశం, గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం యీనెల 6వ తేదీన జరిగాయి.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ గంగారాం అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. సమావేశానికి శ్రీ దోఫీ అధ్యక్షత వహించారు.

తర్వాత, గంగారాం కొచ్చిన్ మహాసభ రాజకీయ, నిర్మాణ నివేదికలపై వివరించారు. తాలూకాలో నిర్వహించిన కార్యకలాపాలపై తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ పి. నర్సయ్య రిపోర్టు యిచ్చారు. గిన్నెధారీసర్కిల్‌కు ప్రస్తుతంవస్తున్న విశాలాంధ్ర కాక, మరో ఐదు విశాలాంధ్ర ప్రతికలు తెప్పించేందుకు నిర్ణయించారు.

కొయ్యూరు సమితి ఏరియా సమావేశం

కొయ్యూరు, డిసెంబరు 11

విశాఖజిల్లా, కొయ్యూరు సమితి ఏరియా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం ఈనెల 8 వ తేదీన తోటలూరు గ్రామంలో శ్రీ శ్యామ సన్యాసయ్య అధ్యక్షతన జరిగింది, జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గసభ్యులు శ్రీ మేకా సూరిబాబు కొచ్చిన్ మహాసభ తీర్మానాలను వివరించారు. బంగ్లాదేశ్‌ను గుర్తిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యను సమావేశం ఏకగ్రీవంగా సమర్థించింది.

దేశరక్షణకు పోరాడుతున్న సైనికులకు ఆర్థిక సహాయం చేయవలసిన ఆవశ్యకతను సమావేశం గుర్తించి కార్యక్రమాన్ని రూపొందించింది,

పార్టీ సభ్యత్వం డిసెంబరులోగా పూర్తి చేయాలనీ, వ్యవసాయ కార్మిక సంఘ, రైతు సంఘ సభ్యత్వ రుసుం ప్రాంతాలవారీగా వసూలు చేయాలని నిర్ణయం చేయబడింది.

సిద్దాపురంలో

సిద్దాపురం, డిసెంబరు 10

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా సిద్దాపురం గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సర్వసభ్య సమావేశం శ్రీ గండు మల్లయ్య అధ్యక్షతన డిసెంబరు 6 వ తేదీన జరిగింది. 10 గ్రామా నుండి 55 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. జిల్లా పార్టీ నాయకులు శ్రీ కె. రామచంద్రారెడ్డి కొచ్చిన్ మహాసభ నిర్ణయాలపై వివరించారు. తాలూకా సమితి కార్యదర్శి శ్రీ యాదగిరిరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ బి. సోములు పార్టీ నిర్మాణం ప్రజా సంఘాల నిర్మాణంపై ప్రసంగించారు.

సమావేశ ప్రారంభంలో హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ అనుమూల లింగయ్య మృతికి సంతాపం వ్యక్తంచేసి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

రాత్రి 8 గంటలకు శ్రీ ఏన్గు రంగారెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభకు ముందు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

శ్రీ కె. రామచంద్రారెడ్డి బంగ్లాదేశ్ సమస్య, దేశరక్షణ కర్తవ్యంపై ప్రసంగించారు.

ఆంధ్రలో ఏర్పడ్డ కరువు పరిస్థితులపై శ్రీ జి. యాదగిరిరెడ్డి వివరించి, ఆహార సమస్య పరిష్కారానికి పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు, తర్వాత శ్రీ బి. సోములు ప్రసంగించారు.

తెర్నిపల్లిలో బహిరంగసభ

రామన్నపేట తాలూకా తెర్నిపల్లిలో డిసెంబరు 8 న 500 మంది ప్రజలతో బహిరంగసభ జరిగింది, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ధర్మభిక్షం, సహాయ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రసంగించారు.

సభకు ముందు డప్పు వాయిద్యాలతో ఊరేగింపు జరిగింది,

అర్వాలాబాయి శాఖ

నల్గొండ, డిసెంబరు 9

నల్గొండ తాలూకా అర్వాలాబాయి గ్రామములో నవంబరు 30 న కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సానుభూతిపరుల సమావేశం శ్రీ బొమ్మారెడ్డి అధ్యక్షతన జరిగింది.

శ్రీయుతులు బ్రహ్మాచారి, ఎ. బ్రహ్మయ్య సమావేశానికి హాజరై దేశ రాజకీయపరిస్థితి, పార్టీ నిర్మాణం గురించి వివరించారు.

శ్రీ కె. జాన్‌రెడ్డి కార్యదర్శిగా, శ్రీ కె. నర్సింహారెడ్డి సహాయ కార్యదర్శిగా, కోశాధికారిగా శ్రీ బి. లింగయ్య ఎన్నికయ్యారు.

నర్సిపురం, పులిగుమ్మి గ్రామాలలో నూతన శాఖలు

పార్వతీపురం తాలూకా నర్సిపురంలో నవంబరు 25 న నూతనంగా కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పాటైంది. శాఖా కార్యదర్శిగా శ్రీ మాతాదోయిన నర్సింహులు ఎన్నికయ్యారు.

పార్వతీపురం తాలూకా పులిగుమ్మిలో నవంబరు 30 న నూతన శాఖ ఏర్పాటైంది.

శ్రీ కొట్టక్కిశి పున్నయ్య శాఖాకార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ రెండు శాఖా సమావేశాల్లో శ్రీ పాడి వాసుదేవురెడ్డి రాజకీయ రిపోర్టిచ్చారు.

కల్మలచెర్వులో

హుజూర్‌నగర్, డిసెంబర్ 14

హుజూర్‌నగర్ తాలూకా కల్మలచెర్వు గ్రామంలో ఈ నెల 11 న శ్రీ కంభం రాంరెడ్డి అధ్యక్షతన కమ్యూనిస్టు పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశం జరిగింది.

వరెడ్డిగూడెం, చంద్రయ్యగూడెం, ఇంజ మోరిగూడెం, కందులవారి గూడెం నుండి సభ్యులువచ్చారు. దాదాపు 80 మంది పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మోటూరి పరంధామయ్య కొచ్చిన్ మహాసభ నిర్ణయాలను దేశరక్షణ ధర్మంలో కమ్యూనిస్టు పార్టీ చురుకుగా పాల్గొనవలసిన అవసరాన్ని బంగ్లాదేశ్ పోరాటం గురించి వివరించారు.

జిల్లాసమితి సభ్యులు శ్రీ పి. రాంకోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల నిత్యజీవితావసర సమస్యలతోపాటు, భూసమస్యపై కేంద్రీకరించి పనిచేయవలసిన అవసరాన్ని గురించి, ప్రజాసంఘాలను పటిష్టవంతం చేయవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పారు.

స్థానిక శాఖ కార్యదర్శి, తాలూకా కమిటీ సభ్యులు శ్రీ సయ్యద్ ఫకురుద్దీన్ స్థానిక పరిస్థితులను గురించి మాట్లాడారు

అనుమూల లింగయ్యకు జోహార్లర్పిస్తూ సభ్యులు మౌనం పాటించారు.

గణపవరంలో ఆంధ్రబ్యాంక్ బ్రాంచికి ప్రారంభోత్సవం

గణపవరం, డిసెంబరు 17

ఈ నెల 12 వ తేదీన గణపవరంలో ఆంధ్ర బ్యాంక్ బ్రాంచికి మార్కెటింగు శాఖ మంత్రి మూర్తిరాజు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభలో ఆంధ్ర బ్యాంకు ఛైర్మన్, శ్రీ కల్లూరి గోపాలరావు ప్రసంగించారు.

ప్రదేశ్ రైతుసంఘ సాధారణ సమావేశం

జనవరి 3 వ తేదీ

హైదరాబాదు డిసెంబరు 17

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ సాధారణ సమావేశం జనవరి 3 వ తేదీ ఉదయం 9 గంటలకు హైదరాబాదులో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ అపట్ల రామచంద్రారెడ్డి తెలుపుతున్నారు.

భారత్ వలె కాల్పులు విరమించవలసిందిగ పాకిస్తాన్‌కు సోవియట్ విజ్ఞప్తి

భద్రతాసంఘంలో తీర్మానం ప్రతిపాదన: కాల్పుల విరమణకై అమెరికాచే మరో తీర్మానం

ఐ. రా. స, డిసెంబరు 17

భారత్ పాకిస్తాన్ సరిహద్దు పొడవునా కాశ్మీర్ యుద్ధ విరమణరేఖ పొడవునా పాకిస్తాన్ వెంటనే కాల్పులను విరమించాలని కోరుతూ భద్రతా సంఘంలో సోవియట్ యూనియన్ ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టింది.

సంవత్సరం క్రితం తూర్పు బెంగాల్‌లో ఎన్నికైన ప్రతినిధులకు వెంటనే అధికారాన్ని అప్పగించాలని సోవియట్ తీర్మానం కోరింది.

భారత - పాకిస్తాన్ పరిస్థితిని తీవ్రతరం చేసే ఎలాంటి చర్యకైనా దూరంగా వుండాలని ఐరాస సభ్యదేశాలను యీ తీర్మానం కోరింది.

కాల్పుల విరమణకు సంబంధించి భారత్ చేసిన ప్రతిపాదన పట్ల యీ తీర్మానం హర్షాన్ని వ్యక్తం చేసింది.

తూర్పుబెంగాల్‌లో శత్రు చర్యలను నిలిపివేయటాన్ని హర్షించవలసిందిగా సోవియట్ రాయబారి యాకబ్ మాలిక్ కోరారు.

భారతీయ కాలమాన ప్రకారం శుక్రవారం రాత్రి 9 గంటలకు కాల్పులను విరమించవలసిందని సోవియట్ తన తీర్మానంలో స్పష్టంగా కోరింది.

సోవియట్ ప్రవేశపెట్టిన తీర్మానం పూర్తి పాఠం యీ క్రింది విధంగా వున్నది:

"తూర్పు పాకిస్తాన్‌లో పోరాటాన్ని నిలిపివేయటాన్ని, భారత ఉపఖండంలో శాంతి పునరుద్ధరణ కోసం హర్షిస్తుంది.

1970 డిసెంబరులో ప్రజలు న్యాయబద్ధంగా ఎన్నుకున్న ప్రతినిధులకు వెన్వెంటనే అధికారాన్ని బదిలీచేసేందుకు హామీ యిచ్చే కాల్పుల విరమణను ఉభయపక్షాలు పాటిస్తాయని, ఆ ప్రాంతంలో సంఘర్షణకు సంబంధించిన సమస్యలను తగువిధంగా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నది.

భారత, పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దు పొడవునా, జమ్మూ, కాశ్మీర్‌లోని 1965 యుద్ధ విరమణరేఖ పొడవునా వెంటనే కాల్పుల విరమణను పాటించాలని, సైనిక చర్యలను నిలిపివేయాలని కోరుతున్నది.

ఇందుకు సంబంధించి కాల్పులవిరమణకై భారత ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తున్నది.

ఎలాంటి కాలవిలంబన లేకుండా పాకిస్తాన్ ప్రభుత్వం వెంటనే ఇదే విధమైన నిర్ణయాన్ని తీసుకోవాలని కోరుతున్నది.

భారత ఉపఖండంలో అతి త్వరగా సైనిక చర్యలు నిలుపుచేయడానికి సంపూర్ణ సహకారం యివ్వవలసిందిగాను, అలాగే అక్కడ మామూలు పరిస్థితులు ఏర్పడటానికి అవరోధం కల్పించే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఐ. రా. స సభ్యదేశాలకు విజ్ఞప్తి చేస్తున్నది.

అమెరికా తీర్మానం

భారత్-పాక్ దళాలు తమ దేశాలకు తిరిగి వెళ్ళటం, అలాగే తిరిగి వెళ్ళటానికి అవసరమైన చర్యలు తీసుకొనేటంత వరకు సంఘర్షణ జరుగుతున్న అన్ని ప్రాంతాలలో కాల్పులు విరమించాలని కోరుతూ అమెరికా ఒక తీర్మానాన్ని భద్రతా సంఘంలో ప్రవేశ పెట్టింది.

అమెరికా తీర్మానాన్ని జపాన్ బలపరచింది.

యుద్ధ విరమణకు సంబంధించి తాము ప్రవేశ పెట్టిన తీర్మానానికి భద్రతా సంఘంలోని సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారని అమెరికా రాయబారి జార్జి బుష్ గత రాత్రి అన్నారు.

స్వరణ్‌సింగ్ విజ్ఞప్తి

ఐ. రా. స. డిసెంబరు 16

తమ కాల్పుల విరమణ ప్రతిపాదన నిర్మాణాత్మకంగాను, ప్రయోజనకరంగాను వున్నదని, భద్రతాసంఘం దీనిని ఆమోదించాలని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు విజ్ఞప్తి చేశారు.

సైన్యాల ఉపసంహరణపై చర్చ నిలిపి ముందు కాల్పుల విరమణ ప్రతిపాదనను అంగీకరించవలసిందని ఆయన కోరారు.

బంగ్లాదేశ్‌లో యుద్ధం ముగిసిన విషయాన్ని, పశ్చిమ రంగంలో రేపు సాయంత్రం ఎనిమిదిగంటలనుండి కాల్పుల విరమణను పాటించాలన్న భారత ప్రభుత్వ నిర్ణయాన్ని భద్రతాసంఘానికి ఆయన తెలియజేశారు.

బంగ్లాదేశ్‌లో పాక్ సైన్యాల లొంగుబాటుపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిచేసిన ప్రకటన పూర్తిపాఠాన్ని, కాల్పులవిరమణపై ప్రధానమంత్రి చేసిన ప్రకటనను వివరించారు.

కాల్పుల విరమణ అమలులోకి రాగానే మిగతా సమస్యలు సత్వరమే పరిష్కరించబడగలవన్నారు.

పశ్చిమ పాకిస్తాన్, తూర్పు బెంగాల్‌ల నుండి సైన్యాల ఉపసంహరణపై భారత్ చేసే ప్రతిపాదనను గూర్చి తెలియజేయాలని భద్రతా సంఘ సమావేశం ప్రారంభం కాగానే సోమాలియా రాయబారి కోరారు.

కాల్పుల విరమణపై శ్రీమతి ఇందిరా గాంధి చేసిన ప్రతిపాదనకు పాక్ జవాబు తెలియరాలేదని శ్రీ సింగ్ చెప్పారు.

అతి ముఖ్యమైన యీ సమస్యపై జరిగే చర్చనుండి తప్పుకోవాలని తాను భావించటం లేదన్నారు. అయితే ఇతర సమస్యలగూర్చి చర్చించేముందు కాల్పుల విరమణ ప్రతిపాదనను ఆమోదించాలని కోరారు.

ప్రోత్సాహకరమైనపరిణామం

వాషింగ్టన్, డిసెంబర్ 16

పశ్చిమ రంగంలో కాల్పుల విరమణ పాటిస్తామని భారత్ చేసిన ప్రకటన "ప్రోత్సాహకరమైన పరిణామమని" అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి నెడిక్లాడ అన్నారు.

"తూర్పు", పశ్చిమ పాకిస్తాన్‌ల రెండింటిలోను కాల్పుల విరమణ జరిగేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నించగలదన్నారు.

భద్రతా సంఘం నుండి భుట్టో వాకౌట్ చేసిన అనంతరం, కాల్పుల విరమణపై ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని పాకిస్తాన్ ఆమోదిస్తుందా అన్న విషయాన్ని చెప్పటం కష్టసాధ్యమని ఆయన అన్నారు.

అన్నిరంగాలలోను కాల్పుల విరమణను పాటించాలన్న వైఖరిని అమెరికా విడనాడలేదన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో యుద్ధం కొనసాగితే అమెరికా ఆ విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తుందని వైట్‌హౌస్ ప్రతినిధి ఫ్లారిడాలో చెప్పారు.

భారత్‌పై చైనా ఆరోపణలు

సరిహద్దులు ఉల్లంఘించామట

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

"చైనా భూభాగంలో సైనిక గూఢచారి చర్యలు సాగించడానికి" చైనా-సిక్కిం సరిహద్దులను భారత సైనికదళాలు అతిక్రమించినటు చైనా నేడు ఆరోపించింది. వాయిస్ ఆఫ్ అమెరికా ఈ విషయం తెలిపింది.

ఈ ఘటనను నిరసన తెలియజేస్తూ పెకింగ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి చైనా ప్రభుత్వం ఒక పత్రం అందచేసినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

డిసెంబరు 10వ తేదీన ఏడుగురుసాయుధ భారత సైనికులు రెండు దళాలుగా సరిహద్దు దాటారని ఆ పత్రంలో ఆరోపణ చేశారు.

ఇది "చైనా భూభాగంలోకి దారుణంగా చొచ్చుకురావడమే"నని ఆరోపిస్తూ, ఇట్టి చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

భారత్ తిరస్కృతి

చైనా చేసిన ఈ ఆరోపణను భారత్ నేడు తిరస్కరించింది. "ఇది పూర్తిగా నిరాధారమయిన ఆరోపణ, అందువల్ల దీనిని అంగీకరించబోము" అని విదేశాంగమంత్రిత్వశాఖ ప్రతినిధి నేటిరాత్రి ఇక్కడ చెప్పారు.

పై ఆరోపణకు తగిన సమాధానం పంపారనీ దీనిని తీవ్రంగా ఖండించడానికి తనకు అధికారం ఇవ్వబడిందనీ ఆయన అన్నారు.

సోవియట్ పత్రికల విమర్శ

మాస్కో, డిసెంబరు 16

హిందూ మహాసముద్రంలోకి అమెరికా సప్తమ నౌకాదళాన్ని తరలించినందుకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా, సైనిక పత్రిక రెడ్‌స్టార్ నేడు తీవ్రంగా ఖండించాయి.

"హిందూ మహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం చొరబడవలసిన అవసరం ఏమి వచ్చింది?" అని ప్రావ్దా వ్యాఖ్యాత కాన్‌స్టాంటిన్ గెనాందోవ్ ప్రశ్నించారు. పాకిస్తాన్ సైనికులకు, ముక్తివాహిని, భారత సైన్యాలకు మధ్య ఘర్షణలు జరుగుతున్న యీ ప్రాంతంలోకి అమెరికా నౌకాదళం ఎందుకు రావలసివచ్చింది అని కూడా ఆయన ప్రశ్నించారు.

పాకిస్తాన్ తూర్పు భాగంలో, అక్కడి ప్రజానీకంపై పాకిస్తాన్ ప్రభుత్వం, మారణహోమం కొనసాగిస్తుంటే, అమెరికా పాలక వర్గాలు అనేక నెలలు పాటు కళ్ళు మూసుకుని వుండి, "ఇప్పుడు తూర్పు పాకిస్తాన్‌లో ప్రజావిముక్తి యుద్ధం కొనసాగుతుండగా ఆ పోరాటంలో, పాకిస్తాన్ సైన్యాలకు ఏ విధమైన అనుకూలత వ్యక్తంకాని పరిస్థితుల్లో అమెరికా ఇప్పుడువచ్చి పాకిస్తాన్ అనుకూల వైఖరి ప్రదర్శిస్తోంది." అని ఆ వ్యాఖ్యాత తెలిపారు.

అమెరికా సప్తమ నౌకా దళం భారత దేశ సముద్రం తీరానికి రావడానికి బహుశా యిదే వాస్తవ కారణం అని ఆయనస్పష్టం చేశారు.

అమెరికాయుద్ధకార్యాలయం, సైనికయుద్ధ నౌకల దౌత్య నీతికి పాల్పడ్డందువల్ల భారత ద్వీపకల్పంలో పరిస్థితి మరింత క్లిష్టం అవడానికి మాత్రమే దారితీస్తుంది ప్రపంచ ప్రజానీకం అమెరికా జరిపిన యీ చర్యను తీవ్రంగా ఖండిస్తుంది అని ఆయన తెలిపారు.

రెడ్ స్టార్ విమర్శ

"హిందూ మహాసముద్రం అమెరికా స్వంతం కొలను కాదు" అని సోవియట్ సైనిక పత్రిక రెడ్ స్టార్ లో వి. పుస్తోవ్ తన వ్యాసంలో హెచ్చరించారు.

"భారత దేశంపై మానసిక ఒత్తిడి తీసుకురావడమే అమెరికా యుద్ధ నౌకల్ని హిందూ మహాసముద్రంలోకి తరలించటంలో అంతర్యం". అమెరికా బలప్రదర్శనకై ఉద్దేశించి సప్తమ నౌకాదళాన్ని హిందూమహాసముద్రంలోకి తరలించారు. ఇండో-చైనాలో సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న దురాక్రమణ యుద్ధంలోను, ఆసియా దేశాలలోని విముక్తి పోరాటాలను అణచివేయటంలోను అమెరికా సప్తమ నౌకాదళం అపఖ్యాతి పాలైంది.

వియత్నాంలో శాంతియుతజీవనం గడిపే నగరాలు, పట్టణాలు, గ్రామాలపై దురాక్రమణ యుద్ధచర్యలు నిర్వహించిన అణ్వస్త్ర విమాన వాహక నౌక ఎంటర్‌ప్రైజ్ కూడా యీ నౌకాదళంలో వున్న విషయాన్ని గమనించకుండా ఎవరూ వుండరు అని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

కాల్పుల విరమణ ప్రతిపాదన భద్రతాసంఘానికి తెలియజేత

ఐ. రా. స, డిసెంబరు 16

బంగ్లాదేశ్‌లో యుద్ధం ముగిసిన విషయాన్ని, పశ్చిమరంగంలో రేపు సాయంత్రం ఎనిమిది గంటల నుండి కాల్పుల విరమణ పాటించాలన్న భారత ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు భద్రతా సంఘానికి తెలియచేశారు.

భారత, పాకిస్తాన్ పరిస్థితిని గురించి చర్చించేందుకు భద్రతా సంఘం సమావేశమైన వెంటనే శ్రీ స్వరణ్ సింగ్ ఈ విషయం ప్రకటించారు. చర్చకు ఈ సమాచారం వుపకరిస్తుందనే అభిప్రాయంతో తాను ఈ ప్రకటన చేస్తున్నానని ఆయనన్నారు.

భద్రతాసంఘ సమావేశంలో మొదటివక్త అయిన శ్రీ స్వరణ్‌సింగ్ బంగ్లాదేశ్‌లో పాక్ సైన్యాల లొంగుబాటుపై ప్రధాని శ్రీమతి గాంధి చేసిన ప్రకటన పూర్తిపాఠాన్ని చదివి వినిపించారు.

పశ్చిమరంగంలో కాల్పుల విరమణను గురించి ప్రధాని శ్రీమతి గాంధి చేసిన రెండవ ప్రకటనను కూడా ఆయన సమావేశంలో వివరించారు.

నౌఖాలీలో భారత సేనకు లొంగిపోతున్న రజాకార్లు.

బంగ్లాదేశ్‌ను తక్షణమే గుర్తించాలి

బ్రిటన్ కామన్స్‌సభలో డిమాండ్

లండన్, డిసెంబరు 16

బంగ్లాదేశ్‌ను బ్రిటన్ వెంటనే గుర్తించాలని లేబర్‌పార్టీకి చెందిన మాజీ మంత్రి జాన్ స్టోన్‌హౌస్ నేడు కామన్స్ సభలో డిమాండ్ చేశారు.

బంగ్లాదేశ్‌లో పశ్చిమ పాకిస్తాన్ సైన్యం లొంగిపోయిందని వచ్చిన వార్తలను స్టోన్‌హౌస్ ప్రస్తావించారు.

గత ఎనిమిది నెలలుగా ఎన్నో దారుణాలకు గురయిన బంగ్లాదేశ్‌కు మానవతా దృక్పథంతో సాయంచేసేందుకై బంగ్లాదేశ్‌ను బ్రిటన్ గుర్తిస్తుందా అని బ్రిటన్ ప్రధాని హీత్‌ను ఆయన ప్రశ్నించారు.

రాజకీయ పరిష్కారాన్ని కనుగొనేందుకై ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, అధ్యక్షుడు యాహ్యాఖాన్‌లతో బ్రిటన్ చర్చలు జరిపిందని ప్రధాని హీత్ జవాబిచ్చారు. అయితే సైనిక పరిష్కారం వున్నదని యీ రోజు ఉదయం ఘటనలు తెలిపాయన్నారు.

బంగ్లాదేశ్‌కు సాయం చేయటానికి అమెరికా సంసిద్ధత

వాషింగ్టన్, డిసెంబరు 16

"తూర్పుపాకిస్తాన్‌కు" తగినంత సహాయాన్ని అందచేయటానికి అమెరికా సిద్ధంగా వున్నదని అమెరికా విదేశాంగశాఖ నేటి రాత్రి ప్రకటించింది.

అయితే ఇది "తూర్పుపాకిస్తాన్" రాజకీయ పరిస్థితిని గురించి అమెరికా ఒక వైఖరిని తీసుకున్నట్లుకాదని తెలియజేసింది.

"తూర్పు పాకిస్తాన్" భవిష్యత్ ప్రతిపత్తి ఏమిటి? దానిపట్ల అమెరికా వైఖరి ఏమిటి? అన్న విషయంపై ప్రస్తుతం ఏమీ సమాధానం చెప్పలేమని విదేశాంగ ప్రతినిధి తెలియజేశారు.

పాక్ సేనలు లొంగిపోవటం, ఘర్షణల సందర్భంగా పాక్ అనుకూల వైఖరిని చేపట్టిన అమెరికా ప్రభుత్వానికి ఇబ్బందిని కలుగ జేసిందని తెలియజేశారు.

అభినందనలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

పాక్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో కనబరచిన అసామాన్య ప్రతిభకు మన త్రివిధ దళాధిపతులకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు అభినందనలు తెలిపారు.

ప్రముఖ స్థానం సంపాదించిన బంగ్లా యువకుడు

ఢాకా, డిసెంబర్ 16

ఢాకారేస్‌కోర్స్ మైదాన్‌లో పాక్‌సేన లొంగుబాటు సందర్భంగా జరిగిన ఉత్సవానికి హాజరయిన వేలాదిమంది ప్రజల్ని తోసుకుంటూ ఒక యువకుడు ముందుకొచ్చి జనరల్ అరోరా, జనరల్ నియాజీల మధ్య బంగ్లా పతాక ఎగురవేశాడు.

ఉత్సవం జరిగిన పదినిముషాలూ జెండాను అలాగే పట్టుకుని అక్కడి ప్రజలందరిలోనూ "ప్రముఖ స్థానం" సంపాయించాడు. భారత విదేశీ టెలివిజన్ న్యూస్‌రీల్ ఫోటో గ్రాఫర్లు తీసిన చిత్రాలన్నిటిలో ప్రముఖంగా కనిపించాడు.

సోవియట్‌పై భుట్టో అక్కసు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

సైనికంగా భారత్‌చేతిలో మేము అపజయంపొందలేదు. మేము సోవియట్ చే ఓడింపబడ్డాము అని పాకిస్తాన్ ఉపప్రధానిగా నియమింపబడ్డ భుట్టో చెప్పినట్లు వాయిస్ ఆఫ్ అమెరికా పేర్కొంది

పశ్చిమ రంగంలో యుద్ధం ఇంకా కొనసాగుతున్నట్టే తాను భావిస్తున్నానని ఒక ఇంటర్వ్యూలో భుట్టో చెప్పినట్లు వాయిస్ ఆఫ్ అమెరికా తెలిపింది

ఢాకా ప్రజల విజయోత్సవాలు

విముక్తి వీరులకు అఖండ స్వాగతం

ఢాకా, డిసెంబరు 16

నేటి మధ్యాహ్నం 1.30 గంటలకు ఇంటర్‌కాంటినెంటల్ హోటల్ ఆవరణలోకి భారత సేనలు ప్రవేశించడంతో ఢాకాప్రజానీకం ఆనందానికి పట్టపగ్గాలు లేవు

ఈ క్షణంకోసమే రోజులతరబడి - నెలల తరబడి వాళ్ళంతా కళ్ళు కాయలు కాచేలా నిరీక్షిస్తున్నారు.

ఈ క్షణంకోసమే భయానకమైన దుర్దినాలలో కూడా ఆశతో ఎదురుచూస్తున్నారు వారంతా.

ఇక అంతులేని ఆనందం. చెప్పడానికి వీల్లేని ఉద్రేకంతో అనివార్యంగా "జై బంగ్లా" వినాదాలివ్వడం - మన సేనలపై అదే పనిగా పూల వర్షం కురిపించడం.

నేటితో ఢాకాలో భారత సేనల కార్యకలాపాలు సమాప్తమైనాయి.

ప్రజలంతా పెద్ద పెద్ద గుంపులుగా వీధి మొగదల్లో చేరారు. భారతసేనలుకనిపిస్తే చాలు పెద్ది పెట్టున హర్షధ్వానాలతో సుస్వాగతం పలుకుతున్నారు.

అయితే మొదట చాలామంది పౌరులు ఇంకా ఇళ్ళలో తలుపులువేసుకునే ఉన్నారు, ఎందుకంటే దురాక్రమణ సేనలు విధించిన కర్ఫ్యూ ఇంకా అమలులోనే ఉంది. పైగా నగర ప్రాంగణంలో ఎంతో సహనంతో వేచివున్న భారత సేనలకు, పాక్ సేనలు శాంతియుతంగా లొంగిపోతాయో లేదో ప్రజలకు పూర్తిగా తెలియదు.

భారతసైన్యాలు ప్రవేశించడంతోనే ఈవార్త ఎలాగో వ్యాపించి పోయింది. ప్రజలంతా క్రమంగా ఇళ్ళనుండి బయటికి రావడం ప్రారంభించారు.

భారతసేనలకు తమ సంఘీభావ ప్రకటన సూచకంగా చాలామంది మన దళాల వెంట నడిచారు.

ఇంతలోనే అన్ని దిక్కులనుండి భారత సేనలు నగరంలోకి కదం తొక్కుతూ వచ్చాయి. సీనియర్ అధికార్లు నేరుగా ప్రఖ్యాత రేస్‌కోర్స్ మైదాన్‌కు వెళ్ళారు. ఈ మైదానంలోనే గత మార్చిలో బంగ్లా బంధు ముజీబ్ పౌర హక్కుల ఉద్యమానికి పిలుపిచ్చారు. అమైదాన్‌లో ప్రారంభమయిన సహాయ నిరాకరణోద్యమమే జాతీయ విముక్తికై ప్రజాయుద్ధంగామారింది. పాక్ సైనికుల మూకదారుణ హత్యాకాండ అనంతరం తిరిగి ఈ చారిత్రాత్మక మైదాన్ లోనే సాయుధ పోరాట విజయోత్సవం పాక్ మూకల లొంగుబాటు జరుగుతోంది.

రణన్నినాదం మార్మోగిన ఈ మైదాన్ లోనే దురాక్రమణ సేనల అధిపతి నియాజీ లొంగుబాటు పత్రాలపై గుడ్లనీరు కుక్కుకుంటూ సంతకాలు చేశాడు. అనంతరం ఆ పత్రాలను భారత బంగ్లా సేనల అధిపతి జనరల్ అరోరాకు సమర్పించాడు, చివరి వరకూ పోరాటం ఆపేది లేదని గప్పాలుకొట్టిన ఉత్తర కుమారుడికి అది చాల విషాదకరమైన ఘటనే మరి!

వివర్ణమయిన వదనంతో క్రిందికివంగి తన కుడి భుజంమీద ఉన్న సైనిక గౌరవ చిహ్నాన్ని తీసివేశాడు నియాజీ రివాల్వర్ లోని బుల్లెట్లు బయటికి తీశాడు. వాటిని జనరల్ అరోరాకు ఇచ్చాడు. చివరికి తను లొంగుబాటు చిహ్నంగా అరోరా ఎదుట నుదుటిని నొక్కుకున్నాడు.

రేస్‌కోర్సునిండా వేలాదిమంది ప్రజలు ఆనందం, బంగ్లా రంగులీనే స్వేచ్ఛా పతాకాలతో కిక్కిరిసివున్నారు. జై బంగ్లా జై బంగ్లా! జై ఇందిరా! "నినాదాలతో మైదానం ప్రతిధ్వనిస్తోంది.

ఈ చారిత్రాత్మకమైన ఉత్సవంవద్ద ఎయిర్ మార్షల్ దేవన్, వైస్‌అడ్మిరల్ కృష్ణన్, లెఫ్టినెంట్ జనరల్ జగత్‌సింగ్ ఉన్నారు బంగ్లాదేశ్‌లో భారత బంగ్లా సేనలకు నాయకత్వం వహించి పోరాటంపై విజయం సాధించడానికి తోడ్పడిన వారు వీరే.

నియాజీకాక పాకిస్తాన్ సేనలకు చెందిన సీనియర్ అధికారులలో మేజర్ జనరల్ ఫర్మాన్ అలీ ఒక్కడే అక్కడ ఉన్నాడు.

లొంగుబాటు ఉత్సవానికై ఆ ప్రాంతంలో సైనికులను రెండు వరసలుగా నిలబెట్టారు. ఒకటి మనసేన రెండవది పాక్ సేన, లొంగుబాటు కార్యక్రమం పూర్తికాగానే పాక్ సేనలు ఆయుధాలను క్రింద పెట్టాయి. తర్వాత పాక్ దళాలను పెద్ద ఎత్తున నియమించిన గస్తీలో బారక్స్‌కు తరలించారు.

ఉత్సవం ఇలా పూర్తి అయిందో లేదో జన సమ్మర్దం చెలరేగింది, ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు వస్తున్నారు. పాక్ ముష్కర సేనల్ని ఆదేపనిగా తిడుతున్నారు. కొందరు నినాదాలు పెడుతున్నారు. ఇన్నాళ్ళు పళ్ల బిగబట్టి గతిలేక అనుభవించిన బాధలను ఒక్కసారిగా ప్రతీకారం వెళ్ళగక్కుతున్నారు.

అంతా అయిపోయింది బయట ఆపి ఉంచిన కారుదగ్గరకు నియాజీని తీసుకువెళ్ళారు. నియాజీ ముఖంలో కత్తివాటుకు నెత్తురుచుక్కలేదు. ముఖంపాలిపోయింది, కళ్ళవెంట నీళ్ళ జలజలా రాలడమే తరువాయి

అంతకు ముందు ఎయిర్ మార్షల్ దేవన్, వైస్ అడ్మిరల్ కృష్ణన్‌లతో జనరల్ అరోరా తేజ్‌గాం విమానాశ్రయానికి వచ్చారు భారత తూర్పు రంగసైన్యాధిపతి జాకబ్ పాక్ సైన్యాధిపతి నియాజీలు వారిని విమానాశ్రయంలో కలుసుకున్నారు. లొంగుబాటు విషయమై చర్చించేందుకు ముందుగానే జాకబ్ ఢాకా వచ్చిన విషయం పాఠకులకు విదితమే.

విమానాశ్రయం వద్ద సైనికాధికారులను కలుసుకోవడానికి జర్నలిస్టులు, రేడియో, టెలివిజన్ న్యూస్ రీల్ కెమెరా మెన్‌లు తమ హెలికాప్టర్ల నుండి దూకి పరుగెత్తుకుంటూ వచ్చారు. అంతకు ముందు అగర్తలా నుండి విలేకరులను హెలికాప్టర్‌లో అక్కడికి తీసుకువచ్చారు.

ఇంతలోనే వందలాదిమంది ప్రజలు పట్టలేని ఆనందాతిరేకంతో పరిగెత్తుకుంటూ అక్కడికి వచ్చారు, "జై బంగ్లా, జై ఇండియా" అని గొంతులు బొంగురుపోయేలా అరుస్తున్నారు.

అక్కడున్న వారందరినీ గట్టిగా కౌగలించుకుంటున్నారు. వారి మధ్య నుండి తప్పుకుని దగ్గరలో వున్న కారులోకి వెళ్ళడం మహా కష్టమైపోయింది. విమానాశ్రయం నుండి మైదాన్ వరకూ తారురోడ్‌మీద కార్లు అతి నెమ్మదిగా పోవడం కూడా సాధ్యమయింది కాదు. అంతులేని ప్రజావాహిని - ప్రతిచోటా ఆనందం, నృత్యాలు, గెంతులు

నిజానికి దాదాపు 9 మాసాల కన్నీళ్ళు విషాదం, అమానుష పీడన తర్వాత మళ్ళీ నిండుగా నవ్వింది నగరం.

మైదాన్‌వద్ద ప్రజావాహిని - అంతులేని మానవ సమూహం - తియ్యటి స్వేచ్ఛావాయువులు పీలుస్తూ - నిటారుగా ఉన్న భారతసేనల వదనాన్ని ముంచేస్తూ. భారతీయ జవాన్లను ప్రజలంతా [illegible]. మన జవాన్లు చిరునవ్వులు చిందిస్తున్నారు. వరుసల్లో నిలుచున్న జవాన్లను కూడా ప్రజలొచ్చి కౌగిలించుకుని అభినందనలు తెలుపుతున్నారు

జనరల్ అరోరాను కూడా విమానాశ్రయంవద్దగ్గరా, మైదాన్ వద్ద ప్రజలు చుట్టుముట్టారు. ఒకచోట గాలిలోకి అరోరాని ఎగరవేశారు. భుజాలమీద ఎక్కించుకుని ఊరేగారు.

నయా వలసవాదుల దురాక్రమణ చర్య

అమెరికా సప్తమనౌకాదళం ప్రవేశంపై భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 16

అణ్వస్త్ర విమానవాహక నౌక 'ఎంటర్‌ప్రైజ్' నాయకత్వాన అమెరికా సప్తమ నౌకాదళం బంగాళాఖాతంలో ప్రవేశించడం భారత దేశానికి, బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా జరిపిన పచ్చి రాజకీయ బెదిరింపు, నయా వలసవాద దురాక్రమణ చర్య అని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నేడు జారీచేసిన ప్రకటనలో తెలిపింది.

ఈ ఉపఖండంలో కూలిపోతున్న యాహ్యాఖాన్ ప్రభుత్వాన్ని, తన తొత్తును రక్షించేందుకు అమెరికా అధ్యక్షుడు నిక్సన్, అమెరికా యుద్ధ కార్యాలయం తెంపరితనంతో కడపటి సారిగా 19వ శతాబ్దపు వలసవాదులు జరిపే "యుద్ధ నౌకల దౌత్య నీతి"కి పూనుకుంది

అమెరికా సామ్రాజ్యవాదులు జరిపిన దురాక్రమణ చర్య ప్రాధాన్యతను తగ్గించేందుకు, మన ప్రజల [illegible] భారత ప్రభుత్వ ప్రతినిధి కేంద్ర మంత్రి ప్రయత్నించడం విచిత్రమైన విషయం.

నిక్సన్ తాజాగా జరిపిన ఈ చర్య, ఆయన బలహీనతకు, తెంపరితనానికి నిదర్శనం మాత్రమే. ఆయన బలానికి కాదు. ఎంతో శక్తివంతమైన దాడులు, తన అధికారంతో యావత్ ప్రపంచాన్ని బెదిరిస్తూ వచ్చిన దాడులు [illegible] నిక్సన్ తప్పనిసరిగా ప్రకటన చేయవలసివచ్చిన ప్రస్తుత పరిస్థితులలోనే, యీ పరిస్థితి సంభవించిందనే అంశాన్ని ఎవరూ విస్మరించకుండా వుండలేరు.

అమెరికా యుద్ధ కార్యాలయం తన బెదిరింపులతో ఆసియా దేశాలను పాదాక్రాంతం చేసుకునే రోజులు పోయాయి. 1968 లో అమెరికా గూఢచారి నౌక 'పాబ్లో'ను ఉత్తరకొరియా ప్రజానీకం వీరోచితంగా ప్రతిఘటించినప్పుడు అమెరికా సప్తమనౌకాదళం తోకముడిచింది.

భారత ప్రజానీకం తమ దేశ భక్తి, సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్యతను మరింత పటిష్టపరచాలి. హిందూ మహాసముద్రం నుండి సప్తమ నౌకా దళాన్ని వెంటనే తొలగించవలసిందిగా డిమాండు చేయటం ద్వారా, నిక్సన్ కొత్త సవాలును ఎదుర్కొంటారు.

అమెరికా సామ్రాజ్యవాదులు బహిరంగంగా చేసే యీ సాయుధ దళాల ప్రదర్శన నుండి మన రక్షణను, భద్రతను కాపాడేందుకు భారత ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. అమెరికాకు చెల్లించవలసిన రుణాలపై మారిటోరియం ప్రకటించాలి. భారతదేశంలోని పి. యల్. 480 నిధులను నిలిపివేయాలి దేశంలోని అమెరికా నూనె కంపెనీలను జాతీయం చెయ్యడానికి తొలి చర్యగా వాటిపై యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకోవాలి. అదే విధంగా భారత దేశంలోవున్న అమెరికా గుత్త సంస్థలన్నింటిపై మన ఆధిపత్యంలోకి తీసుకోవాలి. 'అమెరికా శాంతి దళాల' వంటి అమెరికా గూఢచారి సంస్థలను మనదేశం నుండి బహిష్కరించాలి. ఏ మాత్రం ఆలస్యం లేకుండా వెంటనే పై చర్యలు అమలు జరపాలి.

పైన తెలియ జేసిన డిమాండ్లకు బలపరుస్తూ, దేశంలోని అన్ని వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా ఆందోళన చేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ తన ప్రకటనలో పిలుపునిచ్చింది.



గుర్తుంచుకోండి. మంచి వస్తువులు ధర ఎక్కువే.
Edison
ఎలక్ట్రికల్ అప్లయిన్స్‌స్ జీవితకాలం నమ్మకంగా పని చేయునవి.
Mfg: SOLAR ELECTRIC TRADING CO.
11 KHORSHED BUILDING, SIR P. M. ROAD, BOMBAY-1
సోల్ రిప్రజెంటేటివ్‌లు: ఆనంద్ ఏజెన్సీస్,
డి. 1/29 పట్టాభిపురం, గుంటూరు-6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనములు శాఖ

చిట్ టెండరు నోటీసు No. 19/D4/71

సీలువేసిన టెండర్లు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్దతిన రిజిష్టరు కాబడిన సివిల్ కాంట్రాక్టర్ల వద్ద నుండి ఈ దిగువ కనబరచబడిన పనులకుగాను క్రింద కనబరచిన రిజిష్టరు కాంట్రాక్టర్లనుండి రహదార్లు మరియు భవనముల సూపరింటెండింగు ఇంజనీర్, కడప వారిచే కడపలో ఉన్న వారి ఆఫీసులో ది. 11-1-1972 వ తేది సాయంత్రం గం|| 3-00 ల వరకు తీసికొనబడును.

టెండరు అదేరోజు సాయంత్రము గం|| 3.30 లకు రహదార్లు మరియు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు వారు గాని, వారిచే నియమితులైన వారిచే గాని తెరువబడును.

ధరావత్తు లేకగాని, అసంపూర్ణముగా గాని వచ్చిన టెండర్లు త్రోసివేయబడును. ధరావత్తు హైదరాబాదు స్టేటుబ్యాంకులో గాని, ఇండియా స్టేటు బ్యాంకులోగాని ఇందుకు సంబంధించిన రహదార్లు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు జమపరచవలెను. క్రాసు చేయబడిన డ్రాఫ్టులు ఆమోదించబడును. ధరావత్తు నోట్లు చెక్కుల రూపములోగాని, డిపాజిట్లు రూపములోగాని తక్కువ మొత్తము డిపాజిట్లుగాని టెండర్లతో జతపరచిన త్రోసివేయబడును.

టెండరర్లు వారి రేట్లు అంకెలలోను, అక్షరములలోను వ్రాయవలెను ప్రతి అయిటము మొత్తము కనపరచవలెను.

ఆదాయపు పన్ను సర్టిఫికెట్టు టెండరుకు జతపరచవలెను. టెండరు ఫారములకొరకు దరఖాస్తులు 4-1-1972 తేదీ వరకు తీసుకొనబడును. అట్టి దరఖాస్తులకు, టెండరు ఫారముల రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారి ఆఫీసులో 6-1-1972 వ తేదీనుండి 7-1-1972 వ తేదీవరకు పనిచేయు కాలములో దరఖాస్తుదారులు స్వయముగా వచ్చి పొందవచ్చును. పై కనపరచిన ఫారము ఖరీదు మొత్తము "యం" రెమిటెన్సు పి. డబ్ల్యు (అర్ అండ్ బి) రెమిటెన్సు III అవర్ రెమిటెన్సు హెడ్డుకు రోడ్లు భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమకట్టి చలానా టెండరు ఫారముల దరఖాస్తుకు తప్పక జతపరచవలెను. లేని యెడల టెండరు ఫారములు ఇవ్వబడవు. ఈ మొత్తము ఏ సందర్భములోనైనను వాపసు ఇవ్వబడదు. ఏ కారణము చేతనైని ఒక టెండరుగాని లేక అన్ని టెండర్లు గాని త్రోసివేయుటకు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు హక్కు కలిగియుందురు. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితిలోను పోస్టుద్వారా పంపబడవు దరఖాస్తు దారులు స్వయముగా వచ్చి తీసుకుపోవలయును.

వరుస నెంబరు	పని పేరు	ధరావత్తు రూ.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాతాకు కట్టవలసినది	టెండరు ఫారం ఖరీదు + వ్యాపారపు పన్ను	కాంట్రాక్టు కాలము	అర్హత గల రిజిష్టర్డు కాంట్రాక్టరు
	రెండవ పిలుపు					
1.	దామాజిపల్లి - నాయునిపల్లి రోడ్డు కి|| మీ|| 17.0 నుండి 23.8 వరకు ప్రత్యేక మరమ్మతులు	రు. 9,600/-	అనంతపురం	రు. 51.50	12 నెలలు	III తరగతి మరియు పై తరగతి
2.	దామాజిపల్లి - నాయునిపల్లి రోడ్డు కి|| మీ|| 38.6 నుండి 60.6 వరకు ప్రత్యేక మరమ్మతులు	రు. 15,300/-	అనంతపురం	రు. 51.50	18 నెలలు	II తరగతి అంతకు పై తరగతి

సం|| టి. అచ్యుతరామయ్య,
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదార్లు మరియు భవనముల శాఖ,
కడప సర్కిలు, కడప.

అనంతపురం జిల్లాలో ఒకవ్యక్తి హత్య

హైదరాబాదు, డిసెంబరు 15 ఉంపారు.

అనంతపురంజిల్లా ఉండబండ గ్రామవాస్తవ్యుడు శ్రీ వెంకటరెడ్డి కోర్టులో హాజరుకాగా శ్రీ వెంకటరెడ్డి అనేవ్యక్తిని 5 గురు దావికిగాను గుర్తికివెళ్ళే ఇన్ను ఎవ్వ-దుండగులు ముక్కలు ముక్కలుగా నరికి తుండగా చంపడం జరిగింది.


గ్రేట్‌స్టార్స్
డిశంబర్ 25 విడుదల! ఉదయం ఆటతో
ప్రముఖతారలు రాజేష్‌ఖన్నా, వినోద్‌ఖన్నా, అమితాబ్‌బచ్చన్ నటించిన N.C. సిప్పీ సమర్పించు
గుడ్డి
[అందాలబొమ్మ]
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకత్వం: హృషీకేశ్‌ముఖర్జీ
రాజశ్రీపిక్చర్స్ ప్రై.లి. రిలీజ్

మీ రేడియో లైసెన్సు
ఇప్పుడు రెన్యూ చేయించండి!

ఇప్పటి లైసెన్సుకు ఆఖరు తేదీ 31-12-71.
వాయిదాకు పైగా మీకు ఒక నెలరోజులు ఉన్నమాట నిజమే.
అయితే మీరు ఎంత జాప్యం చేస్తే
అంత పెద్ద క్యూలో నిలబడవలసిఉంటుంది.

ప్రత్యేక సదుపాయం : 3 సంవత్సరాలు అంతకు పైబడిన కాలానికి రేడియో లైసెన్సు రెన్యూ చేయించుకుని రాయితీ పొందండి, ఇంట్లో వాడుకునే రేడియో సెట్టుకు 3 సంవత్సరాలకు 42 రూ.లు, 5 సంవత్సరాలకు 66 రూ.లు లైసెన్సు రుసుం చెల్లించవలసి ఉంటుంది.

మీరు మరో ఊరికి మారి ఉన్నట్లయితే, మీకు అతి దగ్గరలోని హెడ్ పోస్టాఫీసు లేదా సబ్ పోస్టాఫీసుకు మీ లైసెన్సును బదలాయించుకుని, రెన్యూ చేయించుకోండి.

భారత తంతి — తపాలా శాఖ
davp 71/423.


నేడే విడుదల! ఉదయం ఆటతో
విజయవాడ: నవరంగ్ (A.C)
వైజాగ్: శ్రీలక్ష్మీటాకీస్
గుంటూరు: లిటిల్‌కృష్ణా
అధికధనవ్యయంతో రొమాన్స్, సెక్స్, ఫైట్స్ సమ్మిళితమైన గొప్ప మ్యూజికల్ హిట్!
బిఖ్రేమోతి
ఈస్ట్‌మన్‌కలర్
బబిత, జితేంద్ర, సుజిత్‌కుమార్
షబ్‌నమ్, హెలెన్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
నవరంగ్ పిక్చర్స్ రిలీజ్
సీడెడ్ : నోబుల్ పిక్చర్స్

ఆయన తల్లి చెప్పినది
ఇప్పుడు వర్తించదు

రాము తల్లి అనేది: కుటుంబంలో చాలమంది పిల్లలు ఉండాలి అని. ఎందుకు? వారందరూ బ్రతుకుతారన్నది అనుమానమే. మలేరియా, స్ఫోటకం, కలరా మొ॥ వ్యాధులతో చాలమంది పిల్లలు మరణించేవారు, ఇది విధికృతమని ప్రజలు అనుకునేవారు. రాము ఇప్పుడు పెద్దవాడయ్యాడు, ఆయనకు ఒక కుటుంబం ఉంది, చాల అంటువ్యాధులు ఇప్పుడు అదుపులో ఉన్నాయి, టీకాలు, సూదిమందులు పిల్లలను చాల జబ్బులనుండి కాపాడుతాయి. శిశు మరణాలు త్వరితగతిని తగ్గిపోతున్నాయి.


పుట్టిన పిల్లలలో కొందరే బ్రతుకుతారన్న భయంతో చాలమంది పిల్లలు కావాలనుకునే అవసరం ఈనాడు లేదు
davp 71/345

అప్రతిష్టపాలైన అమెరికా

"న్యూయార్క్ టైమ్స్" విలాపం

న్యూయార్క్, డిసెంబర్ 16

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైనిక పరాజయం "ప్రజాతంత్ర ప్రపంచమంతటా అమెరికా గౌరవ ప్రతిష్టలకే తీవ్ర ప్రతిఘాతం" అని న్యూయార్క్ టైమ్స్ నేడొక సంపాదకీయంలో వ్రాసింది.

"తూర్పు బెంగాలులో పాకిస్తాన్ సైనిక పరాజయం అమెరికాకు కూడా సైనిక పరాజయమే: భారతీయులు విజయం సాధిస్తున్న ఆఖరిక్షణాన మాస్కోకు. వైట్‌హౌస్ హెచ్చరికలు చేయడం, బంగాళాఖాతంలోకి నౌకలు పంపుతూ కవ్వింపు పాల్పడటం. ఇవన్నీ ప్రజాతంత్ర ప్రపంచంలో అమెరికా గౌరవ ప్రతిష్టలకు ఏర్పడిన తీవ్ర ప్రతిఘాతాన్ని కప్పిపుచ్చలేవు" అని న్యూయార్క్ టైమ్స్ విచారం ప్రకటించింది.

"పరిమితమైన దేశంలో కూడా ఇస్లామాబాద్ సైనిక నియంతృత్వ అస్తిత్వం సందేహాస్పదంగా వుంది. అలాంటి ప్రభుత్వాన్ని అధ్యక్షుడు నిక్సన్ దృఢంగా బలపరిచారు. ఉపఖండంలోని అత్యధిక భాగంలో సోవియట్ ప్రభావం విస్తరించడానికి ఈ చర్య తోడ్పడింది. ఈ యుద్ధం అనివార్యంగా కల్పించే గందరగోళం నిరాశలతో మావోయిస్టు తీవ్రవాదానికి కూడా నూతన అవకాశాలు కలిగాయి"

"ఇంకా వర్తమాన దేశాలలోని స్వేచ్ఛా సంస్థలకు అమెరికా మద్దతుపై అపనమ్మకం కలుగుతుంది" అని న్యూయార్క్ టైమ్స్ ఆందోళన ప్రకటించింది.

టెండరు నోటీసు

7—1—1972 వ తేది సాయంత్రము 4—00 గంటల వరకు 62 (అరవై రెండు) బస్తాల వరిగడ్డి కొనుగోలు తాలూకు టెండర్లు ఈ క్రింద సంతకము చేసిన వారిచే తీసుకొనబడును. వివరములకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయవచ్చును

ప్రిన్సిపాల్
గ్రామ సేవకుల శిక్షణా కేంద్రము,
బాపట్ల.

భారత్ పురోగతికి సోవియట్ సాయం

విజయనగరం సభలో శ్రీ విజయకుమార్ ప్రశంస

విజయనగరం, డిసెంబరు 15

భారత దేశంపై పాక్ దురాక్రమణకు పూనుకున్న ప్రస్తుత పరిస్థితులలో భారత సోవియట్ మైత్రీ ఒప్పందం ప్రాధాన్యతను వివరించే నిమిత్తం నిన్న ఇక్కడ ప్రకాశం పార్కులో బహిరంగ సభ జరిగింది. స్థానిక ఇస్కస్ శాఖ ఈ సభను ఏర్పాటు చేసింది. అన్నిరాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు బహిరంగ సభలో పాల్గొన్నాయి. మున్సిపల్ ఛైర్మన్ శ్రీ అప్పన్నదొర సభకు అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ విజయకుమార్ మాట్లాడుతూ, ఆర్థిక రాజకీయ రంగాలలో తమ చెప్పు చేతలలో భారతదేశాన్ని అటి పెట్టుకోవాలనే దురుద్దేశంతో అమెరికా సామ్రాజ్యవాదులు, భారతదేశంపై దురాక్రమణకు పాకిస్తాన్‌ను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. అమెరికా మద్దతు లేకపోయినట్లయితే భారత దేశంపై దురాక్రమణకు పాకిస్తాన్ సాహసించేది కాదని అన్నారు.

కీలకమయిన పరిశ్రమల అభివృద్ధికి భారతదేశానికి సోవియట్ యూనియన్ ఏ విధంగా సహాయం చేస్తున్నది ఆయన వివరించారు. అలీన విధానాన్ని, స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకొనే నిమిత్తం సోవియట్ సహాయం భారతదేశానికి ఎంతగానో తోడ్పడుతున్నదని చెప్పారు. భారత-సోవియట్ మైత్రీ ఒప్పందం అన్ని రంగాలలో భారత ప్రయోజనాలను సంరక్షిస్తున్నదని, ఇతర దేశాలు మన దేశంపై యుద్ధ ప్రయత్నాలు చేయకుండా నిరోధిస్తున్నదని తెలియజేశారు.

దురాక్రమణదారునికి గుణపాఠం నేర్పే నిమిత్తం దేశ ప్రజలు, అన్ని పార్టీలు ఐక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

యుద్ధ పరిస్థితిని ఆసరాగా తీసుకొని పెద్ద మొత్తం అక్రమ లాభాలు ఆర్జించడానికి ప్రయత్నించే బ్లాక్ మార్కెటీర్ల పట్ల జాగరూకత వహించాలని ప్రజలను ఆయన హెచ్చరించారు.

జిల్లా జనసంఘ కార్యదర్శి మాట్లాడుతూ భారత ప్రభుత్వానికి తోడ్పాటును ప్రకటించారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ వి. రామారావు, భారత-సోవియట్ మైత్రీ ఒప్పందం పట్ల హర్షాన్ని వెల్లడించారు. దేశ రక్షణ కృషిలో ప్రభుత్వానికి అన్నివిధాలా సహకరించవలసినదని ఇతర వక్తలు ప్రకటించారు.

అల్యూమినియమ్ కార్మికులు దేశ రక్షణ నిధికి రు. 27.50 లను అక్కడికక్కడే సభాధ్యక్షునికి అందజేశారు.

స్థానిక ఇస్కస్ అధ్యక్షుడు శ్రీ డి. ఎల్. సత్యనారాయణ మాటాడుతూ ఇస్కస్ ప్రాధాన్యతను, దాని కార్యకలాపాలను వివరించారు.

సోవియట్‌కు ఇస్కస్ అభినందనలు

న్యూఢిల్లీ, డిసెంబరు 14

బంగ్లాదేశ్ సమస్యపైన, భారత - పాక్ సంఘర్షణపైన స్వతంత్రమైన, న్యాయపూరితమైన వైఖరిని తీసుకున్నందుకు సోవియట్ యూనియన్‌కు ఇస్కస్ నేడు తన ప్రగాఢాభినందనలు వ్యక్తపరిచింది.

భారతదేశానికి సోవియట్ యూనియన్ ఇచ్చిన అరమరికలు లేని తోడ్పాటుకు ఇస్కస్ సమావేశం ఆమోదించిన తీర్మానం సోవియట్‌కు హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలిపింది.

విముక్తి ఉద్యమాల తరఫున సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కలిసి జరిపే పోరాటాలలో ఉభయ దేశాల మధ్య ప్రభుత్వాల మధ్య, ప్రజల మధ్య స్నేహం మరింత దృఢతరం కాగలదన్న ఆశాభావాన్ని ఈ సమావేశం వ్యక్తపరిచింది

భారత వ్యతిరేక కుట్రలో అమెరికా హస్తం

సప్తమ నౌకా దళాన్ని రంగంలోకి దింపడంద్వారా భారత్ వ్యతిరేక కుట్రలో అమెరికా పాలుపంచుకొంటోందనీ, తద్వారా భారత భద్రతకు, సార్వభౌమాధికారానికి ప్రమాదం కలిగించిందనీ అమెరికాను ఖండించింది.

ఆచరణలో తన చర్యలద్వారా సోవియట్, భారతదేశానికి మంచిమిత్రుడుగా మాటిమాటికీ ఋజువు చేసుకొంటున్నదని ఆ సమావేశ తీర్మానం పేర్కొంది.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ యాదవ్ (ఎం.పి.) శ్రీ అర్జున్ అరోరా (ఎం.పి.) లు ఇస్కస్ సమావేశానికి హాజరయ్యారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 16

అలహాబాద్ సహా తూర్పు రంగంలోని అన్ని పట్టణాలలోనూ రేపటినుంచి బ్లాకౌట్లను ఎత్తివేయనున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో నేడు తెలియచేసింది.

డిశంబర్ 25 విడుదల!
క్రిస్టమస్ కానుకగా ఉదయం ఆటతో ప్రారంభం!
శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ ఫిలింస్ సమర్పించు గిరిఫిలింస్
మేరీ మాత
ఈస్ట్‌మన్ కలర్
మాటలు-పాటలు రాజశ్రీ. సంగీతం: జి. దేవరాజన్
స్క్రీన్‌ప్లే-డ్యాన్సు-నిర్మాత-దర్శకుడు: కె. తంగప్పన్
ఆంధ్ర: సీతాడిస్ట్రిబ్యూటర్స్, లక్ష్మీకంబైన్స్
ఆంధ్ర: లక్ష్మీ ఫిలింస్ రిలీజ్
సీడెడ్: నవభారత్
నైజాం: శ్రీతారకరామ ఫిలింస్
LAKSHMI
STUDIO Keith

అన్నయ్యలు అందరికీ
ఒక చెల్లాయి లేఖ!

అన్నా చెల్లెళ్ల తియ్యని అనుబంధం, తరతరాలుగా మనలోవున్న రాగబంధం! మీకుకూడా నాలాంటి చెల్లెళ్లు తప్పక వుంటారు. మీరుకూడా మీచెల్లాయిల సుఖంకోసం మా అన్నయ్య రాములాగే ఎన్నో కలలు కంటూ వుంటారు.....

రూపానికి నల్లవాడైనా చల్లని తెల్లని మనసుగల అన్నయ్య నా సుఖ సంతోషాలకోసం ఎన్నో ఇబ్బందులుపడ్డాడు! ఎన్నో త్యాగాలు చేశాడు! తన పేరు ప్రతిష్టలు తాకట్టుపెట్టి నాకు పెళ్ళిచేశాడు! నా అన్నయ్య నా కోసం తన కీర్తిని వదులు కున్నాడు. తన మానాభిమానాలు చంపుకొని, తన వ్యక్తిత్వాన్ని బలిచేసి 'దొంగ, మోసగాడు' అని-నిందలెన్నో భరించాడు! తన కవిత్వం చదివి తనని ఆరాధించి వచ్చిన అందాలరాశికి నిజం చెప్పకుండా బాధపడ్డాడు!-ఇన్ని రకాలుగా నా కోసం తన సర్వస్వాన్నీ త్యాగంచేసి-నా సుఖమే తన సంతోషం అంటాడు అన్నయ్య! కాని-నాకోసం అన్నయ్య భరించే అవమానాలు చూస్తూ కూడా నేను ఆనందంగా హాయిగా ఉండగలగడం సాధ్యమా? నేనేం చేయాలి?...

చెల్లాయిల సుఖంకోసం మీరు కూడా మా అన్నయ్యలాగే భరించలేని త్యాగాలు చేస్తున్నారా? నాలాగే ఏ చెల్లాయీ అది సహించి వూరుకోలేదు! వూరుకోదు!

అన్నయ్యను కష్టాలుపాలు చేసిన
— ఒక అభాగ్య చెల్లెలు

అమృతా ఫిలింస్
చెల్లెలికాపురం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. విశ్వనాథ్ B.Sc
4 వ వారం
ప్రభుఫిలింస్
SUVARNA.
కథ: బాలయ్య B.E. * మాటలు: గొల్లపూడి * సంగీతం: కె.వి. మహదేవన్
ఛాయ: యస్.యస్.లాల్ * నిర్మాతలు: జి.కృష్ణస్వామి & వి. సూర్యనారాయణ

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూరపల్లి శ్రీకృష్ణ ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4. R. No. 1138/57